అర్జున ప్రతిజ్ఞ

అను

ఐరావతవ్రతము



గ్రంథకర్త:

యస్. సూర్యనారాయణమూర్తి.



శ్రీ సత్యనారాయణ బుక్ డిపో.,
పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు,
రాజమండ్రి.

రామదాసు.

గ్రంథకర్త:—బళ్ళారి ధర్మవరం గోపాలాచార్యులుగారు

ఆధునిక కాలమునందలి యాంధ్రనాటక సమాజములవారికి ఆకును ముంగొంగు బంగారమై యున్న రామదాసు నాటకమును, అందలి మాధుర్యసంపూరిత కీర్తనలను యెరుంగనివారుండరు. మన భాషలో నెన్ని రామదాసు నాటకములు రచింపబడినను, రంగస్థలమున బ్రదర్శింపబడిన దిది యొక్కటియే! ఈనాటక ప్రాశస్త్యమును మాటలతో వర్ణింపబూనుట సూర్యుని దీపికతో జూపదలంచుటయే.

వెల రు 1—0—

రంగూన్ రౌడి.

గ్రంథకర్త:—సోమరాజు రామానుజరావుగారు.

ఆంధ్రబర్మారాజ్యములందు స్వేచ్ఛావిహారముసల్పి కపికిని నే కులకును యశో, ధనలాభములం జేకూర్చినమా రంగూన్ రౌడి నెరుంగని వారులేరు. రౌడీలకెల్ల రౌడి రంగూనురౌడి నెరుంగనివారు లేరు. రౌడీలకెల్ల రవుడీ మా రంగూన్ రవుడి సాహసవంతములగు హత్యలు, నిరంతర సురాపానములు, సంసారి వేశ్యాతారతమ్యములు లేని శృంగార చర్యలు, అబద్ధములు' అపమానములు, మా రవుడీకి నిత్యలీలలు. "రవుడీ భార్య ప్రతివ్రత" అనులోకోక్తిచే అన్నపూర్ణాదేవి పతికొరకై యాత్మ బలినిచ్చిన మహాసాధ్విగా చిత్రింపబడినది. గంగారామ రామ రాముల హాస్యములు కడుపుబ్బ నవ్వించును భర్తకొరకై ఉరితీయబడిన సతీ అన్నపూర్ణాదేవికొరకై ఆత్మహత్య చేసుకొనిన మా రవుడీ శంకరరావు విషాదాంత జీవితము—రంగూన్ రవుడీ నాటకముగా కీర్తిగాంచుచున్నది.

వెల రు 1—0—

శ్రీసత్యనారాయణ బుక్ డిపో, పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు, రాజమండ్రి.

అర్జునప్రతిజ్ఞ

అను

ఐరావతవ్రతము.

యస్. సూర్యనారాయణమూర్తి.

[illegible] 2000 ప్రతులు.

శ్రీసత్యనారాయణ బుక్ డిపో.,
పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు,
రాజమండ్రి.



కాకినాడ:
శ్రీపతి ముద్రాలయమునందు
ముద్రితము.

 1937 [వెల రు. 0-12-0

ఈ నాటకమున వచ్చుపాత్రలు.

పురుషులు

1. పాండురాజు — ధృతరాష్ట్రుని తమ్ముఁడు
2. సుధర్ముఁడు — పాండురాజునకు మంత్రి.
3. మార్కండేయుఁడు — మహర్షి.
4. ధృతరాష్ట్రుఁడు — సార్వభౌముఁడు.
5. దుర్యోధనుఁడు — యువరాజు.
6. భీష్ముఁడు —
7. విదురుఁడు — ధృతరాష్ట్రునకు సోదరుఁడు.
8. ధర్మరాజు } పాండవులు.
9. భీముఁడు } పాండవులు.
10. నకులుఁడు } పాండవులు.
11. సహదేవుఁడు } పాండవులు.
12. అర్జునుఁడు } పాండవులు. — కథానాయకుఁడు.
13. ఇంద్రుఁడు — నాకాధిపతి.
14. ధౌమ్యుఁడు — పాండవులకుఁ బురోహితుఁడు.
15. విష్ణుశర్మ } బ్రాహ్మణులు
16. రామశర్మ } బ్రాహ్మణులు
17. నారదుఁడు.
18. శ్రీకృష్ణుఁడు.
19. పులస్త్యుఁడు.
20. బృహస్పతి.

స్త్రీలు.

1. కుంతి.
2. మాద్రి.
3. గాంధారి.


సూచన:—ఈ నాటకము పదిమంది నటకులతోఁ బ్రదర్శింపవచ్చును. ఇందుఁ గొన్ని పాత్రములు ప్రధానములు.

శ్రీ రామా!

అర్జునప్రతిజ్ఞ

అను

ఐరావతవ్రతము



ప్రథమాంకము.



మొదటిరంగము:—అరణ్యము.

[ప్రవేశము:—సుధర్ముఁడు.]

సుధ—(తనలో) ప్రజలఁ దన ప్రజలఁబోలెఁ జూచుకొనుచు, వారి కేయిక్కట్టువాటిల్లినను దనకు వాటిల్లినట్లు తలంచుచుఁ దన్నివారణోపాయ మాలోచించు భూపతియే భూపతికదా! జనరంజకముగఁ బాలించుటలోఁ జంద్రవంశాబ్ధిచంద్రుం డగు పాండురాజు ప్రథమగణ్యుఁడు. అమ్మహాత్ముని సద్గుణసంపత్తిని శ్లాఘించుట కెవ్వరికి శక్యము?

గీ. అన్న ధృతరాష్ట్రుఁ డంధుఁడై యాత్మరాజ్య
పాలనము సేయలేకున్న భక్తితోడ
వాని గద్దియ నునిచి యపారశక్తి
నెల్లకార్యంబులను నిర్వహించు నితఁడు.

స్వార్థత్యాగు లనఁదగు మహాపురుషులలో మాపాండుభూపతి ప్రథమగణ్యుఁడుగదా! ఈమధ్యఁ గ్రూరమృగసంతానంబులు రాష్ట్రములోనిప్రజలను బీడించుచున్నవని పురప్రముఖులు పలు వురు మొఱలువెట్టుకొనఁగాఁ గరుణాళుండై సపరివారంబుగ నాభూజాని యీయరణ్యముం బ్రవేశించినాఁడు. అవక్రపరా క్రమస్ఫురణ బ్రకటించి దుష్టజంతువులఁ బొలియించినాఁడు.

[అంత నేపథ్యమున]

గీ. "ఉదయమాదిగ దుష్టజంతువులఁ బట్టి
వేఁటతమకానఁ జెండాడి వీసిఁగినాఁడ!
వేఁటఁ జాలింపుఁ డింక నోవీరులార!
విశ్రమింపుఁడు మీరలు స్వేచ్ఛఁ బోయి."

సుధ—(ఆలకించి) అదిగో! మహారాజు వేఁటను ముగించినట్లు తెలియు చున్నది. అంతఃపురాంగనలఁ దగిన ప్రదేశమున నుంచి కాపా డుటకు వలసినపరివారమును నియమింపవలసినదిగా నా కాయ నఘుఁడు, ఒసంగిన యాజ్ఞను నేను నిర్వహించితిని (ముందు నకుఁ జూచి) అదిగో! పాండుభూపతి యీదెసకే వచ్చుచుండెను.

[అపు డుచితవేషముతోఁ బాండురాజు ప్రవేశము.]

సుధ—జయము- జయము- చంద్రవంశాబ్ధిచంద్రులకు

పాండు—సచివోత్తమా! సుధర్మా! నీ విచ్చోటనే యుంటివా? ఆహా! ఈవృక్షము పాంథజనములపాలిటి కల్పవృక్షముగదా! అల్లిబి ల్లిగా నల్లుకొనినయీకుజశాఖలతో, మధ్యందినమార్తాండుని ప్రచండకిరణపింఛోళిని వారించి పథికులకుఁ జల్లని నీడనిచ్చుట మాత్రమేకాక, మధురఫలాదులచేఁ దృప్తిఁగూర్చి సేదఁదేర్చుచు న్నదనుటలో నతిశయోక్తి యేమున్నది?

గీ. ప్రతిఫలముఁ గోరకుండ నీశపాదపంబు
జనుల కుపకృతి సేయుఁ బూర్జ్యమ్మ్ముగాదె!
పుడమిఁగల ప్రజలెల్ల నీశ భూజమట్లు
జీవనము సేయ లోకాళి శ్రేయమందు.

సుధ — మహారాజా! వేఁటవలనఁ గలిగిన శ్రమంబుడుగ నించుకసేపు-
ఆవృక్షచ్ఛాయను విశ్రమింపుఁడు.

పాండు — (కూరుచుండి) అమాత్యవరా! మహోగ్రకోపంబున వన్య
మృగంబులఁ బొలియించితినే గాని, నాహృదయమున నించు
కంతయు శాంతిఁ బొందనైతిని

చ. ధరను నహింసఁబోలు వరశధర్మము వేఱదిలేదటంచు నే
నెఱిఁగియు నిప్డు క్రూరతను శ నెల్లమృగాళి వధించినాఁడ! దు
ర్భరమగు పాతకంబు ననుఁబట్టి విచారపయోధి ముంచదే!
ఎఱుఁగక జేయఁ బాడియగు; శ నే నెటు శిక్షను బొందకుండెదన్.

సుధ — (తనలో) ఆహా! ఈమహారాజునకుఁ గల ధర్మబుద్ధి ప్రశంసనీ
యముగదా! (ప్రకా) రాజేంద్రా! మీరీరీతిని డెందమునఁ
గొందలపాటునందఁ బనిలేదు—ఫలనందురా? కేవలము మృగ
యావినోదార్థ మరణ్యములకుం జని సాధుసత్త్వంబుల నుక్కడం
చిన దోషంబయగును. అట్టితతేని సప్తవ్యసనంబులలో నొండగు
వేఁట పాతక హేతువే యగును కాని పల్లిపట్టణంబులందున్న
ప్రజలను బశువులను శిశువులను పైరులను బంటలను నాశము
సేయుచున్న దుష్టజంతువుల నాతముసేయుటలోఁ దప్పేము
న్నది? రాజకులావతంసమా! ప్రభువులెఱుంగని ధర్మములే
మున్నవి? రాజు ప్రజలబాధలను నివారించుట కెట్టి సమయ
మందయిన బద్ధకంకణుఁడై యుండవలయును గదా! ప్రజలే
స్వయముగవచ్చి తమయిక్కట్టులనుగుఱించి మొఱపెట్టుకొన్న

పుడుగదా మన మీకార్యమునకుఁ గడంగితిమి! దేవర చింతిం దక్కుఁడు. లోకహితం బాచరించినందులకు మీఁదుమిక్కిలి సంతోషము నే చెందవలసియున్నది. వనమునఁ గ్రూరమృగము లను మచ్చునకయిన మిగులనీయకుండుటయే ప్రజలకోరిక.

పాండు—అమాత్యచూడామణీ! నీవాక్యములు నాకిప్పట్ల మానసిక ప్రమోదమును ఘటించుచున్నవి. జంతుసంతతి నిశ్శేషమయిన దనియే చెప్పవచ్చును. ఇఁకఁ బ్రజలు కడుపులోనిచల్ల కదల కుండ హాయిగా సుఖంపవచ్చును. ఏమందువా?

సీ. ఆలమందలఁబట్టి ❀ యవలీల మ్రింగెడి
వ్యాఘ్రసంతానమ్ము ❀ మరణమందె
గొఱ్ఱెలమెడఁబట్టి ❀ కొనిపోయి మెక్కెడి
వృకసమూహంబెల్లఁ ❀ బృథ్విఁగూలె
వృషభంబునైనను ❀ నెత్తుకపోఁజాలు
సింగపుంగోదములు ❀ చెండఁబడియె
తేళ్ళ కుప్పల డాసి ❀ లీలమై భుజియించు
గండకసత్త్వముల్ ❀ కనెను మృతిని;

గీ. సచివ! క్రూరభావముతోడ ❀ సంచరించి
పశువులకుఁ బంటలకు భువిఁ ❀ బ్రజలకును న
పకృతి సలిపెడు జంతువుల్ ❀ మాయమాయెఁ
జింతఁ దక్కుత జనులెల్ల ❀ స్వాంతములను

సుధ—చక్రిచక్రమునకయినను, శూలిశూలమునకయినను, వజ్రివజ్ర మునకయినను నెదురుండవచ్చుఁ గాని మీసాహసమున కెదురు గలదా? అత్యంతశ్రద్ధాశౌర్యములతోఁ బ్రభువువారు క్రూరమృ గములఁ బొలియించియే యుండవచ్చును; కాని యేమూలనో యొకటిరెం డింకను మిగిలియేయుండునని నాశంకదేహము.

పాండు—సచివాగ్రణీ! నీకాసందేహ మక్కఱలేదు

గీ. కంచుకాగడాతోడ నీ కానయెల్ల
వెదకి వేసారినను గూడ భీతిఁగూర్చు
దుష్టమృగ మొండు గూడ నీ దృష్టిఁబడదు;
నిజము నానుడి; నమ్ముము నిజము; నిజము.

సుధ—అటులయిన మేలే!

పాండు—సుధర్మా! మాటలకలతమున మఱచితిని. అంతఃపురాంగనలు "వలదు- వల" దని యెంత చెప్పినను, వినక యీయడవుల కరు దెంచిరిగదా! వారిం దను క్షప్రదేశమునుంచి తద్రక్షణార్థమై వలయు పరివారమును నియోగించితివా?

సుధ—ప్రభూ! ఆ కార్యము నత్యంతశ్రద్ధతో నిర్వహించితిని.

చ. పులిచను దెంచినన్ భయముఁ బొందక పైఁబడి చంపునట్టి యో
ధుల నటనుంచి కాపితిని; దోర్బలశాలురు; వారు కాఁపుగా
నిలువఁగ స్త్రీజనంబునకు నిక్కము భీతి రవంత లేదు; కాఁ
కులు నెలుఁగె త్తికూయుటకుఁ గొంకును నయ్యెడఁ బాండుభూవరా!

[అంత నేపథ్యమున నడియగును.]

సుధ—దేవా! ఆ సడి నాలకించితిరా! ఆపొదచాటున నేదియో దుష్ట మృగమైయుండును. మీరెంతఁగా సంహరించినను, అక్కడ క్కడ నొకటి రెండు మిగులకుండునా?

పాండు—(లేచి బాణమందుకొని) ఏమి? మంత్రీ! పాండురాజంతటి పరాక్రమశాలి వన్యమృగముల నిశ్శేష మొనరింపఁ బ్రతినఁబూ నఁగా నయ్యది నెఱవేఱకుండునా? ఆలసింపనేల! ఇదే! శరముం బ్రయోగించి నీమదినున్న సందేహముం బాపెదను. (అని శర మును విడుచుచున్నాఁడు.)

[అప్పుడు నేపథ్యమున]

"హా! హా! పాండురాజాధమా! మదాంధీభూతచిత్తా! నీకెంత కండకావరమురా! కన్నుమిన్నుఁగానవలదా? వేఁటనెపంబున మాయాశ్రమంబునకు వచ్చి మృగరూపములతో నేకాంతవిహార మొనరించుచున్న మునిదంపతుల మగు మమ్ముఁ బొలియించితివా? దుర్మార్గుఁడా! మేము నీకొనరించిన యపకార మేమున్నదిరా? దుర్భరమగు బాధను మాకుఁగూర్చి బలవన్మరణ మందఁజేసితివా? పాపాత్ముఁడా! హృదయాహ్లాద మొసఁగఁ గ్రీడించుచున్న మేము నీకతంబున జీవములను గోల్పోవుచున్నాము. నీవును నీభార్యలతో నేకాంతవిహార మొనరించిన మావలె విగతజీవుండ వగుదువుగాక! హా! పాండురాజా! హా పాండురాజా!

పాండు—(ఆలకించి విస్మయభీతపరీతచేతస్కుఁడై) సుధర్మా! సుధర్మా! ఏమది? పోయి చూచిరమ్ము.

సుధ—దేవా! కాలప్రాతికూల్యమునఁ బ్రమాదమే సంభవించినది. ఎవ్వరో మునిదంపతు లేణీరూపమ్ముల నేకాంతక్రీడ సలుపుచుండఁగా- మృగమను నభిప్రాయముతో దేవర పొరఁబడితిరి. చూచివచ్చెదను. (నిష్క్రమించును.)

పాండు—(తనలో) హా! దైవమా! దుర్భరశాపాగ్నికింధన మొనరించితివా?

సుధ—(ప్రవేశించి) ప్రభూ! ప్రమాదమే వాటిల్లినది. మునిదంపతులు త్వదీయ ధనుర్ముక్తశరంబుకతంబున విగతప్రాణులై పడియుండిరి. అక్కటా! నేఁడెంత దుర్దినము! (విచారమభినయించును.)

పాండు—హా! మునిదంపతులారా! తెలియక చేసిన తప్పిదమునకుఁ దగిన శిక్షను విధించితిరా? అయ్యయ్యో! ఇదేమిపాపము!

పుణ్యమునకుఁ బోయినఁ బాప మెదురు రావలయునా? దుష్ట మృగములఁ గొలియించి, జనబాధను నివారింప వేఁటకువచ్చి తిని గాని- వినోదార్థము గాలేదే? హా! దైవమా! దైవమా! కలనయిన నవినీతికార్య మొనరింపనొల్లక, యనవరతము భవదీ యచరణారవిందమ్ముల నాత్మఁ దలంచు భక్తుండనగు నాకీదుర్గ తియా? అకటకటా! అనివార్యమగు మునిశాపాగ్నిని గ్రుగ్గి నేను నశింపవలసినదేనా? (దుఃఖించును.)

సుధ—దేవా! ఊఱడిల్లుఁ డూఱడిల్లుఁడు. కాలవాహినిలోఁ గొట్టుకొ నివచ్చు కష్టసుఖములకు మానవులు తలయొగ్గవలసినదే! ఇంతకు విధివిధాన మిట్లుండనోపు! లేకున్న సత్త్వసంహారము చాలించి యీవృక్షచ్ఛాయను విశ్రమించుచున్నతఱిని- బుద్ధిహీనుండనగు నేను సద్దునాలకించియు మిన్నకుండక ప్రభువువారి కేలయెఱిఁగిం పవలయును? ఎఱిఁగించితిఁబో- పరిశీలింపకయే బాణము విడిచి తమ రీదుర్భరశాపంబునకు గుఱికానేల? ఇదియంతయు దైవనిర్ణయము. తప్పింప నెవరికిశక్యము? దుఃఖము దిగ మ్రింగుఁడు.

పాండు—(కన్నీరుఁ గార్చుచు) హా! సచివాగ్రణీ! దుఃఖమును దిగ మ్రింగు టెట్లు?

సీ. సుఖమంద లేదింక \ సుందరీమణులను
బిగికౌఁగిటను జేర్చి \ ప్రేమఁజూపి
తనియ లేదింకను \ దలిరుఁబోఁడులమోవి
పాకమ్ము నాని సంభ్రమము దీఱ
శయనింప లేదింక \ సలలితయౌవన
మడఁగ నేఁ గాంతల \ యండఁ జేరి

చుంబింపలేనింక నే సోయగము జిల్కు-

ముగుదల మోముదామ్ములను బ్రీతి

సీ. అకటకట! వేటనెపమున నే నడవి కరుగు

దెంచి, కొందరఁ జెండి ప్రాకీర్తి ప్రబాణ

మేసి మునిదంపతులఁ గూల్చి నే హీనవృత్తి

శాపదగ్ధుండ నైతి నే సచివవరుఁడ!

సుధ—(తనలో) పాప మీమహారాజు నింకజన్మమున నుంపుటచేతఁ గాముకుండై యున్నవాఁడు. (ప్రకా) దేవా! విచారించినఁ బ్రయోజన మేమున్నది? గతజలసేతుబంధనముకైవడి గతవృత్తాంతస్మరణము కూడ నిష్ఫలమే గదా!

పాండు—(గద్గదస్వరముతో) హా! పరమేశ్వరా! నాకేల్టి దుస్థితిని గల్పించితివి?

గీ. చంద్రవంశమ్ము నభివృద్ధి నే సలుపఁజాల

సంతుఁ బడయంగ నైతి నే సతులఁ గూడి

దారుణం బగు మునిశాప మ్మూనమునఁ

గలిసినంతనె ప్రాణముల్ విడకుఁ దెచ్చు.

కష్టా! అవక్రపరాక్రమోపేతుండనై, మత్తారిజాన్యమకుటపాళిని గాలు మోపి కప్పములం గొన్నమహాబలుండనై, యుద్ధయుద్ధవీరుండనై, దిగంతవ్యాప్తకీర్తికలితుండనై యున్న నేను సంతానరహితుండనై చావవలసినదేనా? 'అపుత్రస్యగతిర్నాస్తి' యను సూక్తి గుండెలను వ్రక్కలించుచున్నదే! హా! దైవమా! నాయందు నీ కింతయాగ్రహమా? కాంతారత్నములతోడి సాంగత్యసౌఖ్యము నిర్భాగ్యుండనగు నా కీజన్మమున నింక లేదా? సంతానసద్భాగ్యమును నేను నోఁచలేదా?

సీ. "నాయనా! ముద్దియకొడుకా!" యని నోరారఁ
జీరఁ బుత్రుని డాయఁగఁ జాలలేనె?
ముసిముసినవ్వుల కొమరుతలు దరిఁజేరి
పలుకరించెడుసిరికిఁ గలిమి లేదె?
వచ్చియు రాని ముద్దుమాటలచే సదా
యర్భకు లాడంగ నరయలేనె?
యాటపాటలచేత నానందమునుగూర్చు
సంతానమును గాంచఁ జాలనొక్కొ?

గీ. అకట! విఖ్యాతబలుఁడనై యవని నేలు
దిట్టనయ్యును, ఈనాఁడు దిక్కు లేక,
యూర్ధ్వలోకాన నీరమ్ము నొసఁగుసుతులఁ
గాంచ లేకుంటిఁ జచ్చెదఁ గష్టముగను!.

సుధ—(తనలో) హా! దైవమా! పూర్వజన్మకృతపాపఫలముకాఁ
బోలు నిది! లేకున్న నీమహాత్మునికిట్టిదుర్భరశాపమా? ఈదా
రుణవార్త ధృతరాష్ట్రమహీజానియు, భీష్మాదులు నాలకించిన
నెంతగా విలపింతురో కదా! భార్యలగు కుంతీమాద్రులతోఁ
దద్దయుఁ బెద్దకాలము భోగము లనుభవించి పుత్త్రరత్నములం
బడయుట కీభూజాని యువ్విళులూరుచుండెను వానియాశా
సౌధము నేలఁ గూల్చినది. అక్కటా! ఏక్షణమున కేమాప్పు
వచ్చునో యేరి కెఱుక! (ప్రకా) దేవా! మీస్థితి నాకత్యంత
శోకసంధాయకమై యున్నది. దిగులుఁజెందక ధైర్యమవలం
బింపవలయునని నాప్రార్థన.

గీ. కష్టసంచయ మలమినకాలమందె
ఘనులు చలియింపరాదు; వికలతఁ జెంద

రాదు; ధైర్యంబు విడనాడరాదు; ప్రభువ!
తా మెఱుంగనిధర్మముల్ ధరణిఁ గలవె?.

పాండు—హా! సుధర్మా! ఇఁక నాకీబ్రతు కెందులకు?

ఉ. శారదరాత్రులందుఁ దమి సారసనేత్రలబాహువల్లరిన్,
గోరిక లీరికల్ గొనఁగఁ గ్రోలుచు మోవిసుధన్, సుఖాంబుధీ
చారణ సేయఁజాలఁగద! సంతుఁ గనందగుమేలు లేదు; నే
ధారుణి నున్న నేమి? యిఁకఁ దప్పదిఁకో! చచ్చిన నాత్మహత్యచే!

చీ! చీ! ఇంతకాలమునదనుక నామెలనాఁగలతో నత్యంతసుఖ
మనుభవించి యిఁకమీఁద వారుండియు లేనితెఱంగున జోగి
నై—యోగినై—బ్రతికియుండియుఁ జచ్చినవానివలె నుండవ
లెనా? వలదు- వలదు- జీవితములపై నాశ వలదు. ఈక్షణమే
యీకరవాలముచేతఁ గంఠమును ఛేదించుకొని ముక్తికాంతా
కరగ్రహణం బొనరించెదను. ఏదీ? ఖడ్గ మేదీ? (అని కత్తిని
వెదకును.)

సుధ—(వారించుచు) మహాత్మా! పాండురాజా! ఏమిది? అయ్యయ్యో!
ఎంతసాహస మెంతసాహసము! ఆత్మహత్య మహాపాతక
మనియు నద్దాన ఘోరనరకము ప్రాపించు ననియు మీ రెఱుం
గరా? మీకు నేను జెప్పవలయునా? దేవా! ఉడుగుఁడు—
అప్రయత్న ముడుగుఁడు.

గీ. ప్రథితబలుఁ డౌచు మించిన పాండురాజె
నీచుకైవడిఁ గామేచ్ఛ నీఁగి పాయ
లేక ప్రాణముల్ వీడెను ప్రాకటముగ
ననెడుదుర్యశమే ముందు యబ్బుఁగాదె?.

మహారాజా! "అదెస నేదో సద్దు వినఁబడుచున్నది. మృగము
కాఁబోలు" నని నేను చెప్పుటచేతఁగదా యిట్టిముప్పు వాటిల్లి

నది? లేకున్న శరప్రయోగ మొనరించుటకు మీరు యత్నింప రుగదా! ఇంతటిచేటునకుఁ గారణభూతుండనగు నన్ను మీరు మీఖడ్గముతోఁ గడతేర్చ టొప్పును.

పాండు—సుధర్మా! నిన్ననవలసినపని యేమున్నది? పాపము నీ వేమి చేసితివి? ఇంతకు నాపాపఫల మీవిధముగాఁ బరిణమించినది. బ్రహ్మవ్రాసినవ్రాలు వమ్మగునా?

గీ. జగము వెలిఁగించు నర్కుండుఁ జందురుండు
విధివిధానమ్ము లంఘింప మేటిబలము
లేక రాహువుచేతిలోఁ బ్రాకటముగ
బాధఁ బడుచుండ రొక్కొ! దుర్భరవిధమున.

ఇఁక మనమనఁగా నెంతవారము? నాయనా! సుధర్మా! నీ వేగి దేవేరుల కీవార్తం దెలియఁజేసి వారి నిటకుఁ బుత్తెంచుము. అగ్రజుండగు ధృతరాష్ట్రునకును దక్కంగల కురుకులవీరులకును ఈనాదుస్థితిని వినిపింపుము

ఆ. వె. రాజ్య మొల్ల నేను ప్రారబ్ధగతి నింక
విపినసీమ నుండి మేటితపము
సేయుచుండు నిటుల జీవితశేషంబు
వెళ్లఁబుత్తుఁ బురప్రవేశ మొల్ల.

సుధ—మహారాజా! అట్లుసేయుట యుక్తముకాదని నావిన్నపము. ఇఁక నేను పోయి పట్టపుటువిదల కీవృత్తాంత మెఱిఁగించి యిటకుఁ బుత్తెంతును. అనుజ్ఞ యిండు. దుఃఖభారమ్మున హృదయము గలంచుకొననవలదని ప్రార్థించుచున్నాను.

పాండు—సుధర్మా! నీ వేగుము.

సుధ—చిత్తము. (నిష్క్రమించును.)

పాండు—(గద్గదస్వరముతో) హా! దైవమా! ఎట్టిసంకటములను గల్పించితివయ్యా? అన్నిమునుపున్నె మెఱుంగక మృగరూపముల నేకాంతక్రీడ విహరించుచున్న మునిదంపతులను క్రూరనారాచమున సంహరించిన దురాత్మకుఁడనగు నన్ను — ఒక్కపెట్టునఁ జంపరాదా? ఈశిక్షకంటె నది మేలై యుండెకదా! [illegible]తులకు భార్యలతో మన్మథారాధన మొనరించుభాగ్యము లేదా? హా! శంకరా! పాపభయంకరా! భక్తవశంకరా! ఆనాఁడు భానజుండు నీకు మరులుగొలుప ఫాలనేత్రము దెఱచి వానిం జూచి దహించితివే! నీబాధం బాపుకుంటివే! నేఁడు నీభక్తుండనగు నన్నుమాత్ర మేల దయఁగనవు? అనయుండై నాపైఁ దనశక్తిం బ్రకటించుచున్న యమునిని విగతగర్వుని గావింపరాదా? హా కందర్పా! నీవు నిజముగా సార్థకనాముఁడవు గదా! సర్వగీర్వాణసంసేవ్యపదారవిందుండు - సర్వలోకేశుఁడు నగు పార్వతీవల్లభుం దంతటివానిని మోసగించితివి—సర్వభోగభాగ్యములం ద్యజించి యాపవులకుం జని యరిషడ్వర్గముం గాపికొని విజితేంద్రియులై యాకులలములం దినుచు ననవరతమామాధవునిపవిత్రనామసంస్మరణంబునఁ దమజీవితము గానరించుమహర్షులనే వంచింతువుగదా! పదునాల్గులోకములకుఁ బ్రభువై పాలుంబత్తెముఁబూను నింద్రునంతటివానిం గుక్కటాకృతిం దాల్పఁజేసి వానికి సహస్రాక్షములం బ్రసాదించితివే? సృష్టికిఁ బ్రతిసృష్టిచేసిన గాధిపట్టిని గలంచివైచితివే? మానవమాత్రుండనగు నేనొకలెక్కయా? హా! దైవమా! ఇపుడు నాకు గతియేమి? కర్తవ్య మేమి?

చ. అభినవరూపసంపదల కే నాదృతిఁ జూపుచు వెలుభార్యలన్
శుభములు గల్గఁ గూడి రతీశ్వరాత్మరహస్యము లాలకించి సం

క్షుభితమనస్సు పోవుటకు స్థానముల సొంపుగఁ గాంచి మించి నే
నభముగఁ బుణ్యసంచయము నందఁగ నుండెదు ప్రాఁత లేముగా!.

ఆ. వె. అడవి నున్నయట్టి యఖిలమృగమ్ములఁ
జంపఁదలఁచి వచ్చి శాప మంది
మరుని గొల్వలేని సురవస్థఁ గుందెద
నంచు నెఱుఁగ నెన్నఁ డాత్మయందు!

మృగయానంతరము తమిదీఱ వనవిహారం బొనరించి, షోడశక
శాస్త్రపూర్ణుండగు చంద్రుండును - గంధవహుండును - సాక్షు
లుగా మనోహరములగు నికుంజములలో సలలితచంద్రకాంత
శిలలపైఁ గాంతలతో రతికేళిం దేలవలయునన్న నాయాశాలత
విచ్ఛిన్నమయినది. సమూలముగ నూడఁబెఱుకఁబడినది. ఇఁక
నిజన్మమున నా కాభాగ్యము లేదు—హా! దైవమా! ఏక్షణ
మున కేసంకటమును గల్పింతువో కదా! నీవిలాస మెఱుంగ
నెవ్వరితరము? అకటా! నాదుఃఖవాహిని నరికట్టువారెవరు?
నాప్రియురాండ్రముఖబింబముల నిఁక నే నేగతిఁ జూడఁజాలు
దును! (కొంచెము మాఁగి) ఛీ! ఛీ! ఏమిది?

గీ. పుడమి నరునిజీవము నీటిబుగ్గ యనుచు
యౌవనము నిర్ఝరీవేగమటులఁ బోవు
ననుచు జ్ఞానుకావారు వాకొనుచునుండ
వంత నందంగ నేటికి? స్వాంతమందు!.

బుద్బుదప్రాయమగు జీవనముపై రోసియేకదా మహాత్ము లెంద
ఱెందఱో దుస్తరంబగు సంసారవారాశిం బడనొల్లక, యడవులం
బడి హరిని స్మరించుచున్నారు గదా! తలఁపఁగా లోకములో
స్త్రీ యెవ్వతె? పురుషుఁ డెవ్వఁడు? భార్య యన నేమి? భర్త
యన నేమి? మోహ మన నేమి? కాలుఁడు పాశమును విసు

మనవు డాలుమగలలో నొకరినొకరు రక్షింపఁగలరా? లేరు—
రక్షింప లేరు!—సర్వమునకుఁ బరమాత్ముఁడే సమర్థుఁడు.
భక్తివైరాగ్యముల నలవడఁజేసికొని యాతని సేవింపకున్నఁ
దరుణోపాయము లేదు. కాంతల లేఁజవ్వులకును- శృంగారచేష్ట
లకును- బయ్యారంపుఁబడకలకును- బింకములగు పాలిండ్లకును-
వంకరలగు కురులకును- చపలములగు చూపులకును మదిని
గలంగనేల? అయ్యవి మోక్షమును బ్రసాదింపఁగలవా? కనుక
నింకనయినఁ గన్నులం దెఱచుట మంచిది. ఇపుడు నస్గమయున
చ్చుపకుచులఁతో మగిడి పురంబునకుఁ బొమ్మని చెప్పి యీయా
డవియుందే కందమూలములం దినుచు భగవంతుని నిశ్చలమన
స్సుతో ధ్యానించుట యుక్తము. (సవితర్కముగ) ఏమి? నింక
యౌవనశోభ వెలుఁగొందుచున్న నేను గాంతావిముఖుండఁ
గాఁగలనా? (ప్రక్కకుఁ జూచి) అదిగో! కుంతీమాద్రులిటు
వచ్చుచున్నారు! హా! వారిశోకము దుర్భరము గదా!

[అపుడు కుంతియు, మాద్రియుఁ బ్రవేశము.]

కుంతి—(దుఃఖించుచు) హా! జీవితేశ్వరా! మాయాశాపాధము నేలఁ
గూలెనా? మా కిఁక నీజన్మమున సుఖము లేదా?

ఉ. భావజుఁ గేరురూపమున ♦ భాసిలు మిమ్ముల నాశదీఱఁగా
మోవిని మోవిఁ జేరిచి ప్రమోదము పుట్టఁగఁ గౌఁగిలింపఁగా
దైవము చూడలేఁడె? యిటుఁ ♦ దద్దయు భీకరశాప మిచ్చి మ
మ్మీవిధి దుఃఖపెట్టుటకు ♦ నేమొనరించినపాప మేమొకో!

అకటా! ఇంకను మీవలనఁ జంద్రవంశప్రదీపకులగు సుతులం
బడయవలయునని మే మువ్విళులూరుచుంటిమే!

మాద్రి—హా! మన్మనోహరా! ఇఁక మా కేదిదిక్కు?

గీ. ముగ్ధమోహములఁ జిఱునవ్వు ? ములకలెత్తఁ
గాళ్ళ గజ్జియ లందెలు ? ఘల్లుమనఁగఁ
జప్పటకుగుల మోదమ్ము ? సంఘటించు
పుత్త్రిలను గాంచుభాగ్యమ్ము ? బొంద ఁబంక!

కాంతు—(తనలో) అబ్బా! ఈయన్నులమిన్నలపరితాపము నామనో గతాభిప్రాయమును మార్చుచున్నదే? (ప్రకా) పడఁతులారా! ఊఁఱడిల్లుఁ డూఱడిల్లుఁడు. బేలలై యేల యీలీల దుఃఖమం దెదరు? విధివిధానమును దాఁటుట కెవ్వరికి శక్యము? పూర్వజన్మమున నేనొనరించిన పాప మీనాఁడు నన్నుఁ గట్టికుడుపుచున్నది. ఇంతకు సత్య మాలోచించిన నిదియ మేలే! ఏల సందియా?

గీ. లేదు- నిత్యమౌ వస్తువు ? లేదు- పృథివి;
మంచిచెడ్డలుమాత్ర మెప్పటికి మిగులు;
నేఁడు గాకున్న రేపైన ? నిశ్చయముగ
మరణమును జెందవలయును ? ప్రాణికోటి!

"జాతస్య మరణం ధ్రువ"మ్మనుసూక్తి గలదు. తనువులు నిత్యములు గావు. భోగములు నిత్యానందము నొసంగలేవు సంసారమను వార్ధిలోఁ బడి యాలుబిడ్డలను బంధలచేతను, గష్టపరంపరలను తరంగములచేతను; బాధింపఁబడి దేహధారుఁడు వికసితవిజ్ఞానుం డగుటకంటెఁ గన్నులం దెఱచి భక్తిజ్ఞానవైరాగ్యముల నలవడఁజేసికొని మోక్షసామ్రాజ్యపట్టాభిషిక్తుఁడై నశ్వరానంద మందుట మేలు గదా! కాంతలారా!

గీ. మాయలకుఁ బుట్టినిల్లయి ? న్యాయదూర
కార్యముల కాటపట్టయి ? కష్టములకుఁ

బట్టుకొమ్మయి యుండెడు కోపడఁతిఁ బాసి
నపుడె నిత్యసౌఖ్యంబును గనఁడు నరుఁడు !

కుంతి—(గద్గదస్వరముతో) నాథా! ఇదియేమి? యెన్నఁడులేనిది నేఁడీరీతిని సంభాషించుచున్నారు! మమ్ములం గులటలగా భావించుచున్నారా? భార్యలేనిపురుషుని బ్రతుకు వ్యర్థమనియు, ధర్మాచరణముపట్ల నువిదయే తనభర్త కెక్కుడుగ నుపచరించుచున్నదనియు శాస్త్రములు వాకొనుచుండుట మీకు విదితమేకదా!

మాద్రి—(కన్నీరు మున్నీరుగాఁ గార్చుచు) మనోహరా! మీహృదయ మింతలోనే యీరీతిని మాఱిపోవుటలోఁ గల హేతువేమి? క్షణమయిన మముఁ బాయనోపక, అత్యంతానురాగముతో మమ్ము దయఁజూచినవారు మీరుగారా? నేఁడీవింత పల్కులేమి?

పాండు—చెలీ! వింతయేమున్నది? లోకములో స్త్రీల నైజమును యదార్థముగ వచించితిని. మీరుమాత్ర మాగనలుగారా? మీకుమాత్ర మాగుణములుండవా? ఇదిగో! ఈనాఁటినుండి నాలకింపుఁడు. వగపుఁదక్కి పురంబున కరిగి సుఖముండుఁడు. నేనీకాంతారమునఁ దపోవృత్తిం బూని పరమేశ్వర చరణారవిందములపై మనసునిల్పి దినములం గడుప నిశ్చయించుకొంటిని

కుంతి—ఏమీ? నాథా! మిమ్మీయెడఁ బరిత్యజించి, మేము పురంబునకేఁగవలయునా? చాలుఁజాలు- సుఖమయినను గష్టమయినను- మేలైనను గీడయినను- మీరుండనే మేముండెదము. టిత్రకాలమయిన మిమ్ములం బాసి యుండుటకు మామన మిచ్చగింపదు. ప్రాణములు పోయిన మీపాదసాన్నిధ్యముననే పోవుఁగాక!

మాద్రి—మనోనాయకా! అగ్నిసాక్షిగ వివాహమాడిన యంగనల
సిరి నిసన్యాయము సేయుట మీకుఁ దగునా? కాలవైపరీత్య
ముచేతఁ దీఅనికొఱంతయే మనకు వాటిల్లినది. అంతమాత్రము
చేత మిమ్ముల బాసి మేము నగరునకుఁ జని రాణివాసములో
సుఖము లందవలయునా? హా! ఎంతమాటాడితిరి? మేము
మీయొద్ద నున్న మీకుఁ గలుగుకష్ట మేమి?

పాండు—(తనలో) హా! విధీ! వీరు నన్నెడఁబాసి యుండుట కిచ్చగింప
రు. ఇప్పుడు నేను చేయున దేమి? (ప్రకా) అంగనలారా!
మీరు నామాటఁ బాటింపరా? మూర్ఖచిత్తములతోఁ బట్టిన
కుందేటికి మూఁడేకాళ్లంటురా? నే నెంతమాటలకు మిమ్ములను
నాయొద్ద నుండరాదని కట్టడిసేయుచుంటినో యించుకంతయు
విచారింపరైతిరి గదా!

చ. ముసిముసినవ్వులతోఁ గదిసి । ముద్దుప్రసంగము సేయువేళ మీ
యసమమనోహరంబులగు । నాననముల్ తిలకించినంతనే
వెసయుదయింపఁ దాఁకుటకు । వేఁడెద నంతట మానిశాపమే
యసువులఁ దీయుఁగాదె? వడి । నందుల కొంటరిగా వసించెదన్.

మఱియొకవిశేషము! పురుషు లెట్టికష్టసుఖములకయిన నోర్వఁ
గలరు కాని కుసుమకోమలగాత్రలగు స్త్రీలట్లు కాదుగదా!
కాంతారవాస మెంతకష్టమో మీ రేమెఱుంగుదురు?

సీ. వలనొప్ప భుజియింప । భక్ష్యంబు లుండవు
ఆకులో, దుంపలో । యడవినుండు;
పొలుపుగా శయనింపఁ । బూఁబాన్పు లుండవు
కఠినపాషాణముల్ । కాననగును;
హాయిగా ధరియింప । నమలదుకూలంబు
లుండవు నారలే । యుండుఁగాని;

దాసదాసీజనుల్ దఱిఁజేర నుండరు
భయముఁ గొల్పెడు జంతువారముండు;

గీ. అకటకట! ఘోరకాంతారమందుఁ బురుషు
లుండుటకు మదిని భయము గొనుచుండ
రబలలగు మీకు నయ్యది యేలవియగునె?
కనుక వేఁ బొండు; పురిఁ జేరఁ గాంతలార!

కుంతి—ప్రభూ! ఈమాటలేల? మామనోనిశ్చయమును వినుఁడు. మీపాదసేవఁ జేయుచు మమ్మీయడవిని మీతోఁబాటు వసింప ననుమతింతురా, మేలు! లేదా యిప్పుడె యిచ్చటనే ప్రాణములఁ ద్యజింతుము—హృదయేశ్వరా! మేము మీసన్నిధిన న్నచో మీకు మనశ్చాంచల్యము కలుగునని తలఁచుచున్నారు! మీరు స్థిరమనస్కులైన మేము మిమ్మేమిచేయఁగలము? మేముకూడ మీవలె భక్తిజ్ఞానవైరాగ్యములు లవడఁజేసికొని తపోవృత్తినుండఁగను శోకము లోభము- సుఖదుఃఖములు గాంక్షింపము- అనవరతము త్వదీయపాదారవిందసంసేవావిధానము దప్ప మా కన్యము వలదు. ఆర్యా! సర్వవిషయ మూలో చింపుఁడు.

సీ. భక్తకోటిని రక్షించు భవుఁడె తనకు
కాయమందలి యర్ధమ్ముఁ గాంత కొసఁగెఁ
దలను వేఱొకయువతికిఁ దలముఁ జేసె;
వాని సేవించు భక్తులు మాత్ర మట్లు
సేయఁగడఁగిన దోషమ్ముఁ జేరఁగలదె?

మాద్రి—ప్రాణేశ్వరా! అరణ్యవాసము కష్టదాయకమని మీరు మాక డనుడువకుఁడు. మీయండనుండి మేమెట్టికష్టములనయిన భరింపఁగలము.

పాండు—(తనలో) హా! ఇఁక నేమి మాఱుపలుకుదును? వీరినిటనుంచు కొనుటయే యుక్తము. (ప్రకా) కాంతలారా! మీప్రార్థనను మన్నించితిని. రండు. తపముసేయుట కీయడవిం దగిన ప్రదేశ మరయవలయును. సంతానరహితునకు జన్మము నిరర్థకముగాన మీకటకుఁ బోయినపిమ్మట దైవోపాసనాబలముచేత దానిం బడయువిధాన మొఱఁగించెద- రండు- పోవుదము.

కుంతి—
మాద్రి— } చిత్తము. మహాప్రసాదము.

(నిష్క్రమింతురు)

తెర వ్రాలును.



కాంభోజరాగము—త్రిపుటము.

[పాండురాజు మృతకళేబరముచెంత విచారగ్రస్తలై కుంతియు, మాద్రియు హాహాయనిచూడఁగాఁ తెరలేచును.]

కుంతి—(గద్గదస్వరముతో) హా నాథా! జీవితేశ్వరా! చంద్రవంశాభిచంద్రా! ఈ ఘోరారణ్యములలో నీప్రియురాండ్రమగు మమ్ములను దిక్కులేని యనాథలం జేసి, దివం బలంకరించితివా? అయ్యయ్యో! ఇఁక మాకు రక్షకులెవ్వరు? నీముఖారవిందమును జూచుభాగ్యము మాకు నేఁటితోఁ జెల్లిపోయినదా? నితాంత దుఃఖము మాకు దాఁపురిల్లినదే? మమ్మెవ్వరు కాపాడుదురు. హా! పరమేశ్వరా! సంతానము సంతానముని పలవరించినందులకు మాకు సుతపంచకమును బ్రసాదించితివి. నీవు కరుణామ

యుండవే! కాని యిదేమి ఘోరమయ్యా! కొమరులనొసంగి భర్తను దిగ్రమింగితివా? స్త్రీధర్మము ననుసరించి యుత్తమలోకసుఖములఁ బడయుటకు భర్తతో సహగమన మాచరింపనుంటిమిగదా! ఒకమూలఁ గన్నసంతానముమీఁది కాంక్ష యందులకు నిరోధమును గల్పించుచున్నదా? ఛీ! ఛీ! అదేటిమాట? లోకులు భర్తను జేతులారఁ జంపిన పాపాత్మలు వీరేయని వ్రేలుమడిచి మమ్ములను జూపకుందురా! ప్రాణనాథుని బొట్టఁబెట్టుకొన్న దుష్టస్వభావలని దూషింపకుందురా? దుర్భరంబగు జనాపవాదమునకు గుఱికానేల? ప్రాణముకంటె మానము మిన్నకదా! మానభంగముకంటెఁ బ్రాణత్యాగము వాంఛనీయము. (కొంచెమాగి) అయ్యో! మే మిరువురము నాథునితోఁ గూడఁ జితింజొచ్చిన ధర్మజభీమార్జుననకులసహదేవుల నెవ్వరు నాఁకుదురు? పరమేశ్వరుఁడు తండ్రిని దిగ్రమింగియు వారిం బుట్టినప్పుడే పెద్దలంజేసెనుగదా! (పాండవుల నుద్దేశించి) హా! కుమారులారా! ఎంతకష్ట మెంతకష్టము! పుట్టిననాఁడే - పుట్టిననాఁడే యననేల? పుట్టుకతోనే తండ్రినిగణించెనా? తండ్రిలేని బిడ్డలగు మిమ్ముల నెవ్వరు రక్షింతురు? మీకిం కేది దిక్కు? మేము సహగమన మొనరించి. పరలోకమున భర్తం గలియఁబోయిన యనదలగు మీకిం కేదిదారి! ఆహా! మీరు దురదృష్టవంతులుగదా! కాకున్న విశ్వవిఖ్యాతచరిత్రుం డగు పాండురాజతనయు లయ్యు దిక్కుమొక్కులులేని నట్టడవిలోఁ గడుపునకన్నము - కట్టుటకు గుడ్డయు లేక బాధలఁ గుందుదురా? (దుఃఖించుచున్నది.)

మాద్రి—(గద్గదస్వరముతో) అక్కా! నామాట నాలకించి దుఃఖముడుగుము. పాపాత్మురాలనగు నేనే భర్తృమరణమునకుఁ

గారకురాలను. నీ సుతపంచకమును సాఁకుచు నెట్టులో విచారమును దిగమ్రింగి ప్రోఁగుబుద్ధ్యము భగవంతుని కృపవలన నీసుతులు పెరిఁగి పెద్దవారయిన వంశము నిలుచునుగదా! నీవును నేనునుగూడ నాథునిశవముతో సహగమన మొనరించిన నిఁక నీబిడ్డలు బ్రతుకుటయెట్లు?

కుంతి—(విచారముతో) చెల్లెలా! మాద్రీ! ప్రాణనాథునిబాసి భువిం బ్రతుకఁజాలను- నీకంటె నేను పెద్దదాననగుట సహగమనము సేయుట కర్హను. కనుక నామాటను పాటించి నీవే ప్రాణములతోనుండి బిడ్డలం బాలింపుము. చెల్లెలా!

గీ. భర్తతోడిద లోకంబు ॥ పడఁతికెంతఁ
బతినిబాసినఁ గాంతయు ॥ బ్రతుకరాదు;
పూతసహగమనమ్మునఁ ॥ బుణ్యలోక
మొదవునని గ్రంథములు బల్కుఁ ॥ గద పడంతి!

నీకుఁగాక సహగమనమొనరించు కుతూహలమేయున్న రమ్మా. చితిఁబేర్చుకొని మనమిరువుర మావ్రత మాచరింతము. ఇఁక బిడ్డలగతి యేమందువా? కరుణామయుండగు పరమేశ్వరుఁడే వారలను రక్షింపఁగలఁడు.

ఆ. వె. నారు పోయుపురుఁడు ॥ నీరు పోయకయున్నె!
పుట్టువొసఁగువాఁడు ॥ పూని రక్ష
ణంబు సేయఁడొక్కొ! ॥ మనము విచారింప
నేల వారికొఱకు ॥ నీశుఁడుండ!

ఆసర్వేశునిమీఁదనే భారము వేయుదము. (కొంచెమాగి భగవంతు నుద్దేశించి) హా! దీనబంధూ! కరుణాసింధూ! చంద్రవంశాబ్ధిచంద్రుఁడగు పాండురాజపుత్త్రులయ్యు మాబాలురు

తల్లిదండ్రులులేని దీనులుగానున్నారు. వారి నేరీతిం బాలింతువో! నీదేభారము.

[అపుడు మార్కండేయుఁడు ప్రవేశము]

మార్కం—అమ్మా! కుంతీ! సాహసముడుగుము.

కుంతి—(పరికించి) మహాత్మా! మీరెవ్వరు? దుఃఖసముద్రమున మునిఁగియున్న మమ్ముద్ధరించుట కిల కవతరించిన పరమేశ్వరు నివలెఁ బొడఁగట్టుచున్నారు.

మాద్రి—మహర్షిచంద్రమా! మీరు మాకు నూతనపురుషులయ్యు మిక్కిలి యాప్తులవలెనున్నారు. భర్తృమరణముఁ గన్నులారఁ గాంచియుఁ బ్రాణములతోనున్న నిర్భాగ్యురాండ్రమగు మా యెడ నిట్టి నిర్హేతుకజాయమానకరుణాతిశయమును వ్యక్తపఱచుచున్న మీ మేలు నేమని కొనియాడఁగలము?

మార్కం—సాధ్వీమణులారా! నేను మార్కండేయుఁడను పాండు భూపతియొక్క మరవస్థం దిలకించితిని. ఆయనఘున కేనగ్నిసంస్కారముల యథావిధిగ నిర్వహింతును. మీరు మీసుతులను బెంచుకొనుచు జీవములతోనుండుఁడు.

కుంతి—(గద్గదస్వరముతో) దేవా! మార్కండేయా! భర్తం బాసిన కాంత బ్రతికియుండ నేల? హిందూసుందరీమణులకు సహగమన మవశ్యకర్తవ్యముగదా! అద్దానఁగాని యూర్ధ్వలోకసుఖములు సిద్ధింపవుగదా! తండ్రీ! మీకు దీనావస్థనున్న మాయెడఁ గరుణంబూనుఁడు- అదిగో! ఆవృక్షచ్ఛాయ సన్నిపున్నమెఱుంగక యాటలాడుకొనుచున్న మాబిడ్డలు. వారిని మీబిడ్డలుగ భావించి, పెదతండ్రిగారగు ధృతరాష్ట్రమహీపతి కొప్పగింపుఁడు. మీరీయుపకారం బొనరించినఁ జాలును. మేము నిశ్చింతతో సహగమన మొనరింతుము.

మాద్రి.—కాంతామణీ! కుంతీ! చన్నవారితో నున్నవారు పోవుదురా? అట్టులయిన లోకములు నిలుచునా? చావుపుట్టుకలనునవి దేహధారుల కెల్లరకు సహజములేకదా! పాండుభూపతి పూర్వజన్మకృతపాపమువలన నీగతి నిట్టెడ నకాలమృత్యువు వాతఁబడినాఁడు. కాని కరుణాభుం డగు భగవంతుండు మీకు సుతపంచకమును బ్రసాదించినాఁడు గదా! ఆబిడ్డ లేవురు సామాన్యులుగారు. భగవదంశసంభూతులౌటచే నవక్రపరాక్రమస్ఫురణంగ్రాలి, దిగ్విజయ మొనరించి యమేయకీర్తిని సముపార్జింపఁగలరు. కనుక నిప్పట్ల వారిని విడువరాదు. లోకములోఁ దండ్రిలేకున్నను బిడ్డలకుఁ గొఱంత లేకపోవచ్చును; కాని, మాతృదేవత లేకున్న వారు బ్రతుకఁజాలరు ఈవిషయమును మీరు గుఱుతింపుఁడు. కావలయునన్న సతీధర్మము ననుసరించి మీయిరువురిలో నొకరు సహగమన మాచరింపుఁడు.

మాద్రి—అక్కా! అక్కా! ఈమహర్షి చంద్రుని యాజ్ఞ పాలించుట యుక్తము. నీవు నాకంటె లోకానుభవముగలదానవు. కనుక నిబిడ్డలను బెంచుభారమును వహింపుము. పాపాత్మురాలనగు నన్ను భర్తృశవముతోఁగూడ బ్రమగ్గనిమ్ము. ఇఁక వేఱుమాటాడవలదు. ఏగతినో, మెల్లఁగ హస్తినాపురముం జేరుకొంటి వేని యంధభూపతియే మనబిడ్డల నాదరింపఁగలఁడు వారల కీవున్నచోఁ దండ్రిలేనికొఱంత యీవంతయు నుండదు. (మార్కండేయు నుద్దేశించి) స్వామీ! ఈదాసురాలి ప్రార్థన మాలకించి వేవేగ నొకచితిం బేర్పింపుఁడు. నేను భర్తృశవముతో నందుఁ బ్రవేశించి తరించెదను.

మార్కం—తల్లీ! నీ వీపాండురాజమృతకళేబరమును దోడ్కొని నా

వెంట రమ్ము. నే నగ్నిగుండమును బ్రజ్వరిల్లఁజేయఁ బోవు చున్నాను. (నిష్క్రమింతురు.)

మాద్రి—అక్కా! ఇఁక నాకు సెలవొసంగుము నీవు విచారమును దిగమ్రింగుము. నీ కుమారులగు ధర్మజభీమార్జునులతోఁ బాటు నాసుతు లిద్దరుఁ బెరిఁగి పెద్దవారై నాకుఁ బరలోకసుఖ మ్మును గూర్పఁగలరు అంతియే చాలును. ఇఁక నాకనుజ్ఞ యిమ్ము.

కుంతి—(సాశ్రుముఖము) హా! చెల్లెలా! పుణ్యాత్మురాల వీవుగదా! భర్తతో సహగమన మ్మొనర్చుచున్నావు. నిర్భాగ్యురాలనై నాకుఁ దుద కాఫలమైనను సిద్ధింపదాయెఁ గదా!

మాద్రి—(కుంతిని కౌఁగిలించుకొని) అక్కా! అదే! అగ్నిహోత్రుఁడు సన్నాహపడుచున్నాఁడు. ఇఁక నేను దడయరాదు. నాకు సెలవొసంగుము (అని భర్తృశవముతో నిష్క్రమించును)

కుంతి—(ప్రక్కకుఁ జూచి) అయ్యయ్యో! నాహృదయమును పాషాణ తుల్యమా? లేక లోహనిర్మితమా?

గీ. ప్రాణనాథుండు మృతుఁడయి ♦ మ్రగ్గుచుండె
సాధ్వి యగు మాద్రి యధికమౌ ♦ సంతసమునఁ
జితినిబడి కాలుచుండెను ♦ జీవముడిగె;
నకట! చూచుచు నుంటి నే ♦ నార్తనగుచు.

హా! చెల్లెలా! మాద్రీ! నీకును నాకును హస్తిమశకాంతరము న్నదిగదా! భర్తతో సహగమనమాచరించిన పరమపతివ్రతవు నీవు- భర్తృశరీరము ప్రజ్వలితాగ్నిజ్వాలలలోఁ మ్రగ్గుచుండఁగా నీపాడుకన్నులతోఁ జూచుచు మిన్నకుండినపాపాత్మను నేను— భర్తనెడఁబాసి బ్రతుకనేరక యుత్తమధర్మాచరణ మాచరించి వీతిహోత్రునిచేతఁ బవిత్రముసేయఁబడ్డ పుణ్యాత్మురాలవు నీవు-

కన్నబిడ్డలపై మక్కువవీడలేక మొండిబ్రతుకు బ్రతుకనిచ్చగించిన దుష్టస్వభావను నేను—హా! సోదరీ! ఇంతలోనే బూడిదవైపోతివా? నీసౌందర్యము నీభర్తనే యనుగమించినదా! నీతనువు మట్టిం గలిసినదా? (శోభించుచును.)

[అపుడు మార్కండేయుఁడు ప్రవేశము]

మార్కం—అమ్మా! ఊఱడిల్లు మూఱడిల్లుము.

కుంతి—మహాత్మా! నాభర్తను సోదరిని మ్రింగి నేనుమాత్రము మిగిలియుండవలెనా?

మార్కం—సాధ్వీ! విచారంబుడుగుము. రమ్ము. కాఁగలకార్యమయిపదికదా! ఇఁక నిచ్చోట నేమిపనియున్నది? ఆచెట్టుక్రింద నాడుకొనుచున్న బిడ్డలతో మెల్లఁగ ధృతరాష్ట్రమహారాజుకడకుఁ బోవుదము.

కుంతి—అయ్యో! నేను నాపాడుమోమును బంధుగుల కెట్లుచూపఁగలను?

మార్కం—అమ్మా! శోకం బుడుగుము- రమ్ము

(ఇరువురు నిష్క్రమింతురు.)

తెర వ్రాలును

ప్రథమాంకము—సంపూర్ణము.

ఓం.

శ్రీ రామా!

అర్జునప్రతిజ్ఞ

అను

ఐరావతవతము.

ద్వితీయాంకము.

ప్రథమ రంగము—హస్తినాపురమున రాజసభ.

[తెర యెత్తఁగా ధృతరాష్ట్రుఁడు, భీష్ముఁడు, విదురుఁడు, గాంధారియు నుచితాసనంబుల నుపవిష్టులై యుందురు.]

ధృత—సోదరా! విదురా! మనరాజ్యములోని ప్రజలు—

చ. సతతము సత్యసంధులయి శాస్త్రప్రచోదితధర్మమార్గసం
గతుల నెఱింగి నీతియుతకార్యకలాపము లాచరించుచున్
నుతగుణు లౌచు నెల్లరు సనూనపథంబులఁ బట్టుచుండిరే?—
అతులబలాఢ్యుఁడై మిగులఖ్యాతిని గాంచినవాఁడు పోవుటన్!

విదు—అగ్రజా! మృగయార్థమై పోయి దుర్భరశాపదగ్ధుండయిన పాండుభూపతి యేగుటచేత మీ కీసందేహము గలిగెనా?

ధృత—అగును. ఆపరాక్రమశాలి ప్రజలనెల్లరను దనచెప్పుచేఁతలలో నుంచుకొనెడివాఁడు గదా! ఆతఁడు దివంగతుఁ డయినపిమ్మట రాష్ట్రీయులలోఁగాని- సామంతులలోఁగాని ప్రతికూలభావ

మతోఁ దిరుగుఁబాటు లొనరించినవా రెవ్వరు లేరుగదా? ఎల్లయెడల శాంతిసౌఖ్యములు ప్రబలియున్నవా?

విదు—అగ్రజా! అక్షీణభుజబలోపేతుండును - అనవద్యచరిత్రుండును నగు పాండుభూపతి తనజీవితాంతమువఱకు మీకుఁ గుడిభుజమై, సర్వకార్యములను జాగ్రత్తగా నిర్వహింపఁగలిగెను. అతని నామ మాలకించినంతమాత్రాన శత్రులు పలాయన మొనరించెడివారు - దుష్టులు చేతులుమోడ్చి వినయముం బ్రకటించెడువారు - గర్వోద్రిక్తచిత్తులగు సామంతులు యుక్తకాలమునకుఁ గప్పములం జెల్లించెడువారు. అమ్మహావీరుండు గతించినపిమ్మట నక్కడక్కడఁ బ్రజలు తిరుగుఁబాటులకుఁ దలపూనినమాట వాస్తవమే! కాని, దివంగతుఁడైన పాండుభూపతి నోములపంట యోయన నుదయించిన సుతపంచకములో నవక్రపరాక్రమశాలియగు నర్జునుఁడు వానినన్నిటిఁ జక్కఁబెట్టినాఁడు. ఆవీరుఁడు దేవాంశసంభూతుఁడు. తండ్రిని మించినదిట్ట! ఇంతకుఁ బులికడుపుఁ బిల్లిపుట్టుకదా!

ధృత—విదురా! ఆయర్జునునిమాట యటుండనిమ్ము

చ. జనకునిఁబోలె నన్నునుచు శాస్త్రములెల్లఁ బఠించి చెప్పుచున్
ఘనభుజశౌర్య మేర్పడఁగఁ గ్రాలుచు భార్గవరాము నాజిలో
విమలపరాక్రమస్ఫురణ మేటిశరంబుల నొంచినట్టి యా
యనఘుఁడు జాహ్నవీసుతుఁడె యాదృతిఁజూపఁ గొఱంతయుండునే?

ఇమ్మహాత్ముం డెటుంగనిధర్మము లేమున్నవి? కురుకులపితామహుండై సర్వవిధముల మాయభివృద్ధి నాశించు నీవీరాధివీరుఁడు—సత్యసంధుఁడు—త్రిలోకపూజ్యుఁడు—సర్వజనసంకీర్తనీయుఁడు—భీష్ముఁడు మనకు రక్షకుఁడు గదా!

భీష్మ—(ధృతరాష్ట్రు నుద్దేశించి) కురువీరా! వయోవృద్ధుండ వగుట
నన్నీవు తద్దయుఁ బెద్దసేయుచుంటివే కాని, త్వదభివృద్ధికిఁ ద్వదీ
యసౌజన్యమే కారణముగదా!

గీ. అంయ షట్చక్రవర్తులు ఖ్యాతి నేలి
నట్టిభరతఖండంబును న్యాయసరణి
శౌర్యధైర్యమ్ములను గల్గి సంతసమున
నేలుచున్నట్టి నీభాగ్య మేమనందు?

ఈసామ్రాజ్యమునకును- ఈమహావైభవమునకును నీవే కారణ
భూతుఁడవు గదా! పెద్దలమార్గముల ననుసరించి విధ్యుక్తధ
ర్మపద్ధతులం ద్యజింపక—దుర్మార్గులపాలిటి దండధరుండవై -
శిష్టులపాలిటి రక్షకుండవై - యాచకులపాలిటి కల్పవృక్షమవై -
నగసమధీరుఁడవై తనరుచున్న నీకీర్తిచంద్రికలు దిగంతములు
వ్యాపించినవికదా! ఆహా! ధృతరాష్ట్రభూపతీ!

మ. గతజన్మంబున నీవుచేయువరసత్కార్యాళియే నేఁడు నీ
కతులం బైనసుఖంబు గూర్చెఁగద! నాకేకాక నీభాగ్యంబు సు
కృతముం జేసెడువైభవంబు గలిగెన్ గీర్త్యున్నతి న్మించు నీ
సుతులా? నూర్వురు; దోసతోఁటవలె సంశోభాన్వితుల్ కారొకో!

గాంధా—పూజ్యుఁడా! గాంగేయా! మానోములు ఫలించుటకును,
గోర్కెలు నెఱవేఱుటకును, నూర్వురుపుత్త్రులుఁ బుత్త్రికయుఁ
గలుగుటకును దావకీయకృపాంగావలోకనంబును, అమోఘం
బగు త్వదీయాశీర్వచనంబును గారణములుగదా!

భీష్మ—అమ్మా! అట్లననేల?

గీ. భర్తయే దైవమనియెంచు పడఁతి వీవు;—
పతిని సేవించుటే శుభప్రద మటంచు

నోచి ముప్పొద్దులందు సేవించి మించి
ఖ్యాతిఁ గాంచి ప్రమోదించుకాంత వీవు!

నీసౌశీల్యాదులే నీయభివృద్ధికిఁ గారణములుగదా! పూర్వము నుండియు నన్నులమిన్న లని యెన్నికఁ గన్న—భూపుత్రి, సావిత్రి, దమయంతి, అనసూయ, అరుంధతి—మున్నగు పతివ్రతాశిరోమణులకు సైతము వంకలుపెట్టఁగల పరమపతివ్రతాశిరోమణివి గదా! భర్త జాత్యంధుఁడగుట నాయనఘునకు లేని కన్నులు నాకేలనని వానిని మూఁసిన యిల్లాలివి! నీసాధ్వీత్వము నేమనికొనియాడఁదగును?

గాంధా—దేవా! మీకు నాయందుఁగల ప్రేమచే నిట్లు లగ్గించుచున్నారు. నిజముగను నాయందుఁగల యాధిక్యమేమున్నది?

[అపుడు సేవకుఁడు ప్రవేశము.]

సేవ—జయము జయము - మహారాజుగారికి!

ధృత—సేవకా! నీరాకకుఁ గారణ మేమి?

సేవ—ప్రభూ! తమదర్శనార్థమై ద్వైపాయనులవారు వచ్చియున్నారు. ప్రవేశపెట్టుమని సెలవా?

ధృత—శీఘ్రముగఁ బోయి వారిని లోనికిఁ బుత్తెంచుము.

సేవ—చిత్తము. (నిష్క్రమించును.)

గాంధా—ఏలకో యీమధ్య వ్యాసమునీంద్రులదర్శనమే దుర్లభమగుచున్నది.

[అపుడు వ్యాసుఁడు ప్రవేశము—అందఱు లేచి నిలువఁబడుదురు]

ధృత—స్వామీ! పరాశరతనూభవా! ఆయాసనం బలంకరింపుఁడు భక్తిపురస్సరంబుగ నేనాచరించిన ప్రణామంబులను గైకొనుఁడు

భీష్మ—
విదు— } మునిచంద్రమా! నమస్కారములు.

వ్యాసు—(ఆసీనుఁడై) ధృతరాష్ట్రమహీపాలా!

చ. కుశలమె నీకు భార్యకును గూర్మసుతాళికి బంధుపాళికిన్
కుశలమె భీష్మముఖ్యకురుకుంజరయోధుల కెల్లవేళలన్
కుశలమె నీసుతమ్ముసకుఁ గోరిక లీరికలెత్తఁ బాండవుల్
కుశలమనస్కులై ముదముఁ గాంచుఁ గొఱంతలు లేకయుండిరే?

ధృత—దేవా! తమకృపావిశేషంబుకతంబున మేమందఱము సుఖముగనే యుంటిమి.

భీష్మ—మునికులతిలకా! మీదయారసంబు మాపైఁ బ్రసరించు చుండఁ గొఱంత యేవంతయుఁ గలుగునే?

విదు—ఆర్యా! పాండవులు సుఖులైయున్నారు; దినదినాభివృద్ధిఁ గాంచుచు శుక్లపక్షచంద్రునిచందంబునఁ జెన్నొందుచున్నారు. ఈమధ్యఁ దమదర్శనమే దుర్లభమాయినది. కారణ మూహింపఁ జాలకున్నారము.

వ్యాసు—విదురా! నీకు నాపైఁగల భక్త్యాధిక్యతచే నాగతి వచించుచున్నావేకానీ, నేను వచ్చుచునేయుంటిని.

చ. అనితరలభ్యశౌర్యమును నంచితశస్త్రకళాప్రపూర్ణతన్
గనులకుఁ బండువై వెలయఁ గౌరవపుత్త్రులుఁ బాండవేయులున్
గనులకుఁ జూపునాఁడెకద! కౌతుక మందుచు నిందునుంటి నే
ననఘచరిత్ర! నాపయిన నాదరణంబున నట్లు పల్కవో?

గాంధా—దేవా! వెదుకఁబోయినతీవ కాలునకుఁదగిలినట్టు లయినది. అష్టాదశపురాణపారంగతులరగు త్వదీయాగమనంబును నాహృదయము కాంక్షించినది. అంతలోనే, దైవకృపవలన మీరరు

దెంచితిరి. ఆహా! భవద్దర్శనంబున నేనెంతయు ధన్యురాలనై
తిని గదా! ఆర్యా!

చ. సతతము నీతిమార్గమున సంచరణంబు నొనరించి పృథ్వి నా
తత యశమంది జన్మముల ధన్యము సేయుఁ డటంచుఁ బ్రీతిమై
గతులను దెల్పి పూరుషులఁ గాచుచునుందురు; పవిత్రమైన యే
వ్రతమునో తెల్పి యంగనలఁ బాలన సేయఁగరాదె? పూజ్యుఁడా!

ధర్మార్థకామమోక్షఫలప్రదాయకమగు వ్రతరాజం బొండు
తెలియఁజేసి నన్ననుగ్రహింపుఁడు.

వ్యాసు—కుమారీ! సౌబలీ!

గీ. వేఱువ్రతములు నోములు వెలఁది కేల?
పతిని వ్రతముగ భావింపఁ బడయు ముక్తి!
భర్తకంటెను దైవమ్ము పడఁతి కిలను
లేఁడు- లేఁ డనుమాటను విశ్వసింపు!

అత్యంతశ్రద్ధాభక్తులతో భర్తృసేవను హృదయమును మగ్నము
సేసి సత్యముఁ దప్పక, శక్తికొలంది దానధర్మము లొనరించుచు
నరిషడ్వర్గములపొంతఁ బోక మనుటయే స్త్రీకి శ్రేయస్కరము.

గాంధా—దేవా! మీరు వచించినదెల్ల నిక్కువమే! పతినిమించినదై
వము సతికి వేఱొండు లేఁడు- కాని లోకసామాన్యమయిన
దాని గాక- మీవలన నెఱింగి యేదయిన నొకపుణ్యవ్రతం
బాచరించుటకు నాకుఁ గుతూహల మున్నది.

వ్యాసు—అటులయిన వినుము. బిడ్డా! సౌబలీ! పుణ్యక్షేత్రములలో
వారణాసింబలె- దైవములలో శంకరుండట్లు- వనితలలో భూజాత
కరణి- స్త్రీజనం బాచరించువ్రతములలో 'నైరావతవ్రత' మత్యం
తశ్రేష్ఠమయినది. దానిప్రాశస్త్యము నగ్గించుట కాదిశేషుఁడు

కూడ సమర్థుఁడు కాఁడు. ఇఁక నేననఁగా నెంతవాఁడను? ఆవ్రతరాజమువలన నొదవనిధర్మములు లేవు సకలసుఖంబుల కయ్యది నిదానము.

గాంధా—(సంతోషముతో) ఆర్యా! మీరు చెప్పుచున్న యైరావతవ్రతము నాచరించువిధాన మెద్ది?

వ్యాసు—సుబలాత్మజా! వినుము: నిలింపవల్లభుం డగు మహేంద్రుం డెక్కి వాహ్యాళివెడలు గజరాజంబగు నైరావతమును దెచ్చి యొకశుభముహూర్తంబునఁ బూజింపవలయును. ఆపూజకు రక్తోత్పలంబు లవసరములు. గంధాక్షతలతోడను నైవేద్యంబులతోడను నాగజరాజమును బూజించి. శక్తికొలఁది భూదాన గోదాన సువర్ణదానాదులతోడను అన్నవస్త్రములతోడను బ్రాహ్మణసమారాధన మొనరింపవలయును. ఈవిధమునఁ జేసి వ్రతసమాప్తి గావించి కామ్యసిద్ధిఁ బడయుదురు. ఇఁక నాకును స్నానమునకు వేళ యగుచున్నది పోయి వచ్చెదను

గాంధా—దేవా! వేదోక్తమునివి! ఐరావతమును సంపాదించుట సాధ్యముగానియెడలఁ గర్తవ్య మేమి?

వ్యాసు—అప్పట్ల మృత్తికతోఁగాని, సువర్ణముతోఁగాని యైరావతప్రతిమను జేసి పూజింపవచ్చును. అందున దోషంబు లేశంబు లేదు. (ధృతరాష్ట్రు నుద్దేశించి) రాజా! నే నిఁకఁ బోవుచున్నాను. గాంగేయా! విదురా! వెడలివచ్చెదను.

ధృత—చిత్తము.

భీష్మ—పునర్దర్శనభాగ్య మెప్పుడో?

విదు—త్వరలోనే యొసఁగవలయును.

వ్యాసు—మంచిది. అటులనే చేసెదను. (నిష్క్రమించును.)

ధృత—అనఘులారా! ఇఁకఁ గొలువు చాలింతము.

(ధృతరాష్ట్ర, విదుర, భీష్ములు నిష్క్రమింతురు.)

గాంధా—(తనలో) ఆహా! నే నెంతధన్యాత్మను! పతియు సుతులును భాగ్యము నున్నప్పుడే కాంతలు వ్రతము లాచరింపవలయును. నందనవనమువలె నాగర్భము ఫలించినది. అకుంఠితభుజబలో పేతులగు సూనులు నూఱుగు రున్నారు. వర్ణనాతీతములగు భోగభాగ్యము లున్నవి. ఇప్పట్లు వ్యాసమహర్షిప్రోక్తం బగు సిద్ధైరావతవ్రతం బాచరించి సఫలీకృతమనోరథ నయ్యెదఁగాక! (ఆలోచన నభినయించి) కాని యైరావతగజమును సంపాదించుట యెట్లు? మహేంద్రుండన మాకు సామంతుఁడా? త్రిభువనములకుఁ బాలకుఁడు గదా! ఆదేవతాసార్వభౌమునితోడి నెయ్యమునకును గయ్యమునకును మావారు సమానులు కారే? (సవితర్కముగ) అట్లననేల? నే నిప్పుడే పోయి, నా జ్యేష్ఠ సుతుఁడగు సుయోధనునితో వచించిన నాయాస నెఱవేఱకపోవునా? అనివార్యశౌర్యధౌరేయుండగు రాధేయుండు వాని యండనుండఁగా నైరావతమును సంపాదించుట వాని కొక లెక్కయా? (నిష్క్రమించును.)

తెర వ్రాలును.

రెండవరంగము—అంతఃపురము



[ప్రవేశము:—గాంధారి]

గాంధా—(తనలో) ఆహా! ఈవసంతఋతుశోభను నుతింప నేరికిఁ దరము!

చ. ఇలఁగల యెల్లవృక్షములు నిద్ధగతిం గుసుమించుచుండఁగా నె? క
న్నుల కతిమోదకారణము గాఁగఁ బురాంగన లందఱున్ సదా
సలలితవస్త్రధారణము సల్పి ప్రమోదము నందుచుండ్రు; శో
భల కిరవౌ వసంతమున మానస మెంతయుఁ బొంగుచుండుఁగా!

నే నీవసంతకాలముననే వ్యాసభగవానులు వచించిన తెఱంగున నైరావతవ్రత మాచరింపఁ గడంగుచున్నను. (ముందుఁజూచి) ఏమి చెప్పుమా? సుయోధనునకుఁ గబురంపితిని గదా! ఇంకను రాకున్న వాఁడేమి? ఒకవేళ యువరాజగుట రాజ్యకార్యనిమగ్నమానసుఁడై నేను బిలువఁబంపితి నన్న వార్తను మఱచిపోయి యుండునేమో! ఆఁ! అదేటిమాట! వానికి మఱపు లేదు. మఱియు నాయం దత్యంతభక్తిశ్రద్ధలను బ్రకటించువాఁడు. నామాట జవదాఁటఁడు. ఇంచుకసేపాలస్యమయినను దప్పక రాఁగలఁడు. (పరికించి) అదిగో! మాటలోనే వచ్చుచున్నాఁడు. పరిపూర్ణమగు నాయువు వీని కున్నది.

[అపుడు సుయోధనుఁడు ప్రవేశము.]

దుర్యో—తల్లీ! సద్గుణకల్పవల్లీ! నీకుమారుఁడు ప్రణమిల్లుచున్నాఁడు.

గాంధా—ఆయుష్మాన్ భవ! నాయనా! సుయోధనా! ఇప్పుడిప్పుడే నిన్ను గుఱించి తలంచుకొనుచున్నాను. నన్నొకపర్యాయము గలిసికొమ్మని కబురంపితినిగదా! సుయోధనుఁ డేల రాకుండెనని యాలోచించుచున్నాను.

దుర్యో—తల్లీ! ఆలస్యమును క్షమింపుఁడు. నన్నుఁ బిలువఁబంచిన కారణం బెఱుంగఁగోరెదను.

గాంధా—కుమారా! తద్దయుం బెద్దకాలమునుండి ధర్మార్థకామమోక్షఫలప్రదంబగు సద్వ్రతం బొం డాచరింపవలయునని నామది యువ్విళులూరుచున్నది. ఈమధ్యఁ గొన్నిదినములక్రిందట—

ఆ. వె. అపరశంకరుండు ♦ నఖిలధర్మజ్ఞుండు
వేదశాస్త్రనికరవిదుఁడు ఘనుఁడు
వ్యాసుఁ డరుగుదెంచి ♦ యాదరణంబున
వ్రతము నాకుఁ దెల్పెఁ ♦ బ్రథితచరిత!

దుర్యో—అది యెద్ది?

గాంధా—తనయా! దాని "నైరావతవ్రత" మందురు బృందారకబృంద సంసేవితపదారవిందుఁడగు పురందరుం డమరావతీపురవీధుల నవిష్టు నారోహించి చను నైరావతగజరాజము నర్చించుటయే యీవ్రతోద్దేశము. నీవు బలపరాక్రమసంపన్నుండవు. అకుంఠిత శౌర్యసంకలితుఁడవు. నాకు జ్యేష్ఠసుతుఁడవు గదా!

గీ. తల్లిదండ్రులకోర్కులఁ ♦ దనుపువాఁడె
కొమరుఁ డనఁజెల్లుఁ దక్కిన ♦ కొమరులెల్లఁ
దల్లి యౌవనసంపత్తి ♦ దగ్ధమొనరఁ
బంగఁ బుట్టినవారె సూ ♦ వసుధయందు!

సుయోధనా! నీ వెఱుంగనివిషయము లేమున్నవి? నామాటలను వేదవచనములుగా మౌళిం దాల్చు వినయవంతుఁడ వీవు—సర్వకామ్యముల నొసంగు నీవ్రతరాజమును నిన్నుఁ గన్నతల్లి నగు నాచేతఁ జేయించి సద్యశ మందుము.

గీ. బలముఁ జూపించెదో, లేక ♦ ప్రార్థనమ్మొ
నలిపి యింద్రు మెప్పించెదో! ♦ సత్వరమున
గజముఁ గొని తెచ్చి సత్కీర్తిఁ ♦ గాంచుమయ్య!
మఱియు సత్త్రోత్సవంబులు ♦ వలయుఁ దనయ!

దుర్యో—(మిన్నకుండును.)

గాంధా.—(తనలో) ఈతఁడు మిన్నకున్నాఁడు (ఆలోచించి) అగును

మహేంద్రవాహనంబగు నైరావతముం దెచ్చుటకు బలశాలివై
నంత నే మానవమాత్రునకు సాధ్య మగునా?

దుర్యో—తల్లీ!

సీ. పాతాళలోకానఁ | బాఱుచుండెడు నదీ
జలముఁ దెమ్మన్నను | సంతసంబె!
మేఘమాలికలందు | మెఱయుచుండెడుతీఁగ
సాధింపుమన్నను | సంతసంబె!
కుందేటికొమ్మును | గొనితెచ్చి నీమ్రోలఁ
బెట్టుమన్నను మది | వేడ్క తీఱు;
ఎండమావులయందు | నుండునీటిని
వాంఛించినను నాకు | వంత లేదు!
గీ. కాని, యకటకట! మహేంద్రుఁ | గయ్యమునను
గెల్చినైనను నమ్రతఁ | గీర్తనమ్ము
సలిపినైనను దంతి భూ | స్థలికిఁ దెచ్చు
టరయ దుష్కర మౌను; తథ్యమ్ము వినుమ!

తల్లీ! అనన్యలభ్యంబగు నైరావతము నేకాని వేఱొం డీవ్రతమున కుపకరింపదా?

గాంధా—నాయనా! వ్యాసమునీంద్రులవారిని నే నిదేవిధమున నడిగితిని. అపుడు వారు—ఐరావతగజము సంపాదింపలేకున్నఁ దత్ప్రతిమను మృత్తికతోఁగాని సువర్ణముతోఁగాని చేయించి వ్రత మాచరింపవచ్చుననిరి.

దుర్యో—అయిన సంకోచ మేల? మీయాజ్ఞానుసార మీక్షణముననే యద్దానిం జేయింతును. తక్కుంగల యవసరకార్యములు సర్వము నిర్వహింతును.

గాంధా— (సంతోషముతో) మంచిది. నీయట్టివీరుఁ డుండ నాకుఁ గొదువ యేమున్నది? పుత్రా! నేనీవ్రతము నత్యంతవైభవముతో నొనరింపఁగోరుచున్నాను. నీవు నామాటం బాటించి మాబంధువర్గములకు, సామంతులకు, మిత్రరాజకుటుంబములకు, రాజోద్యోగులకుఁ, బురప్రముఖులకు నుచితరీతిని వర్తమానములంపి రమ్మని కోరుచు. బాహ్లీకసోమదత్తాదులను గుంతీసహిత పాండవులను సగౌరవముగ నాహ్వానింపవలయును.

దుర్యో— చిత్తమట్లనే చేసెదను ఇఁక నాకనుజ్ఞ యిండు.

గాంధా—మంచిది. నీవేగుము. నేను నిప్పుడే పోయి పురోహితుల నాహ్వానించి యీవ్రతమున కత్యంతశీఘ్రముగఁ దగినసుముహూర్తనిర్ణయమును సేయవేఁడెదను మాట! కుంతిని బాండవులను మాత్ర మాహ్వానింప మానవలదు. లోకులు మనలను నిందింతురు సుమీ!

దుర్యో—చిత్తము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

తెర వ్రాలును.

మూఁడవరంగము—హస్తినాపురవీథి.

[ప్రవేశము:—విష్ణుశర్మ, రామశర్మ యను నిరువురు బ్రాహ్మణులు.]

విష్ణు—(తనలో) ఆహాహా! నోములు పట్టినను- వ్రతము లాచరించినను. భాగ్యసంపన్నులే సమర్థులు గదా! కురురాజ్యపట్టమహిషియగు గాంధారీదేవి యీనాఁ డాచరించిన యైరావతవ్రతము నేత్రోత్సవము గదా! ఎంతమంది యెన్నెన్ని దానములం

బరిగ్రహించిరో యెవరు చెప్పఁగలరు? ఎవరు లెక్కింపఁగలరు? గోదానభూదానసువర్ణదానాదులచే ననేకులు సంతృప్తిం బడసిరి. ఆహా! నాజన్మమధ్యమం దెన్నఁడు నే నట్టిపదార్థములతోఁ గూడినభోజనము నారగింపలేదుకదా! (కొంచెమాగి) ఏలకో యీరామశర్మ ముఖమును వ్రేలవైచినాఁడు? దీనికి సంభావన ముట్టలేదుకాఁబోలు! ప్రశ్నించి చూచెదఁగాక! (ప్రకా) ఏమోయ్! రామశర్మా! గాంధారీదేవిగారొనరించిన యైరావతవ్రతమునకు వచ్చితివా లేదా?

రామ—(ముఖముఁ జిట్లించుకొనుచు) ఆఁ! వచ్చితిని. గాంధారీదేవియు బాగున్నది—యైరావతవ్రతమును బాగున్నది.

విష్ణు—(తనలో) నాయూహ యథార్థమే! (ప్రకా) అదేమి? అట్లను చున్నావు! ఆకసమునందలి చుక్కలనయిన లెక్కింపవచ్చును గాని, యీనాఁడు సంభావనలు స్వీకరించి సంతర్పణమున సంతృప్తిఁబొందిన బ్రాహ్మణులను లెక్కింప నలవికాదుగదా! ఆహా! గాంధారీదేవి యెంతటియదృష్టవతి! ఎట్టిపుణ్యవతి! నూరుగురు పుత్రులతోఁ- జుట్టపక్కములతో- దాసదాసీజనములతో—సామంతరాజపత్నులతో—ఆహా! కన్నులపండువుగా వ్రత మాచరించినది కదా! ఆదేవిసౌభాగ్య మేరికిఁ జిక్కును?

రామ—ఆమెను, ఆమెవ్రతమును, ఆమెసంతానమును నీవొక్కరుండవే మెచ్చుకొనవలెను!

విష్ణు—(నోరునొక్కుకొనుచు) అలాగనఁ దృణీకరింపకుము- గోడలకుఁ జెవులుండును.

రామ—(కోపముతో) ఉండనిమ్ము- ప్రమాద మేమియు లేదు. మూరుడుతో నోటికిమాత్రము మూఁత వేయఁగలరు. లోకమునకు

మాంత వేయఁగలరా? లోకులనోళ్ళకు మూంత వేయఁగలరా? మహారాజయిన నేమి? దేవేంద్రుఁడయిన నేమి? రాజమహిషి యయిన నేమి? దాసి యయిన నేమి? గాంధారి యయిన నేమి? మాయాబిడ యయిన నేమి? తప్పు తప్పేకదా!

విష్ణు—ఉద్దండుఁడా! నీ కొంతభయము లేదురా! ఇంతకు గాంధార మ్మగారొనరించిన తప్పేమున్నది?

రామ—(బిగ్గఅగా) ఏమున్నదని మెల్లఁగా నడుగుచున్నావా? నీ వెఱుఁగవా? కూఁతురును, కోడండ్రను, అల్లుని, వియ్యంకులను, విద్యాపుత్రాంద్రను, బురములోని పెద్దలను, దక్కంగల బంధువర్గమును—ఎల్లరను బిలిచి కుంతీదేవిని బిలిచినదా? పాండవులను బిలిచినదా? ఊరిలోని నాకసాకాయిలపాటి వారు చేయలేదా? తండ్రిచచ్చినబిడ్డ లయినంతమాత్రాన నంత నిర్లక్ష్యమా? తనకున్న భోగభాగ్యములు లేవని సాటికోడలిని బరిహాసించుట గాంధారియొనరించిన దోషము గాదా? పాండురాజు బ్రతికియున్నపుడు—ఈధృతరాష్ట్రుఁడు జనుసాంధుఁడయ్యుఁ దనకు జ్యేష్ఠుఁడనియేకదా సింహాసనంబున నునిచినాఁడు! అమ్మహాత్ముఁడు సర్వార్థరహితుఁడు. కనుకనే తాను జయించినరాజ్యము నన్నగారి కర్పించి జీవితాంతమువఱకు నత్యంతభక్తిశ్రద్ధలతో నాతని సేవించినాఁడు. ఆవిశ్వాస మీధ్రుష్టికేనికిఁగాని, యీగాంధారికిఁగాని యిసుమంతయయిన నున్నదా? ఉన్న నీక తని వారి నాహ్వానింపక పరిహాసింతురా?

విష్ణు—గ్రుక్కతిప్పకుండ నుపన్యాస మిచ్చితివి. చాలును లే! గాంధారీదేవిగారు కుంతీదేవి నాహ్వానించుట కిచ్ఛగింపరనుమాట నే నొల్లను. ఆమె తోడికోడలికిని బాండవులకును యువరాజుగారి ద్వారా యాహ్వానము లంపియేయుందును.

రామ—అయిన నీకు శాస్త్రులు చెప్పియుండక పోవచ్చును! అగును.
ఎందుకుఁ జెప్పుదురు! ఈమధ్య జరిగినవివాదము నీవాలకించితివా?

విష్ణు—ఏమది? ఏమి? నేను వినలేదు.

రామ—ఏదియో ప్రసంగవశమున దుర్యోధనుఁడు భీముని "వనములోఁ
బుట్టిననిర్భాగ్యులు మీరు"—అని తూలనాడినాఁడఁట!

విష్ణు—అందులకుఁ గౌంతేయుఁడు మిన్నకుండెనా?

రామ—మిన్నకుండునా? కుక్కకాటునకుఁ జెప్పుదెబ్బవలె సమాధాన
మిచ్చినాఁడు.

విష్ణు—ఏమని?

రామ—"మేము వనములోఁ బుట్టినమాట వాస్తవమే! కాని పశువు
నకు జన్మింపలేదు"—అని.

విష్ణు—అనఁగా నర్థ మేమి?

రామ—విశేషార్థ మేమియు లేదు—యథార్థమే! గాంధారీదేవిని బరిణ
యమాడినవాఁడు శీఘ్రకాలములో మరణమునొందునని సుబలరా
జెఱింగి తొలుదొల్త నొక మేఁకపోతున కిచ్చి పెండ్లిచేసి పిమ్మట
దానిని ఖండించినాఁడఁట!

విష్ణు—కోపము నుగ్గగలదు. మెల్లఁగా మాటలాడుము. నెమ్మదిగా
నిది యువరాజుచెవిలోఁ బడెనా మేఁకపోతుఁ జంపినకత్తిని
నాతఁడిటు తీసికొనివచ్చి నిన్ను—

రామ—నా కాభయము లేదు. ఎవరెఱుఁగనిసంగతి యిది!

విష్ణు—సరియే కాని, కౌరవపాండవులు తమలోఁదాము వివాదములు
బెంచుకొనుచున్నారన్నమాట!

రామ—ఆఁ! అందులకు సందేహము లేదు.

విష్ణు—ఈసందర్భమున వృద్ధరాజెట్లు ప్రవర్తించుచున్నాఁడు?

రామ — గోశమిూఁదిపిల్లివలె — ఒకవంకఁ గన్నసంతానము — వేఱొక వంక లోకభీతి! భీష్మద్రోణాదులు పాండవులను బ్రేమించుచున్నారు. వారు దేవాంశసంభూతు లనియు, ధర్మశీలు రనియు, శిష్టు లనియుఁ దలంచి కురువీరులెల్లరు వారి మొక నన్నివిషయములలోను బక్షపాతమునే ప్రకటించుచున్నారు. వాక లేదు-దగ్గ లేదు — అనువిషమస్థితి యాయంధునకుఁ బ్రాప్తించినది. ఇటు దుర్బ్యక్షులకుఁ బుట్టినిల్లగు దుర్యోధనునిమీఁది ప్రేమాతిశయముచే వాని నేమియు ననలేదు — పాండవులపైన ద్వేషముం బ్రకటింపలేదు —

విష్ణు — పోనిమ్ము- మనకెందుల కీసోది? పెద్దింటివిషయములను ముచ్చటించినను బ్రమాదమే! ఊళ్లోనిచిచ్చు నొడిలోఁ బోసికొననేల? గాసిలనేల? రమ్ము- సాయంతన మగుచున్నది. పోవుదము

రామ — పద. (ఇరువురు నిష్క్రమింతురు.)

తెర ప్రాలును.

ద్వితీయాంకము — సంపూర్ణము.



ఓమ్.

శ్రీరామా!

అర్జునప్రతిజ్ఞ

అను

ఐరావతవ్రతము.

తృతీయాంకము.



ప్రథమరంగము — వారణావతము.

[ప్రవేశము:— విచారగ్రస్తయగు కుంతి.]

కుంతి — (తనలో) హా! భర్తృవిహీన యగుపడంతి బ్రతికియున్ననేమి? చచ్చిననేమి?

సీ. శుభకార్యములయందుఁ జూడనీయరుగాదె
భర్తృవిహీనమౌ పడంతిమోము;
నెదురుగాఁ జనుదేర బెదరి వెన్కకుఁ బోయి
దర్శించుకొనరు దూఱుచు మగలు;
గౌరవమును జూప కన్నతల్లియుఁ గూడఁ
బాలింపఁజాలదు పాపమేమొ!
బాంధవగణంబులు పలుకరించుటకైన
నిచ్చగింపరుగద! హీనముగను;

గీ. సకట! జంతువులకంటె నకృత్యముగను
హేయభావంబు వెలిఁబుచ్చి నాయపడక

పుణ్యముఁగల యెల్లవారును గీ బుకుసూఁ బ్రాసి
బ్రదుకకాంతను బొడఁగాంత్రు గీ పాపమనక !

కట్టా ! పచ్చగాఁ బ్రాసికొనుటకుఁ బసుపును, ముచ్చటతీఱ బొట్టుపెట్టుకొనుటకుఁ గుంకుమయును, గట్టుకొనుటకు మేలైన చీరలును, ధరించుట కాభరణములును — ఈనాఁడు మృగ్యములయినవి కదా ! పోనిమ్ము. వానికొఱ కెవ్వ రేడ్చిరి ? సాటివారిలో — మిక్కిలి తోడికోడండ్రలో — గౌరవము లేకపోయినది కదా ! హా. ఏమహానుభావుఁడు — ఏపుణ్యాత్ముఁడు "సహగమన" వ్రతమును గల్పించెనో కాని వారిపవిత్రనామము నిరంతరస్మరణీయము. భర్తృశవముతోఁ గూడఁ జితిపైఁబడి మరణించుకాంత కిహపరఫలంబులు రెండును దప్పక లభించును. భూలోకమున మహాపతివ్రతయని విఖ్యాతిఁ గాంచును ఊర్ధ్వలోకంబున ముక్తికాంతం బొంది సుఖించును. అట్లు చేయమాని తుచ్ఛములగు జీవితములపై నాసను ద్యజింపలేక, యొంటిగా బ్రతికినయువిద కిహలోకమున నపకీర్తియు నగౌరవంబును అసౌఖ్యంబును దప్పవు. ఉత్తమగతులుకూడ నుండవు (మాద్రి నుద్దేశించి) హా! చెల్లెలా! మాద్రీ! నీ వెంతటిపుణ్యాత్మురాలవు! ఎట్టిధన్యాత్మురాలవు! భర్తృమరణ మాలించినంతనే సహగమన మాచరించి యీనాఁడు సుస్థిరములగు స్వర్గసౌఖ్యముల ననుభవించుచున్నావు — అంతకంటె ఘనమగు సత్కీర్తిని సైతము సముపార్జించితివి. నేనో ? మొండినై లజ్జావిహీనమగు హీనజీవనముం గడుపుచున్నాను. భర్తృపాదారవిందములను మరణానంతరమందు సైత మీవు బాయుట కిచ్చగింపని మహాపతివ్రతవు — ఏనో ? — కట్టుటకు మొక్కుటను లేక, కన్నబిడ్డలతోఁ బరులపంచయందుఁ జేరి "యెన్ని దినములక్రిందటఁ జచ్చితి"

వన "నాయవమానములకుఁ బూర్వ" మను నీచస్థితి నుంటిని. నీకు ఫలము నిత్యానందము- నిర్మలయశస్సు! నాకు స్త్రీ-పారతంత్ర్యము- పాడుబ్రతుకు- పరువునష్టము. ఛీ! ఈ నాయ గౌరవమునకు నేనెక్కడా కారణభూతురాలను? సుతులను భగవంతుఁడే పాఁకఁగలఁడని గుండెను రాయి చేసికొని యానాఁడు భర్తృశవముతో నీవలె సహగమన మొనరించిన నాకీవంత యావంతయు నుండకపోవునుగదా! కటకటా! తోడికోడలగు గాంధారి నన్నవమానపఱచినవిధముం దలఁచుకొన్న నాత్మహత్యకుఁ గడంగుద మన్నంతసాహసము గలుగుచున్నది కదా! ఒకసామాన్యుఁడగు నుద్యోగిభార్యపాటి నేను జేసికొనిగానా? తానొనరించిన యైరావతవ్రతమునకుఁ దనవారి నందఱను బిలిచి నన్నును నాకొమరులను వెలివేసినదా? నే నామె కొనరించినయపకార మేమున్నది? నానాథుఁడు సర్వవిధముల విజృంభించి దిగ్విజయ మొనర్చి తెచ్చినధనరాసులను, ఆక్రమించినరాజ్యమును నామెభర్తకే కదా యిచ్చినాఁడు! పోనిమ్ము-నాయం దభిమానము లేకున్నఁబోయె; అమ్మహాత్మునియెడలఁ గలగౌరవాభిమానములకతంబునైన నన్నుఁగూడ నెల్లరితోఁ బాటు పిలువరాదా? (కొంచెమాగి) ఏమి నా వెఱ్ఱి? ఏమి నాబుద్ధిహీనత? నానాథునియం దాదంపతులకు గౌరవాభిమానములా? అవి యెక్కడనున్నవి? అవియేయున్న నన్నును నాసుతులను, ఈరీతిని బరాభవింతురా? పరాభవించుటతోఁ దృప్తిచెంది సార్థకనాముఁడగు దుర్యోధనుఁడు మిన్నకుండునా? నాబిడ్డలతండ్రియే తమప్రకృతౌన్నత్యమునకు హేతువని గ్రహింపలేక యానుష్ఠుఁడు మత్సరజాడ్యహతబుద్ధియై కర్ణ

శకునిదుశ్శాసనులతోఁ గూడి నాకొడుకులను—అందులో ముఖ్యముగా భీమసేనుని—అంత మొందింపవలయునని మాయలు పన్నుచుండుటలేదా?

సీ. నిద్రితుండైయుండ నిఖిలసర్పమ్ములఁ
గటుసైఁ ద్రాళ్ళచేఁ గట్టినారు;
భక్ష్యమునాహారమునందున నొకపరిఁ
గాలకూటవిషంబుఁ గలిపినారు;
లాక్షాగృహంబున రహి నుండఁగాఁ జేసి
కుతుకాన మంటలఁ గొల్పినారు;
ఉచ్ఛ్వాసనిశ్వాస ముడుఁగుటకై త్రొల్లి
తోయధిలోపలఁ ద్రోసినారు;

గీ. అకట! సమయంబు చిక్కినయప్పుడెల్ల
వాయుపుత్త్రుని బరిమార్పఁ వారు సేసి
నట్టియత్నమ్ములకు సంఖ్యఁ నరయఁగలనె?
సుతులఁ గాపాడుకొనుగతిఁ జూడఁబోను!—

అయ్యయ్యో! ఆమహాత్ముఁడు పాండుభూజాని బ్రతికియుండ, నేను చావరాదా? అప్పుడీబిడ్డలం గన్నతండ్రిమాచుట కారు ప్రాణికైన శక్యమగునా? “సంతానము—సంతాన” మని పలవరించుచునే యాపుణ్యాత్ముఁ డంతమొందెను గదా! తనకన్నుల కఱవు దీఱ నీకొమరులం జూచుకొనుచున్న వీరయినఁ బెరిఁగి పెద్దవారై వంశవిఖ్యాతిని నిలుపఁగలుగుదురు గదా! ఇప్పు డేమగునో యెరికెఱుక! పాండవులమేయబలాఢ్యులే! పరాక్రమశీలురే! కాని యీదుష్టచతుష్టయము కల్పించుకుతంత్రములనుండి తప్పించుకొని యాపదల నందకుండ నుండవలయుంగదా?

స్వామీ! భగవంతా! తుదకు సార్వభౌమునకుఁ బెద్దభార్య యగు న న్నేస్థితికిఁ దెచ్చితివయ్యా? (దుఃఖించుచుండును.)

[అపు డర్జునుఁడు ప్రవేశము.]

అర్జు—(పరికించి తనలో) ఏలకో? మాతృదేవతముఖారవిందము కాంతివిహీనమై యున్నది; కారణ మేమై యుండును? పెదతల్లిగా రాచరించిన యైరావతవ్రతమున కీమె నాహ్వానింపక, పరాభవించినం దులకు డెందమునఁ గుందుచుండు నా? (ప్రకా) తల్లీ! నీకుమారుండు విజయుం డిదే నమస్కరించుచున్నాఁడు.

కుంతి—బిడ్డా! చిరంజీవివై వర్ధిలుము.

అర్జు—అమ్మా! మీమోము విన్నఁబోయియున్నది; కారణ మే నెఱుంగవచ్చునా?

కుంతి—నాయనా! అర్జునా! పరాధీనులగువారికి మోమున విన్నఁదన ముగాక కళ యెక్కడనుండివచ్చును?

అర్జు—(అదిరిపడి) అమ్మా! ఏమనుచుంటిరి? పరాధీనులమనియా?—పరాధీనులమనియా?—దిగంతవ్యాప్తయశస్కుండగు పాండునందనునకుఁ బుత్రులగు నీపాండవులును వారితల్లియుఁ బరాధీనమున వర్తిల్లుచున్నారా?

కుంతి—కుమారా! ఆమహీజాని బ్రతికియున్నపుడుగదా మన మేమన్నఁ జెల్లును?

అర్జు—(కన్నీరు నించి) తల్లీ! విధివిధాన మల్లంఘింప నెవరికిశక్యము? పూజ్యులగు తండ్రిగారు దివంగతులగుటచేత మనకుఁ దీనినొంతయే కలిగినది. అట్లయ్యు మనము పరాధీనులము గాము-పరాధీనులము గాము.

కుంతి—తండ్రీ! ఏల నీవట్లుపలికెదవు? మన మాంధభూపతిపంచం జేరలేదా?

అర్జు—మాతా! పెదతండ్రిగా రట్లనిరా? లేక పెదతల్లిగా రట్లనిరా? మన మొగులపంచకుఁ జేరుటయేమి? మనరాజ్యములో- మన పట్టనములో- మనగృహములో నుంటిమి. ఒకవేళ సాహసించి యావిధమున నుతూస్తు లెవ్వరయిన నాడినచో వారికే తప్పక మాం దట్టినుగ్గతి సంభవింపఁగలదు- కాని మన కేమి?

కుంతి—నాయనా! ముంజేతికంకణంబున కద్ద మొంగులకు? గాంధారీదేవిగారీమధ్య నొనరించిన యైరావతవ్రతమునకు మనల నాహ్వానింపకపోవుటకుఁ గారణ మేమి? మనయం దంతనీరసభావము వారి కేల యుదయింపవలయును? వైచిత్రి! మన మన్నవస్త్రములకై లేక వారిపట్టునకుఁ జేరితి మన్నతలంపున నేకదా! కాకున్న రాజ్యములోని సామంతునిపాటి చేసితిమికామా? సర్దారునిపాటి చేసితిమికామా?

అర్జు—(తనలో) నాయనుమానమే దృఢమయినది. (ప్రకా.) జననీ! ఐరావతవ్రతమునకు మనల నాహ్వానింపలేదనునది పరాభవహేతువే! కాని యాదోషము పెదతల్లిగారిది కాదని నాయభిప్రాయము. ఆమె సుయోధనుని కీకార్యమును నియోగించును- దుష్టబుద్ధియగు నాతఁడు మనయెడల మేలుం దలంచునా? (కొంచెమాఁగి) అయిన నొంకున్నది. వ్రతసమయమునసైతము, నిజముగా నంధభూపతియే మనలను బిలువఁబంపిన మనరాకకుఁ గారణం బరయుఁడా? కానిమ్ము. ఆయనకు మనకిష్టసుఖములతోఁ బనియేమి? తానుఁ దనసంతానమును హాయిగాఁ గడుపులోనిచల్ల కదలకుండ నుండినఁ జాలును! తక్కుంగలవారెట్లు పోయిన నేమి? (ఆలోచన మభినయించి పిమ్మట) అమ్మా! వినుము- నామాటను వినుము. గాంధారీదేవిగారు కేవలము

మృత్తికతోఁగదా నైరావతమును నిర్మించి వ్రతసమాప్తిం జేసి
నది? ఆవ్రతమునకేకదా మిమ్ములను పిలువక పరిభవించినది!
కానిమ్ము.

ఉ. పోరున రుద్రచండాదిసురప్రముఖ్యులు సిద్ధులు యక్షసాధ్యులున్
ధీరత వచ్చి నిల్చినను దిట్టతనంబున వారి గెల్చి యా
వీరపురందరాఖ్యుని పవిత్రగజంబును దెచ్చియున్న నే
ధారుణిఁ బాండురాజునకుఁ బెద్దయుఁ గూర్చెడు పుత్త్రకుండనే!

గీ. తివిరి యైరావతంబును దెచ్చి వ్రతము
తల్లి! నాచేత మీచేత నుల్లములరఁ
జేయఁబూనింపకున్న నేఁ జితిని బేర్చి
యగ్గి ప్రాణముల్ పాసెదఁ బ్రతిన వినుము!

కుంతి—చాలుఁజాలు నూఱకొనుము. తండ్రీ! స్వపరబలంబుల నెఱుం
గకయే దారుణంబులగు ప్రతిజ్ఞలం జేయఁబూనకుము.

అర్జు—అమ్మా! గాంధారీదేవి నూఱ్వురు పుత్త్రులను భీష్మద్రోణకృ
పాశ్వత్థామాదిమహావీరులను గలిగియుండియు, మహేంద్రునై
రావతమును సాపాదింపలేక మృత్తికచేతఁ దత్ప్రతిమను జేసి
యర్చించినది నెవ్వరు చేయశక్యులేక. యథార్థముగ నా
దిగ్గజమునే పూజించి కామ్యసిద్ధిం బడయవచ్చును. పాండు
రాజునకుఁ బుత్త్రుఁడను- ధర్మస్వరూపుండగు యుధిష్ఠిరునకుఁ
దమ్ముఁడను నగునేను రిక్తప్రతిజ్ఞలం జేయువాఁడనని వెఱవంద
బోకుము. ఒక్కయైరావతముమాత్రమే కాదు. వినుము—

సీ. భూసురకోటికి భూరిదక్షిణ లిచ్చి
తృప్తిపెట్టుటకయి దేవసురభి
సలలితనృత్యంబు సలిపి మోదముఁ గూర్ప
రంభాప్సరోంగనా ప్రముఖగణము

ఉత్సవానంతర మూరేఁగుటకుఁగాను
జవమునఁ దనరు నుచ్చైశ్శ్రవంబు
చక్కనివాసనల్ చల్లి తోఁప మొసంగఁ
బారిజాతాహ్వయపాదపంబు

గీ. గరుడగంధర్వకిన్నరగణము లడ్డు
నిలిచి వారించినను మదిఁ గలఁగఁబోక
తివిరి కొనివత్తు నానుడి ధ్రువము తల్లి!
చింత విడనాడుమిఁక నీవు స్వాంతమునను.

కుంతి—(తనలో) ఈతఁ డంతకుఁ దగినవాఁడే! (ప్రకా.) నాయనా! నీవు మీయన్నయగు ధర్మనందనునికడకుఁ బోయి యీవృత్తాంతమెల్ల వినిపింపుము- పొమ్ము.

అర్జు—చిత్తము. (నిష్క్రమించును.)

కుంతి— ఈయర్జునుఁడు మహేంద్రునికిఁగదా జన్మించినాఁడు! తనకొమరుండు కోరుచున్నాఁడని వీనికోర్కెఁ గాదనక, ముద్దుఁ జెల్లించి యాపురందరుఁడు సహాయ మొనరించును. ఇఁక నేను నిశ్చింతతో నుండవచ్చును. ధనహీన నయితిఁగదా యన్నవిచారము హృదయమును బాధించుచున్నను. అకుంఠితభుజబలోపేతులగు నీసూనులు నాకు మనశ్శాంతిం గూర్చుచునేయున్నారు.

(నిష్క్రమించును.)

తెర వ్రాలును.

రెండవ రంగము—మందిరము.

[ప్రవేశము:—ధర్మజ భీమ నకుల సహదేవులు.]

ధర్మ—(విచార మభినయించుచు) తమ్ములారా!

చ. కడచని యెన్నఁడైన ననేకకష్టము లన్నియుఁ; దృప్తి తీరఁగాఁ
గుడుచుచు నిద్రఁబోవుటకుఁ గోరుకుచు జాగును గల్గు నేఁడు; గా
ష్టుఁడు యల కౌరవుఁడు పగఁ గొ జూపును ఫేమును జూప నెన్ని యో
యుడుములఁ గల్గఁజేయఁడె? తదీప్సితముల్ నెఱవేఱు గాంభసా!

భీము—ధర్మస్వరూపా! ధర్మనందనా! త్వదీయకనుకాని శేషుండే మా నృపులకు రక్షాకవచమై విలసిల్లుచుండఁగా నాధార్తరాష్ట్రులు న్నేమిచేయఁగలరు?

ధర్మ—ఆకటా! సోదరా! వృకోదరా! ఆదినుండియు నిదుర్యోధనాది యాకౌరవాధములు కష్టలో నిప్పులు పోసికొనుచున్నారు గదా! ఎట్టినష్టజన్మనక్షత్రమున జన్మించితిమో కాని, పుట్టినదాది మన కిక్కట్టులు తప్పుటలేదు. ప్రథమమునఁ దండ్రి చేనికొంటితి వాటిల్లినది. మాతృదేవతయొక్క సాహాయ్యమువలన, ఘోరా రణ్యమునుండి పెదతండ్రిగారిం జేరి పెరిఁగి పెద్దవారమై సకల విద్యల నభ్యసించితిమి. కాని యేమిలాభము చేకూరినది? ఆదు ర్యోధనుఁడు మనలను శత్రుసమానులుగ భావించినాఁడు భీముఁడు తనకంటె బలుండని వాని సంహరించుటకు అనేక ప్రయత్నము లాచరించినాఁడు క్రూరభుజంగముల చేతఁ గఱ పించినాఁడు. ప్రజ్వలితాగ్నిజ్వాలలఁ బడఁద్రోయించినాఁడు. కుడుచునోగిరంబులో విషముం గల్పించినాఁడు. సముద్రజలం బులం ద్రోయించినాఁడు. ఇంతకు దైవము దోడ్పడినాఁడు. దైవ

సాహాయ్యమే లేకున్న మన మీవిధముగాఁ బ్రాణములతో నుండఁగలమా? మనల నా కౌరవు లీపాటికి మట్టుమాయము సేయకుందురా?

సహ — అగ్రజా! "అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభ" మ్మను వచనము ననుసరించి తుదకు వనజాసనాదులునైతము దమకర్మల కనురూపము లగుఫలములఁ బొందక తప్పదుకదా! మనము పూర్వము సేసిన పాపపుణ్యముల ననుసరించి యీజన్మమున శుభాశుభములఁ బొందుదుముకదా! ఇఁక వేఱుగా నావిషయమై యాగయు ఖేదములుగాఁ గొందల మందనేల? కష్టము లెప్పు డనుభవింపవలయునో - సుఖము లెప్పు డనుభవింపవలయునో మన యిష్టము కాదుగదా! సర్వమునకు దైవసంకల్పమే కారణము మాలో నెవ్వరి యెత్తుగాని దైవకృప తప్పునా. ఏల చింతింతురా? ఆనందనందనుండు సాక్షాత్తు శ్రీమన్నారాయణుండు గదా! ఆతఁడె మనకుఁ జేదోడువాదోడయి మనలను రక్షింపుటకు బద్ధకంకణుండై మన వైరుల ప్రయత్నములను భిన్నమొనరించుచున్నాఁడు. అట్టిచో మీకీవిచార మేల?

ధర్మ — వత్సా! సహదేవా! నీవు బుద్ధిమంతుఁడవు - నీపలుకు లన్నియు నొప్పును. కాని యెల్లప్పుడు నిదే రీతిని మనకు ముప్పుఁగూర్పవలయునన్న యా కౌరవులకుతంత్రములు విఘ్నమొందవలయును గదా! లేకున్నఁ దప్పక తెప్పరము మనలం గప్పుఁగదా!

భీము — (కోపముతో) అగ్రజా! ఆధార్తరాష్ట్రులే పరాక్రమవంతులు - బాహుబలాఢ్యులు - ధైర్యస్థైర్యశౌర్యసంకలితులు — ఇఁక మీ తమ్ములు గాజులు తొడిగించుకొన్న యాఁడువారని మీయభిప్రాయమా? మీ శాంతవచనములే ప్రజ్వలించిన నాక్రోధాగ్నిం

జల్లార్పకున్న నీవటి కామదుర్మదాంధులు యమలోకంబునఁ గ్రొత్తకాఁపులై యుండరా? దేవా!

గీ. అన్నయాజ్ఞను దాఁటుట కే కలవిగాక
బలముఁ గలిగియు భీమార్జునకులు పరోప
కార్యములనెల్ల సైఁచిరి; కాకయున్న
వారిఁ గన్నెత్తిచూచుట కే కేరి కగును?

ఇం దాత్మస్తుతియున్నదని తలంపకుఁడు. గదను జేతఁబూని ముల్లోకంబులఁ దల్లడిల్లఁజేయు దండిబలుండనగు నేను, దుర్యోధనుని నిర్జింపలేనా?

ధర్మ—సోదరా! భీమసేనా! నీవు దుర్యోధనుఁ డొక్కరుండయిన వాని నెట్లో జయింతువనుము. కాని చతురంగబలముతోఁగూడిన సేన లేమయినవి? మాటలుచెప్పినంతమాత్రమునఁ గార్యములు కొనసాఁగునా? నీవు కష్టములు దుర్భరములగుట నీరీతిని సాహసోక్తు లాడుచున్నావు. కాని యక్షౌహిణీలకొలంది సైన్యములతోఁగూడి రారాజై యతిరథమహారథులను దనయండ నుంచుకొన్న సుయోధనుని దేటిపాటిఁజూచుటకయిన మనకు సాధ్యమా?

నకు—అన్నయ్యా! ధర్మనందనా! మీ రెల్లపుడు నిదేరీతిని బలుకుచుందురు. మాయుత్సాహము నడిగించుటమాత్రమేకాక, పిఱికిమందునుగూడఁ బోయుచున్నారు.

ధర్మ—తమ్ములారా! మనయర్జును డెక్కడ?

సహ—అగ్రజా! తల్లిగారిని సందర్శింప వెడలిరి. (పరికించి) వారుగో! మాటలోనికే వచ్చుచున్నారు.

[అపు డర్జునుఁడు ప్రవేశము.]

అర్జు—అగ్రజా! ధర్మనందనా! నమస్కారము.

ధర్మ—సోదరుఁడా! నీమనోభీష్ట మీడేఱుఁగాక! పూజ్యురాలగు తల్లి గారిని దర్శింప నేఁగితివని యిప్పుడే వినియుంటిని. విశేషము లేమి?

అర్జు—అగ్రజా! విశేషము లధికముగనే యున్నవి. మనపెదతల్లిగారగు గాంధారీదేవి యీమధ్య నైరావతవ్రత మాచరించిరికాదా?

ధర్మ—అగు నగును.

అర్జు—ఆవ్రతమునకుఁ దమకును మనలకును, ఆహ్వానము లంపక యీను పరాభవించిరని తల్లిగారు తలంచి మిక్కిలి పొక్కుచున్నారు

ధర్మ—అక్కటా! అస్వల్పవిషయమునకై యామె హృదయమున విచారింపవలయునా?

అర్జు—విచారించుటమాత్రమే కాదు—"నాకీబ్రతు కేమిటికి? నాకు ప్రశాంతి కలిగించి నన్ను రక్షించువా రెవ్వ" రని పలువిధములఁ దమజీవితమును గూర్చి నే నాలకించితిని.

ధర్మ—మనలను బిలువకపోవుట పెదతల్లిగారు కావించినదోషమని నేను తలంపను. ఆసుయోధనుఁడే—

భీము—(అర్ధోక్తిలోనే విగ్రహగా) ఆసుయోధనునిదే కావచ్చును; కాని మనము వచ్చితిమో లేదో యని విచారించు బాధ్యత యావృద్ధ దంపతులమీఁద లేదా?

అర్జు—అగ్రజా! లేకపోవుటయేమి? లోలోన వారు తమకొమరులచేష్టలను మెచ్చుకొనుచుండనోపుదు. లేకున్న నాదుర్మార్గు లంతగాఁ బెచ్చుపెరుఁగుదురా?

ధర్మ—పిమ్మట?

అర్జు—పిమ్మట నేను మాతృదేవతయొక్క దుఃఖమును సహింపలేకపోయితిని. "అమ్మా! అధృతరాష్ట్రపత్ని కేవలము మృత్తికతో మాత్ర మైరావతప్రతిమను జేసి పూజించినది. నీ వట్లు చేయ

నక్కఱలేదు. ఆమహేంద్రుని యైరావతమునే తెచ్చి నీమ్రోలఁ
బెట్టెదను." అని చెప్పుచు నీక్రిందివిధమునఁ బ్రతినంబట్టెను.

"ఉ. పోరున రుద్రుఁడాదిసురలెముఖ్యులు సిద్ధులు యక్షసాధ్యులున్
ధీరత వచ్చి నిల్చినను నిర్భీతతనంబున నాకి గెల్చి యా
వీరపురందరాహ్వయు పవిత్రగజాంబును దేకయున్న నే
ధారుణిఁ బాండురాజునకు నగ్రయుఁ గూర్మిపుత్రుఁడనే?

గీ. తెవిరి యైరావతంబును దెచ్చి ప్రతము
దల్లిగారైన మీచేత నుల్ల మలరఁ
జేయఁ బూనింపకున్న నేఁ జతిని చేచ్చి
గ్రుగ్గి ప్రాణముల్ పాసెదఁ బ్రతిన వినుమ!"

ధర్మ—(భయవిస్మయములతో) ఆఁ! ఇదియేమి? అర్జునా! స్వపరబ
లవిచారంబు సేయవలదా? ప్రతినం బట్టఁగనే సంతోషమా?
అద్దాని నెఱవేర్చుకొనవలదా? అయ్యో! తొందరపడి యెంత
పనిచేసితివి? ఎట్టిశపథము బూనితివి?

సకు—(తనలో) ధార్తరాష్ట్రులధాటికే వెఱచుచున్న యగ్రజుం డిం
ద్రుని నెదిరింప సాహసించునా?

భీము—ఉట్టి కెగురుటకే శక్తిలేనప్పుడు స్వర్గమున కెగురుట యెట్లు?
మానహీనులై మానవాధములై యగచాట్ల మనల నలయించు
చున్న యాదుర్యోధనునితో శికద్యూమునకే యున్నగా రంగీకరిం
పక మిన్నకున్నారుగదా! పురందరునంతటివానితో దిగ్గజంబు
కొఱకుఁ బోరొనరింప ననుమతింతురా?

ధర్మ—అనుజా! ధనంజయా! ఎంతసాహస మొనరించితివి?

సీ. బ్రహ్మమానతిఁ బూని పదునాల్గులోకాలు
పాలించుచుండెడు ప్రభువరుండు
పాలుపాఱ ముప్పదిమూఁడుకోట్లసురల

జోహారులం గొను జోదుదిట్ట
వజ్రాయుధముఁ బూని పరమసుర్వారుతా
దనుజులఁ జంపిన దండిమగఁడు
కోపంబు దీపింపఁ గొండతెక్కలఁ గొట్టి
ప్రఖ్యాతిఁ గాంచిన మహితబలుఁడు

గీ. నయిన యింద్రుండు తా నెప్పు డతిముదమున
నెక్కి విహరించు మదమువేదు నిభము నొసఁగి
భవ్యభవదీయశపథంబు భంగ మొంద
కుండఁ జేయునె? సమరమే యొప్పుఁగాని!

ఆమహాత్ముఁడు సామాన్యమానవుఁడా సంగరరంగమున నిర్జించుటకు?

భీము—ధర్మనందనా! దేవేంద్రుఁడు మహాబలుఁడే యగుఁగాక! పెక్కురక్కసుల నుక్కడంచినదిట్టయే యగుఁగాక! కాని యస్తుఁడుండు వానికి భీతిల్లి వారిపరాక్రమంబునకు వెనుకంజవేసి తాఁజేసినప్రతినకు భంగము ఘటిల్లఁజేయఁగూడదు.

గీ. స్వబలపరబలముల బుద్ధిఁ బడయకుండ
శపథ మూనుట దోషమ్ము; శపథమూని
కష్టముల కెద భీతిల్లి కాతరమున
వాని నెఱవేర్పకుండుట పాతకంబు!

మఱియొకవిశేషము: మాతృదేవతకంటె వేఱొండు దైవము మన కీయుగమున లేదనుట నిక్కువము.

ఉ. ఆపద లెన్నియూడినను న్యాయము, మాతృవిచారలేశమున్
బాపి, తదీప్సితంబులను బాయక తీర్చుట పుత్త్రకోటికిన్;
కోపముఁ బూని దిగ్గజముఁ గోరఁగ నేల మహేంద్రుఁ దొల్తనే?
ఏఁపగు శాంతసద్గతిని యుద్ధగతిం దగ వేఁడు టొప్పదే?

సహ—ధర్మజా! అన్నగారు పవనసుతుఁడు వచించినది లెస్స యదినే
మన మాశత్రువులతో సంయుగమునకు సంసిద్ధము కానేల?
వినయపూర్వకముగ నైరావతను నొకపరి పంపుఁడని ప్రార్థింప
రాదా?

ధర్మ—తమ్ముఁడా! సహదేవా! మనము ప్రార్థించినంతనే యాల
కించి, చేతులంగట్టుకొని మనకిచ్చు నేటి నేస్తులు నాయి
ప్రాఁడు మనసౌఖ్యము కోరు నున్నవాఁడా? లేక సామంతుఁడా?
మన ధైర్యశౌర్యము లెఱుంగనివాఁడా?

అర్జు—అగ్రజా! మీకీసందేహము వలదు నామనవి వినుఁడు.

చ. వినయపురస్సరంబుగను వేఁడిన మంపునె లెస్స సుయోధనుం డ
యనఘుఁడు స్నేహభావమున నాత్మనిజంబుగ నుండఁడేని నే
ననితరలభ్యశౌర్యమున నాజి నెదుర్చెద వీరావళిన్;
మనమున సందియంబుడిగి మాత్మహితార్థము సేయఁబూనుఁడీ!

భీము—తమ్ముఁడా! ధనంజయా! నీవచనములు యుక్తములు. నిప్పుచె
ప్పినచో నప్పుడె జేయు సాహస్రుడు అతఁడు మహోగ్రుఁడై గర్వాంధ
కారనిమగ్నమానసుఁడై మనపైఁ గయ్యమునకుఁ గాలుదు
వ్వేనేని—

మ. గద చేతం గొని శౌర్యదీప్తి నలనాకంబెల్ల నుగ్గాడెదన్
మదముం దూల్చి పుహూహులుతూరు మన సోదర్యాంఛాఫలం బీయఁగాఁ
గదియం జేసెద నన్నగారి; వని నేఁ గౌతూహలం బొప్పఁగా
విదితోత్సాహముతోడ నిల్చెదను ప్రావీణ్యంబు దీపింపఁగన్.

అర్జు—(భీము నుద్దేశించి) అన్నయ్యా! మీ కాశ్రమ మందనక్కఱ
లేదు. ఏలనంటిరా, నేనొక్కరుండను జాలనా?

చ. హరిహరబ్రహ్మలే కరము నాకృతిఁ జూపుచు వచ్చి నిల్చి యీ
సురవిభుఁ గావ వేఁడినను సుంతయు మానను గోర్కెఁ దీర్తు నే

నెఱుఁగుదు వానిశౌర్యమును నిద్ధబలంబును; భీతిఁ జెందఁగాఁ
బరుషము లాడనేల నిఁక ? బాణమె దిగ్గజరాజిఁ దెచ్చెడిన్.

ధర్మ—(తనలో) పిరందఱు నర్జునుని బురికొల్పుచున్నారు. నేనొక్కరుండను మాత్రము కాదననేల? (ప్రకా) సోదరులారా! మీయభిప్రాయ మేమి? వచింపుఁడు. కర్తవ్యమునకుఁ గడంగవలయును.

భీమ—అగ్రజా! కష్టము లెన్నిసమకూడినను, ముల్లోకములతో యుద్ధము సంభవించినను తల్లిగారికోరిక నెఱవేర్చుటయే యుక్తము.

నకు—సందేహ మింకేలకు? సంక్రందనుండు సామవచనములతోఁ జిక్కఁబడకున్న సంయుగమునకుఁ దలకొనియైన దిగ్దంతావళముం దేవలయును.

సహ—బుద్ధికిఁ దోఁచినరీతిని తొందరపడరాదుగదా! మన యాశ్రితు లనేకులు గలరు. వారిలో నొకనిని రావించి యావేల్పుఱేనికి "మాతల్లిగారైరావతవ్రతము సేయుచున్నారు. మాయందు దయయుంచి, మాప్రార్థనం బాలకించి మీదిగ్గజము నొకపరి పంపి యీపుణ్యకార్యమునకు మీరు తోడ్పడవలయు నని సందేశమూలమునఁ దెలియఁజేయుఁడు. అతఁడు మనప్రార్థనను నిరాకరించినప్పుడు రణము తప్పదుకదా! చిన్నన్నగారు ఘోరమగు ప్రతిన నొనరించిరి గదా! తత్పాలనంబునకై ముల్లోకము లడ్డువచ్చిన నెదిరింపక తప్పదుకదా!

ధర్మ—వత్సలారా! మాతృశాంతి నీడేర్చుటకంటె నవశ్యకర్తవ్యము వేఱొండు లేదుకదా! కానిండు. పూజ్యురాలగు తల్లిగారీవ్రతముం జేయుట నాకుమాత్ర మయిష్టమా? నేనుమాత్రము

కాదందువా ? (కొంచెమాగి) అయిన నిత్య దేవ్వనిద్వారా సందేశము బుత్తెంతము ?

భీము—అనుదినము మనకార్యములనెల్లఁ జక్కఁబెట్టుచు మనశ్రేయస్కై ప్రాఁకులాడుచుఁ దండ్రిగారికాలమునుండియు సచివోత్తముఁడై యున్న సుధర్మని బంపుఁడు.

అర్జు—అగును. అతఁడీకార్యమున కెంతయు నర్హుఁడు.

నకు—ఆలస్య మెందులకు ? వానిం బిలిపింపుఁడు.

సహా—అతఁడు సర్వవిధముల సమర్థుఁడు

ధర్మ—(ప్రక్కకుఁ దిరిగి) ఎవఁడురా అక్కడ ?

[సేవకుఁడు ప్రవేశము.]

సేవ—జయము- జయము- మహారాజుగారికి !

ధర్మ—సేవకా ! నీ వేగి సుధర్మ నింకఁ బ్రవేశపెట్టుము

సేవ—చిత్తము- (నమస్కరించి వెడలిపోవును.)

[అపుడు సుధర్ముఁడు ప్రవేశము.]

ధర్మ—సచివోత్తమా ! రండు- ఈయాసన మలంకరింపుఁడు.

సుధ—యుధిష్ఠిరమహారాజా! నన్నుఁ బిలిపించుటకుఁ గలకారణ మేమి?

ధర్మ—ఆర్యా ! మీావలన మా కొకకార్యము కావలసియున్నది

సుధ—అద్దానిం దెలియఁజేయుఁడు- తలతోఁ జేసెదను.

ధర్మ—మాతల్లిగారు- ఐరావతవ్రతమును జేయఁబూనినారు.

సుధ—ఈమధ్య మీాపెదతల్లిగా రొనరించిరి—అట్టివ్రతమా ?

ధర్మ—అగును- కాని యామె మృత్తికతో నైరావతవ్రతప్రతిమను నిర్మించెను. మాతల్లిగారికి మహేంద్రుఁడు వాహ్యాళివెడలు దిగ్గజరాజమునే కొనితెచ్చుటకు మాక్రీడి ప్రతిజ్ఞపట్టినాఁడు.

సుధ—అతఁ డందులకు సమర్థుఁడే ! అయిన నిప్పుడు నే నేమిచేయవలయును ?

ధర్మ—సచివాగ్రణీ! మీ రిప్పుడు మహేంద్రలోకమున కేగి పురందరునికి సందేశముం గొనిపోవలయును.

సుధ—అట్టులనే చేసెదను- అద్దానిని దెలియఁ జెప్పుఁడు.

ధర్మ—అఁహా! ఆశచీధవుని సమీపించి—

సీ. పదునాల్గులోకాలఁ బాలించు ఘనుఁడైన
వానికిఁ జేతుఁ బ్రణామ మనుము;
వినయాన్వితుండనై వేడ్కఁ జేతులు మోడ్చి
పంపుసందేశ మాకలింపు మనుము;
శతయాగములు సేసి సర్వగీర్వాణుల
నేలుచుండిన వాని నెఱుఁగు దనుము;
మాతృదేవత ప్రీతి వ్రత మాచరింపంగ
వేఁడె దిగ్గజముచు వేఁడి తనుము;
గీ. తాను లోకోపకారముల్ దక్క సేయఁగఁ
జేయుఘనుఁ డౌట మాకిప్డు సాయ మొందు
సేయఁ జెల్లును- కయ్యంబు సేయఁదగదు,
వ్రతము సేయించుభారంబు వాని దనుము.

భీమ—అయ్యా! పవనాత్మజుండగు భీమసేనుఁ డిట్లు చెప్పెనని చెప్పుము.

చ. యమసుతుఁ డిట్లు వేఁడి వినయంబును జూపుట శక్తి లేకగా
దమరవిభుండ వైనను నాజిని గెల్వఁగలేక గాదు; నీ
యమలసుమైత్రిభావమును అతఁడు కోరినయందు కీవు నే
స్తము గుమరంగఁ దల్లికగు దంతిని బంపుము; కొట్టి తీఱఁగన్.
ఆ. వె. మానుజననివాంఛ గాదని గర్వివై
వినయబుద్ధి వేఁడు ఘనుల మమ్ముఁ

దృగ్గాముపోల్కిఁ జూడఁ వెఱుఁగుపు సమరాన—
నిశ్చయంబు సుమ్ము నిర్జరేశ!

అర్జు - నావచనములుగా నిట్లు నుడువుఁడు. "పోరు నష్టము - పొందు లాభము" - అనుసామెత మీఱెఱుంగనిది కాదు. నిర్జరాధీశుల రగు మీరును మేమును క్షీరోదకన్యాయంబునఁ గలిసిమెలసి వర్తించుట యుభయపక్షములకు శ్రేయస్కరంబై యగును. మాతోడివిరోధము మీకుఁ దగదు. మాతల్లిగారగు కుంతీదేవి గారు తమయైరావతమును గోరుచున్నారు. వ్రతము ముగిసిన నాటనే దానిని మీకొసఁగనుఁ బంపఁగలవారము. కనుక మాప్రార్థన మాలకింపుఁడు.

చ. నరుఁడని నన్నుఁ గాదన కనారతము దగ మైత్రిఁ గోరి య
న్ననుపమయుక్తభావమున నాదృతిఁ జూపుచుఁ జూడుమయ్య మా
జననియభీష్టసిద్ధికిటు సాయము సేయఁగదయ్య! కాని కో
పనిమొన నిన్నుఁ దాఁకుటది న్యాయము నాకు వచింపనేటికిన్.

ఆ. సామ్యవచనములకు శాంతమ్ము హర్షింపఁ
గోర్కెఁ దీర్తువేని కుధరవైరి!
యుభయకులములకును నొదవును శుభములు
గాకయున్న ననికిఁ గాలుద్రొవ్వ!

నకు—సుధర్మా! మా యన్నగారు మున్ముందు చెప్పనే చెప్పిరి. గ్రహరాజు ననుసరించియుండు గ్రహములవలె మేము వారిని సర్వవిధముల ననుసరింతుము కదా! అట్టులయ్యు నకులుని మాటలుగా నిట్లు విన్నవింపుఁడు—

చ. క్రతువులు చేసి తీవు గద! ఖ్యాతిని నాకము నేలుచుంటి వా
తతగతి యజ్ఞభాగములఁ దద్దయుఁ బ్రీతిని గొంచుచుంటి వీ

వ్రతమును జేయు సాయకడి నీ భాగ్యము సంనుము; నిర్జరేశ్వరా!
యతులితశాంతిభావమును నాయ్యఁడు ధర్మజుఁ డిచ్చఁజేసెడిన్.

మాఱుసత్యము లోకత్రయస్మృతములకు సమానము. మాకోరి
కను నిరాకరించి మాజననిగారివ్రతమునకుఁ దోడ్పడవేని నీవా
నరించిన శతయజ్ఞంబులఫలము నీకుఁ దక్కదు.

ఆ. ఆర్యజనుఁ డటంచు నందఱుచేతను
ఖ్యాతిఁ గాంచు టిపుడు నిష్ఫలము;
ఖలుఁ డటంచుఁ బిలువఁ గల్మషమును జూపి
చెడ్డపేరుఁ గాంచు టెంతసేపు?

కనుక మాప్రార్థనమును నిరాకరించి మాతోడి విరోధమునకుఁ
గడంగకుము.

సుధ—అయ్యా! సహదేవా! నీ వేమిచెప్పెదవు? వయసుచేతఁ బిన్న
వాఁడవయ్యు, బుద్ధికిఁ బెద్దవాఁడవు గదా!

సహ—ఆర్యా! నేనుచెప్పుట కధిక మేమున్నది? అటులయ్యు మీర
డిగితిరిగాన నీరీతిని శచీవల్లభుని కెఱిఁగింపుఁడు.

చ. గురుఁడు వచించుధర్మములఁ గోరి కుతూహల మొప్ప వింను నీ
నరుఁడు ధనంజయుండు తగఁ బంచినవిన్నప మాలకించి స
త్వరమున దంతిఁ బంపి తగ ధర్మము సేయఁగఁ బూనుమయ్యా! కా
వరమునఁ ద్రోసిపుచ్చు టది భావ్యమె నీకు? శచీమనోహరా!

ఆ. వె. అర్జునుండు నీకు నన్యుఁడే? తలఁపంగ
వానిముద్దుఁ దీర్పఁ బాడి కాదె?
అవతరించె నీదుకేనంశమ్మునను కదా!
పోరు కూర్పఁబోకు; పుణ్య మొదవు!

సుధ—ఉత్తమగుణసంపన్నులారా! ఇఁక మీసందేహములు ముగిసి
నవా? నేను వెడలవచ్చునా?

ధర్మ—ఆర్యా! ముగిసినవి. (అర్జును నుద్దేశించి) క్రీడీ! నీ వీమహాత్ముని తోఁగూడఁ బోయి శ్రీకృష్ణభగవానునకు సర్వము నివేదించి యొక స్యందనముం గోరి యుద్ధానిసహాయముచేత నీతని స్వర్గలోకమున కంపుము. (సుధర్ము నుద్దేశించి) ఆ. ఘూ! సాహాయ్యమునకాత వఱకు నామపచనంబులతో నే కార్యమును సాధించుకొనిరా వలయును. మేము శాస్త్రయుక్తముగ మోక్షి సవినయముగ నే యీసందేశమును బుత్తెంచితిమనుఁడు. కర్తవ్యము తప్పిన మేలు- ఆలమునందు జయాపజయంబులు దైవాధీనములు గదా! ఇఁక మీ రరుగుఁడు.

సుధ—ధర్మజా! నీయనుగ్రహంబున నేఁడు మహేశ్వరుని సందర్శింపఁ బోవుచున్నానుగదా! నాపుణ్య మేమని చెప్పవచ్చును?

అర్జు—ఆర్యా! రండు.

సుధ—మంచిది.

(ఇరువురు నిష్క్రమింతురు.)

ధర్మ—సోదరులారా! ఈసందేశము నాయింద్రుఁ డాలకింపకున్న నాతనితో మనకు యుద్ధము నిశ్చయముగదా! మనదుడుకుఁదనమున కాయదునందనుం డాగ్రహించునేమో?

నకు—అగ్రజా! మీ కాసందేహ మక్కఱలేదు. మీరింకమిక్కిలి సంతోషించుము—ఫలింపఁగలదా? సంక్రందనుండు తానే మేఘవాహనుండననియు, ముల్లోకముల నేలుచుండవలెననియు, యాదవులెల్లరు తనకు వినయవిధేయతలఁ జూపుచు మెలఁగవలయుననియు వానియుద్దేశము. ఉద్దేశమాత్రమే కాదు— ఆదినుండియు గర్వోద్రిక్తచిత్తుఁడై యాదవులయెడ విరోధభావమూని యపకృతు లాచరించుటకే కడంగుచున్నాఁడు.

సహ — ఔగునగును. అదియెల్ల వాస్తవమే! శచీవల్లభునిగర్వము సర్వము నడంచుట కెడంద నావాసుదేవుఁడు కృతనిశ్చయుఁడైయుండెను ఇంతవఱకు సమయమునకొఱకు వేచియున్నాఁడు.

భీమ — ఆయినను మేలేకదా! మనకుఁ జుట్టమున కామహాత్ముఁడు — శ్రీకృష్ణుఁడు సహాయము మొఱఁగి పోఁడు.

ధర్మ — ఆతనిసహాయము మన కెప్పుడును లభించుటలేదా! అదియేలేకున్న నరాధములగు ధార్తరాష్ట్రులు కల్పించుచున్నమాయాసముద్రమునఁ బడి మునిఁగిపోవకయుందుమా? ఇంతకు యదువల్లభుఁడు సామాన్యుఁడా?

ఆ. వె. భూమిభార మడఁపఁ బురుషోత్తముఁడె కదా
వాసుదేవుఁ డిలను బుట్టినాఁడె;
దుష్టశిక్షణంబు శిష్టరక్షణమును
సమరఁజేసి మునుల నాదరించు.

క. గురుఁడు దైవమ్ము హితుఁడు సోదరుఁడు మఱఁది
తల్లియును దండ్రియును దాత భ్రాత నేత
యగుచు మనలను బాలించు నాదిదేవుఁ
డరయఁ గృష్ణుండు; మనమేలు నాసచేసి.

తమ్ములారా! రండు. అతిథిపూజకు వేళ యయినది పోవుదము.

భీమ, నకుల, సహ } చిత్తము. (అందఱు నిష్క్రమింతురు.)

తెర వ్రాలును.

తృతీయాంకము — సంపూర్ణము.

ఓ మ్.

శ్రీ రా మా!

అర్జునప్రతిజ్ఞ

అను

ఐరావతవ్రతము.

చతుర్థాంకము.

మొదటిరంగము—అమరావతీనగరవీధి.

[ప్రవేశము:—సుధర్ముఁడు]

ధ—(నలువంకలఁ గలయఁజూచి తనలో) ఆహా! ఈపురసౌందర్యమును వర్ణించుట కేరికిశక్యము? ఆమహేంద్రుఁడు తనవేఁగన్నులతోఁ దిలకించియుఁ దృప్తినందకుండ నే నీరెండుకన్నులతోఁ జూచి సంతృప్తి చెందఁగలనా?

సీ. అంబరం బంటెను । హర్మ్యంబు లింపౌను
ఫలపుష్పములఁ గ్రాలు । పాదపములు
హృద్యంబులై యొప్పు । నుద్యానవనములు
స్వచ్ఛముగా నుండు । సరసులెల్లఁ
గడువిశాలములైన । నిడుపైన వీధులు
అఖిలవస్తువులున్న । యంగడులును
రమణీయగతి నుండు । రాజితసౌధాళి
సలలితంబులయిన । సైకతములు

గీ. గగనగంగ వర్ణింప నేరికి నలవికాని
యందచందంబులను నొప్పు నమరపురముఁ
గాంచి సంతోషమునుంది నేఁ గంటి జన్మ
సఫలతను నిప్పుడ భళిర ! శ్లాఘ్య మిద్ది !

ఆహాహా ! ఆబదరికావనసౌందర్యము నెవ్వరు పొగడఁగలరు ! (కొంచెముగఁ) ముందు నారాయణుండును నరుండును దపం బాచరించిన తపోవని యదియా ! ఏమీ ! (ముందునకుఁ బోయి) ఆహాహా ! ఆపారిజాతలతా తతులనెత్తావి నాసికం బ్రవేశించి హృదయము నాకర్షించుచున్నదే ! బాపురే ! గంధవహా ! నీ విప్పుడు సార్థకనాముండవుగదా ! (ప్రక్కకుఁ జూచి) అహో ! ఆనదియే కాఁబోలు మందాకిని ! (సాశ్చర్యంబుగ) అదేమిచిత్రమో ! అందుఁ దరంగములు లేవే ! పంకిలము లేదే ! విశేషించి పద్మములు !—పద్మములు !—మేలిమిబంగరుతో నిర్మింపఁబడిన పద్మములు !—అయ్యవి కోటిసూర్యప్రభాభాసితములు గదా ! వానిని నిర్మించిన విధాతయొక్క రచనానైపుణ్యము ప్రశంసనీయముగదా ! ఈ యభ్రగంగయే కాఁబోలును సర్వలోకేశ్వరుండగు శ్రీమన్నారాయణునిపాదముఁ బుట్టినది ! భక్తవశంకరుండును శుభంకరుండును నగుశంకరుని జటాజూటమున నధివసించినది ! ఆహా ! యథార్థ మరసిన లోకములోఁ గాముకులుగానివా రెవ్వరు ? విష్ణుదేవుఁడు తనభార్యను వక్షమున నెక్కించుకొన్నాఁడు- శివుఁడు నెత్తిమీఁదనే కూరుచుండఁబెట్టుకొన్నాఁడు ! ఆశంకరునిచర్యమాత్రము హాస్యాస్పదముగదా !

ఆ. వె. మరుని కంటిమంట గ్రుగ్గించి తే నంచుఁ
గాముకాత్ముండఁ గానటంచుఁ


బలికి భవుఁడు తనదుకభార్యను శిరముపై
నుండఁజేసికొనియె కనూహాసీయ!

కానిమ్ము. ఇప్పుడు నా కాయనవసరప్రసంగ మేల? ఆమహా
త్ముఁడు లోకోద్ధారణార్థమై యెన్నెన్నిమహాత్కార్యము లాచరించి
యుండలేదు! అఁ! ప్రాద్దెక్కుచున్నది. బాలభానునిలేఁతకాం
తులు మందాకినీస్వచ్ఛజలంబులఁ బ్రతిఫలించుచున్నవి. శ్రీకృష్ణ
భగవానునిసహాయమువలన రథం బెక్కి యీయమరపురం
బుం జేరితిని. పార్థుదూతనై యీవజ్రపాణిని సందర్శించి నేను
గొనితెచ్చిన సందేశమును వినిపింపవలసి యున్నది అతఁడు
కొలువుకూటంబున కరుదెంచువేళ యయినది (ప్రక్కకుఁ జూచి)
అదిగో! ఎవ్వఁడోయొకఁడు మహేంద్రసభకుఁ గాఁబోలు పోవు
చున్నాఁడు- నేనుగూడ వాని ననుసరించెదఁ గాక!

(నిష్క్రమించును.)

తెర వ్రాలును.

రెండవ రంగము—ఇంద్రసభ.



[తెర యెత్తఁగా నింద్రుఁడు, బృహస్పతి, పులస్త్యుఁడు ప్రవేశము.]

బృహ—అమరాధిపా! పాప మీమధ్య నీకు మావలన ధర్మములను
వినుటకు నావకాశమే లేకపోవుచున్నది. దుర్మార్గులగు రక్కసి
ముండకొడుకులు మునులను నానాబాధలను గుందఁజేసి వారి
జన్నంబులను బన్నం బొనరించి, కల్లుకుండలను మాంసపుము
క్కలను వారినోటఁ గ్రుక్కి, వారిగడ్డంబుల నూడఁబెఱికి—
వారికి దుర్భరకష్టములను గలుగఁజేయుచుండఁగా వజ్రాయు

ధముం బూని సమరసన్నాహమే సేయుదువా? వేఱొకవంక మునులొసంగు హవిర్భాగముల నారగించుచు స్వర్గరాజ్యపరిపాలనావిధానమే చక్కఁబెట్టుకొందువా? ఇంకొకమూల నెవ్వైనఁ దీక్షిక చిక్కునా? మఱియాటపాటలం దవిలి యానందించునా యని వేచియుంసు నచ్చరలేమలనే సంతృప్తి పఱతువా?

ఇంద్రు—ఆచార్యోత్తమా! మీరు వచించినతెఱంగున నీమధ్య దుష్టరాక్షసబాధ నానాఁటి కధికమగుచున్నది కదా! రేయుంబవళ్లు విధివిరామములు లేక, ఆయుధపాణినై యాపాందివకోపమోయన నెల్లయెడల నేనే ప్రత్యక్షమై శౌర్యాటోపంబున నాదానవమూఁకం జెండాడుచు నేయుంటిని. కాని—యేమిచిత్రమోకాని, వారిమందుడుకుఁదనముమాత్రము తగ్గుట లేదుకదా!

పుల—ఆర్య! శచీవల్లభా! నావిన్నపం బాలకింపవేమి? నీ వాలసించినచో లాభము లేదు. బదరికాశ్రమంబున మేము తలపెట్టిన యాగమునకుఁ గొఱంత గొరంతయుఁ గలుగకుండ రాక్షసపీడ లేకుండఁ జేయుభారమును నీపై మే మునిచితిమి. అస్మదాదుల నుపలక్షించుట నీకుఁ దగదు. మాబాధలను నివారించుటయే నీకు ధర్మము గదా! నీవు చయ్యన వచ్చి తద్వనాంతర్భాగముల విఘ్నముగల్పించు నుత్సాహముతోఁ గాచుకొనియున్నదైత్యాధముల నుక్కడంపకున్న మే మేమిసేయఁగలము? మాయాగములు సక్రమముగ నెఱవేఱునా? అనీచులు పైఁబడి యూరకుందురా? మహేంద్రా! వారొనరింపలేని దుష్కృతము లేమున్నవి?

సీ. కల్లుకుండలఁ దెచ్చి కయుల్లాసముం జూపి
యొక్కపెట్టునఁ ద్రావి కయుమియఁగలరు

మాంసమ్ము గొనితెచ్చి । పరమపవిత్రాగ్ని
గుండంబునందున । వ్రేల్చఁగలరు
పరిహాస మొనరించి । బిఱుసుగడ్డమ్ములఁ
తెగువతో లాగుచుఁ । ద్రుంపఁగలరు,
కావిచీరలఁ జించి । ఘనసర్పములఁ దెచ్చి
భీతిఁ గొల్పుచుఁ గఱపింపఁగలరు

గీ. అకటకట! దుష్టబుద్ధులౌ । యసురవరులు
సేయఁజాలనియట్టి నీచకృత్యములు గలవె?
వజ్రమును బూని శౌర్యంబు । ప్రతిభ మీఱ
వారి నణఁచుమాడీ మమ్మేలు । వాసవాఖ్య!

ఇంద్రు—మహర్షిచంద్రమా! పులస్త్యమా! మీరేగుఁడు. ఏను తప్పక వచ్చి యారాక్షసులను శిక్షించెదను.

పుల—మంచిది. నీరాకకొఱకు నిరీక్షించుచుందుము.

(నిష్క్రమింతురు.)

బృహ—పురందరా! దుష్టశిక్షణశిష్టరక్షణదీక్షాదక్షుండగు నారాయ-ణుండు సమయానుకూలంబుగ వివిధావతారంబులఁ దాల్చియు వివిధమాయలఁ బన్నియు నాదుష్టులగు పౌలస్త్యనందనులను సంహరించుచున్నను వారిమచ్చరము నానాఁటికిఁ బెచ్చుపెరుఁగుచునేయున్నది.

ఇంద్రు—దేశికా! త్వదీయసూనానుగ్రహముచేత వజ్రాయుధముం బూని యాదానవసమూహమును జెండాడినను వారు మహర్షికోటి కెగ్గొనరించుట మానుట లేదు కదా!

[అపుడు సేవకుఁడు ప్రవేశము.]

సేవ—జయము- జయము- దేవతాసార్వభౌములకు! ప్రభువువారి హాజారముకడ నెవ్వఁడో మానవుఁ డొకఁడు "సుధర్మఁ"

డనువాఁడు పాండవదూతయై నందనందనునిసహాయంబున భూలోకమునుండి వచ్చి, తమదర్శన మభిలషించుచున్నాఁడు.

ఇంద్రు—(ఆశ్చర్యముతో) ఏమేమి? మానవుఁడేమి? కృష్ణసహాయమున నిటకు వచ్చుటేమి? పాండవులకును మాకును రాయబారమేమి? ఆచార్యోత్తమా! ఇది కడుంగడు వింతగానున్నదే?

బృహ—శచీధవా! ఇం దాశ్చర్యమునకుఁ గా నేమున్నది? పాండురాజ నందనులకు నీవలనఁ గాఁదగినకార్య మేదియో యొకటి యుండును. అట్లైన శోకమానవులకు నిటకుఁ జేరఁ జేయఁదలంచి శ్రీకృష్ణు నర్థించి యొకవిమానమును సంపాదించి దానివలన వాతని నిక్కడకుఁ బంపియుండురు! ఆయదునందనునకు వారికిఁ బరమాప్తుఁడు గదా!

ఇంద్రు—సేవకా! నీ వేగి వానిం బ్రవేశపెట్టుము.

సేవ—చిత్తము. (నిష్క్రమించును)

[అపుడు సుధర్ముఁడు ప్రవేశము.]

సుధ—మహేంద్రా! భక్తిపూర్వకప్రణామములు.

ఇంద్రు—ఆయాసనమునఁ గూరుచుండుము.

సుధ—(అట్లొనరించి)

సీ. ముద్రొప్పునలంకున ॥ ముకుళితహస్తులై
సురలు సేవింపంగఁ ॥ బరఁగువాఁడ!
పదునాల్గులోకాలఁ ॥ బాలుబత్తెముఁ బూని
యంచితగతిని బాలించువాఁడ!
వజ్రాయుధముఁ బూని ॥ దానవాధముల దో
ర్గర్వమ్ము సర్వమ్ముఁ ॥ గడపువాఁడ!
నిర్జరాచార్యుండు ॥ నిరతంబు బోధించు
ధర్మంబు లాలించి ॥ తనరువాఁడ!

గీ. అమరనాథుఁడ! క్రీడి తా నే నాప నిటకు
దూతనై వచ్చియున్నాఁడ నే ప్రీతితోడ
నాదుసందేశ మాలించి నా వినుమనిమఁ
గార్యసాఫల్యమును గూర్పఁ గోరెదనయ్య!

ఇంద్రు—నీవు పాండవదూతవని మాసేవకుఁడు చెప్పఁగా వినియుంటిమి. సరియే! నీసందేశ మేదియో వినిపింపుము

సుధ—సహస్రాక్షా! పాండురాజపత్నియు ధర్మభీమార్జునసహదేవులకుఁ దల్లియు నగుకుంతీదేవిగారు నైరావతవ్రత మాచరింప నిశ్చయించిరి. అందులకుఁ దమ యైరావతమును బ్రసాదపూర్వకముగా నొసఁగుమని వారి బిడ్డలు తమయొద్దకు సందేశము బంపించిరి.

ఇంద్రు—(కోపముతో) ఏమేమి? విగతభర్తృకయగు నాకుంతి వ్రతము నాచరింపఁబూనుటయా? అందులకు మాపట్టపుటేనుఁగును బాండవు లడిగించుటగా? కాసిమ్మా- ఆశ్రీకృష్ణుని జూచుకొని గాఁబోలు వారి కింతగర్వము! లేక యర్జునుఁడు తనశస్త్రాస్త్రకౌశల్యముం జూచుకొని మిట్టిపడుచున్నాఁడో? సరియే ఆసందేశ మేదో వినిపింపుము.

సుధ—(యథోక్తముగాఁ బంచపాండవులసందేశపద్యగద్యములను వినిపించును.)

ఇంద్రు—(కోపముతో) ఆచార్యోత్తమా! వింటిరా? మర్త్యమాత్రులగు నాపాండవుల యున్మత్తాలాపములు! అన్నన్నా! గ్రద్దవచ్చి పిల్లను బెదిరించునేగా? త్రిభువనంబులకు నేలికను దాతను త్రాతను నగు నేను— వారికి నాపట్టపుటేనుఁగును బంపవలయునా? లేకున్న యుద్ధమునకు సిద్ధపడవలయునా? బాపురే! జరామృత్యుభయములకుఁ జిక్కిన మానవాధములు నిర్జరాధీశుని బెదరిం

చూఁగా? ఎంతసాహస మెంతసాహసము! వారు పరాక్రమవం
తులు. యదువీరులు నయినంతమాత్రానఁ జతుర్దశపాలకుం
డనగు న న్నెదిరింపఁగలుగుదురా? ఔరా! పాండవులకావర
మెంతగా బలిసినది! "అమరేంద్రుండంతటివాఁడు మనవాంఛి
తము నేఁగిశేఁ బ్రసాదించు" ననుసంకోచము వారికి లేకపోయెనే?
మేమీ నడుగుఁ దప్పక తీసికొందురఁట! మాతోడియుద్ధ మం
తమేటికనగా నున్నదికాఁబోలును! భూమిమీఁద నుండుట కిచ్చ
పోఁగాఁబోలును! ఆశ్రీకృష్ణునియేమగడ లభ్యమయినదికదా
యని యిట్లు గర్వితమనస్కులై మాపట్టపుటేనుఁగుకొఱ
కుఁ బ్రయత్నించుచున్నారు—ఏమీ? కుంతీదేవియొక్కతెనే
యీనాఁ డీవ్రతము సేయుచున్నదా? ఈమెవలె గాంధారి చేయు
లేదా? ఆమహాసాధ్వి సార్వభౌముఁడగు ధృతరాష్ట్రునంతవా
నికి భార్యయయ్యు నూర్వురుపుత్త్రులఁగన్న పతివ్రతామణి
యయ్యు నీమెవలెఁ దిలకుందగనిపనులకు బయలుదేఱినదా?
మృత్తికతో నైరావతవ్రతము నొనరించి యామెయను పూజింపఁగా
నెనకు మాందాఁతావళము కావలెనవచ్చెనదా? ఆమెకంటె నీమె
యేమిమునుకొండ దధికురాలని యింతగా గర్వించుచున్నది?
భర్తను బాసి కన్నబిడ్డలతోఁ బరులపంచను జేరి బ్రతుకుచున్నం
దులకు సిగ్గయినను లేకపోయెనా?

బృహ—(తనలో) ఈతఁడు పాండవులను సామాన్యమానవులుగా
భావించుచుండెనోపు! వారు దేవాంశసంభూతులుగదా!

ఇంద్రు—ఓపాండవదూతా! ఆపాండవులకుఁ గావర మధికమయినది.
లేకున్న మహేంద్రునంతటివానితోఁ గయ్యమునకుఁ గాలుద్రవ్వ
నురా? 'వినాశకాలే విపరీతబుద్ధిః' అనునార్యోక్తి వారియెడల
సార్థకమయ్యెడిని మనుజమాత్రులగు వారికిని దేవతలమగు

మాకును హస్తినకాంతర మున్నదని వారెఱుంగరు కాఁబోలు !
నీవేగి మామాటలుగా వారి కిట్లు చెప్పుము.

సీ. స్వేచ్ఛమైఁ జరియించు సింగంపు గొదమను
గ్రామసింహం బొందు గలవఁగలదె?
భయముఁబుట్టించెడు వ్యాఘ్రరాజము డాసి
పిల్లితో కుతుకానఁ జెనకఁగలదె?
భద్రమదేభమ్ముఁ బలుతెంచి మార్కొన
మూషికం బయ్యది ద్రుంగఁగలదె?
గండభేరుండంబుఁ గదిసి గంతులువేసి
కప్పి గర్వమ్మును దూల్పఁగలదె?

గీ. కొండతెక్కలఁ గూల్చి యుద్దండబలుల
రాక్షసాధములను గను శిక్షచేసి
శౌర్యవిస్ఫూర్తిఁ గ్రాలు నన్ సంగరమునఁ
బార్థుఁ జెదిరింపఁగలఁడె? తా బ్రతుకఁగలఁడె?

చ. ఒకగజ మేల? నాకమునె యుద్ధతి నిచ్చెద మీకు నేను; న
న్నిఁక నని దాఁకరంకు; భువి నింతకుఁ బూర్వము ఖ్యాతియున్న చో
వికలముఁ జెందు నేఁ డది; ప్రవీణతయు న్నశి యుంచుఁ బ్రాణముల్
సకలము పోవు వ్యర్థులయి శౌర్యము జూపఁగ నున్నవారొకో!

చ. అడిగినయంతనే గజము నాదరణంబున నిచ్చువాఁడనే
గడగడలాడి; మీకుఁ బడికాఁపులుకాచెదు సేవకుండనే!
కొడుకుల మంచు నీగతిని గోరినఁ గోరికలెల్లఁ దీర్తునే?
యుడుగుఁడు మీమువాంఛ! యటుగొప్పకయున్న రణంబె సేయుఁడీ!

ఆ. వె ధర్మరాజ! నీవు తమ్ములశౌర్యమ్ము
గాంచి మదిని మెంచుగర్వ మంది

దిగ్గజంబుఁ గోరఁ గె దెల్పితిఁ గావున
స్వర్గ మిత్తు నేను కె సత్వరమున—"

ఓయీ! దూఁత! నీ వరుగవచ్చును—సామవచనంబులకుఁ గాక, శౌర్యమునకైన మే మణుమాత్ర మానవులను లక్షింపమని గట్టిగాఁ జెప్పుము

సుధ—అమరాధిపా! నాకు సెలవా?

ఇంద్రు—ఆఁ మంచిది. త్వరగాఁ బొమ్ము. అమరేంద్రుఁడు యుద్ధసన్నద్ధుఁడై యుండెనని చెప్పుము.

సుధ—చిత్తము. (నిష్క్రమించును)

ఇంద్రు—వచస్పతీ! మంచిదిరా. యీపాండవులయలక్ష్యము! వారిపలుకులు చెవులకు ములుకులవలెనున్నవి. ఇంక మనము కొలువు చాలింపవలయును. వారిసందేశధోరణిం బరికింప యుద్ధమునకు సిద్ధపడుచున్నారనుట విదితము కదా!

బృహ—అవును. అట్లనే యున్నది. ఆపాండవులలో ధర్మరాజు యమునియంశమునను- భీముఁడు పవనునియంశమునను- నకులసహదేవులు అశ్వినిదేవతలయంశచేతను జన్మించినవారగుట సామాన్యులు గారు. తల్లి బదరికాశ్రమంబునఁ దపంబొనరించిన నరనారాయణులలోని నరుఁడే యర్జునుఁడు. వానిజన్మ కీవు ముఖ్యుఁడవు. నీ కాతఁడు కొమరుఁడు. ఒకవేళఁ దెలిసియో, తెలియకయో, మాతృవాక్యము నెఱవేర్చుటకు బద్ధకంకణుఁడౌట నాయకుండు సాహసించి నీతోడియుద్ధమునకు సిద్ధపడినచో, నీవు వానిఁ దయఁజూడవలయును. నేను వేఱుగా నీకుఁ జెప్పవలసినదేమున్నది?

ఇంద్రు—గురువర్యా! పాండవులేవురు దేవాంశల జన్మించుటకుఁ గారణమేమి?

బృహ—భూభార ముడిగించుట భగవంతుని సంకల్పము. తొల్లి రానున్న కౌరవపాండవ మహాసంగ్రామములో వీరివలన నాకార్యము నెఱవేఱవలయును.

ఇంద్ర—రండు- పోవుదము.

(నిష్క్రమింతురు)

తెర వ్రాలును.

మూఁడవరంగము—అమరావతీనగరమున బయలు.

[తెర యెత్తఁగా నింద్రార్జునులు యుద్ధసన్నద్ధులై ప్రవేశము.]

ఇంద్ర—(తనలో) ఈయర్జునుని జన్మప్రకారమును సురగురువు వచించి నది మొదలు నాకు వీనితో యుద్ధము సేయవలయునని లేదు. మీఁదుమిక్కిలి వీనిం జూచిన యెడల జయంతకుమారునిం జూచి నంతప్రేమ గల్గుచున్నది. కానిమ్ము. కానున్న కురుక్షేత్రమహాసంగ్రామములో నీతఁడు మహావీరుల ననేకులను జంపవలసియున్నది. అసంఖ్యాకులగు సైనికులను మార్కొనవలసియున్నది. కనుక వీనిశక్తిని పరీక్షింపవలయును. (ప్రకా.) అర్జునా! ఆహవంబునకు వచ్చి నీవు మాకు నమస్కార మాచరించితి వేల?

అర్జు—ఆర్యా! మీరు పెద్దలుగదా! విశేషించి జనకసమానులు.

ఇంద్ర—పెద్దలమని భక్తిఁ జూపువాఁడవు సమరసన్నాహం బొనరించుకొని యెందులకు వచ్చితివి? ఇదేటిధర్మము? "చంకనున్న శరణార్థి"వలె నున్నాఁడవే?

అర్జు—అమరాధిపా! భక్తివినయములను బ్రకటించుటకును యుద్ధము సేయుటకు సంబంధ మేయున్నది? వ్యసనాంగధర్మము ననుస

రించి శరముం బట్టితిని. మీయాధిక్యత నెఱిఁగి కేలు మోడ్చితిని.

ఇంద్ర—మేము మీకంటె నధికులమని యెఱింగినవాఁడవు యుద్ధమున కేలవచ్చితివి? గెలువఁదలఁచియేనా?

అర్జు—ఆమాట యెవ్వరుచెప్పఁగలరు! మీరు నన్ను గెలువఁజాలుదురా? ఆలమునందు జయాపజయంబులు దైవయత్నములు గదా! పెద్దలు మీరు ఎఱుఁగనివిషయము లేమున్నవి?

ఇంద్రు—పెద్దలనఁగాఁ గూరుచుండి లేచుటకు శక్తిలేని బలహీనులనియు; నాకుచేతఁ ద్వరితముగ జయింపవచ్చుననియుఁ దలంచి వచ్చితివా?

అర్జు—అట్లు నేను భావింపలేను.

ఇంద్రు—మఱెట్లు భావించితివి? మనుష్యమాత్రుఁడగు పాండురాజునకుఁ గొడుకవైనంతమాత్రమున నిలింపవల్లభుఁడనగు నన్ను సంగరరంగమునఁ గన్నెత్తి చూడఁగలవా? అతఁ డేణీరూపమున నేకాంతక్రీడల నొనరించుచున్న మునిదంపతులను గూల్చి శాపోపహతుఁ డాయెను. ఆవిషయము నీ వెఱుంగవా?

అర్జు—(కోపముతో) అమరేంద్రా! మాతండ్రిగారిప్రస్తావన యిపుడేలగలదు? ఆపూజ్యుఁడొక్కఁడే శాపోపహతుఁడాయెనా? నీవుమాత్రము కాలేదా? నీకంటె నాతఁ డొనరించినది దోషము కాదే? గౌతమపత్నియగు నహల్యను గామించి తెలిసి నీవు తప్పొనరించితివి—ఆయనఘుఁడు పొరపాటున శరప్రయోగ మొనరించి యపచార మొనరించినాఁడు— తెలిసియుఁ జేసినదోషివి నీవు— తెలియక చేసిన దోషి యాతఁడు ఆయనకును నీకును సామ్యమా? అతఁడు—

సీ. కుక్కుటాకృతిఁ బూని కొంకక మునియిల్లుఁ
జొచ్చి మోసమ్మును జూపలేదు
పరసతీసాంగత్య వాంఛచే నొడలెల్లఁ
గన్నులై యుండంగఁ గాంచలేదు
దుష్టదానవకోటి దోర్బలంబునఁ వచ్చి
యంతనే యుడవుల కరుగలేదు
మాయాప్రవీణత దైత్యుల నిర్జించి
ప్రతిభ యున్నదటంచుఁ బలుకలేదు

గీ. అయ్య! నిను బోలె ఘనుఁడు మాయయ్య యెన్నఁ
డవకతవకల నొనరింపఁ డాత్మయందుఁ
గల్మషం బెఱుఁగఁడు; కష్టకార్యములను
సలిపియెఱుఁగఁడు; వానిఁ బ్రకోపగ మేల?

ఇంద్రు:—ఏమేమీ? మమ్ములనే పరిహాసింపుచుంటివా? నీబ్రతుకు కొరకు తిన్నగా నున్నదా? మీయన్నదమ్ములస్థితిగతులు హేయములు కావా?

సీ. పొట్టకూటికి లేక కట్టుగుడ్డయు లేక
పరులపంచలఁ జేరు మాట సతము;
శుష్కవేదాంతముల్ సొంపుగాఁ బలుకుట
తప్ప యేమెఱుఁగఁడు ధర్మజుండు;
మాఁకుప్రాప్తులయందుఁ బాముతిండినిమాత్ర
మే కోరు భీముండు హితమునిష
పనిపాటలను మాని బాలిసులై సదా
నకులసహదేవులు నడచుచుండ్రు

గీ. వారిగూర్చినచింతచే మనసునందుఁ
గుందుచుందువు- కోపంబు పందిమోపుదు

కురుకులాధిపు లొనరించు నీ కొంచెపుచేష్ట
లకును దనియుచు నిప్పు డింపుగ నీ రాణ దనరి.

అర్జు—ఆర్యా! అనవసరప్రసంగములతో నేమిలాభము? యుద్ధ మొన రింతునా? ఐరావతము నిత్తువా?

ఇంద్రు—ఐరావతముమాత్రమే కాదు - రంభాసంభోగమే యిత్తునని నాఁడు మీమామకు నే బంపుసందేశ మాలింపలేదా?

అర్జు—రంభాసంభోగము వినుటకేని మాకెందులకు? మేము కేవలము మనుజులము మీరో, దేవతాసార్వభౌములు. విశేషించి యొకటి కాదు—రెండు కాదు—వేయికన్నులు ధరించినారు మిమ్ములనే యామె కాంక్షించును.

ఇంద్రు—డింభకా! నీ వింకను లోకానుభవ మెఱుఁగని మూఢుండవు. యుద్ధమన్న నేమియో నీకుఁ దెలియదు. పుట్టినదాది నేఁటివఱకు దుష్టదానవసైన్యంబువలన నీహస్తములు కాయలుకాచి పోయి నవి. మే మొనరించిన సంగరములకు లెక్కయే లేదు. హస్తమిప్పటికి ప్రవర్తింపకుండును. ఇవల నాఁపు లేనందును మహోద్దండబలు లగు రాక్షసులను శిక్షించుటయందు దక్షతవహించిన యీనా హస్తములు నీయెడ జాలిని జూపుచున్నవి.

అర్జు—(అపహాస్య మొనరించి) ఓహోహో! మహోద్దండబలులగు రాక్షసులనే జయించితిరా?

ఇంద్రు—జయింపలేదా? త్రిలోకైకభయంకరుండగు నముచి దుర్బ లుఁడా? లేక త్రిమూర్తులనయిన లెక్కింపని పరాక్రమశాలి యగు జంభుఁడు సామాన్యుఁడా? గండరగండఁడైన కుండ గీఁడగు పాకాసురుఁడు బలహీనుఁడా? వృత్రాసురుండు వెలి కిరూ? లెక్కకుమాఱిన తక్కుంగల దైత్యు లెందఱు నాచేతఁ జంపఁబడలేదు?

అర్జు—అందఱిని జంపితినని సాహసోక్తులతోఁ గాలముం గడుపనేల?

ఇంద్రు—(కోపముతో) మూఢా! మానవుఁడవు- అధమాధముఁడవు నగు నిన్ను నిగ్రహింపలేకయే, సాహసోక్తులం బల్కుచుంటినని తలంచుచుంటివా? "ఈకుఱ్ఱనితో నేమి! స్వబలపరబలవిచారము లేనిమూర్ఖుఁ డితఁ"డని నేను నిన్నుఁ గనికరముఁ జూపు మన్నించుచుండఁగా కాలుదువ్వుచున్నావు?

ఉ. కొండలఁ బిండిచేసి సురకోటులు మెచ్చఁగ నాజిలో ను
ద్దండపరాక్రమస్ఫురణఁ దద్దయు మాయను జూపుచున్ సదా
గండరగండులై తనరు కర్కశవృత్తులు దైత్యులం
జెండిన శౌర్యవంతుఁ డని సీ! నిను నెవ్వఁడు గెల్వఁజాలనే?

అర్జు—(పరిహాస మొనరించి) చెట్టుపేరుం జెప్పుకొని కాయలమ్ముకొనుట నీకు బాగుగాఁ దెలియును.

చ. పలుకులతోడ నేమిపని? మామకసమ్ముఖమందు నిల్చి ని
విలసితశౌర్యధైర్యముల విస్ఫురణం బొనరింపు మింక; మా
టలకయి భీతిఁ జెంద; నరుఁడన్ జితవైరుఁడ; శక్తిఁ జూపుమా!
కలయికఁ గోరుదేని కరిఁ గౌతుక మొప్పఁగ నిచ్చి వేఁడుమా?

ఇంద్రు—(కోపముతో) అరే! దురాత్మా! మానవాధమా! పరాక్రమహీనా! బాలుఁడవని కనికరించుచున్నందులకు హెచ్చుతగ్గుల నాలోచింపక నోటికివచ్చినట్లు ప్రేలుచున్నావా? కానిమ్ము; నీపని పడంతును.

అర్జు—ఇంద్రా! పసనడంచుటకు నన్నెవ్వనిగా భావించితివి? యుద్ధరంగమున నపజయం బెఱుంగనివిజయుఁడను సుమీ! అలంతి వానిగాఁ జులకనమాటలాడఁ బోకుము.

ఆ. వె. రంభప్రోల నీవు రాణమైఁ గూర్చుండి
సరస మాడఁ జెలువు సురమునందు

నిద్రపోరుఁ బార్థ! నెదిరింపఁ జాలుదే?
సాహసమ్ము మాని చదువు వేగ.

ఇంద్రు—(కోపముతో, ఔరా! నీకున్న శరసంధానవైపుణ్యము నాకు లేదనుకొంటివా? లేక నీవలె శాస్త్రములు నేను చదువలేదను కొంటివా?

అర్జు—చదువకేమి? కామశాస్త్రము—

ఇంద్రు—ఆకామశాస్త్రముల నందఱు చదువఁగలరా?

అర్జు—అబ్బే! యెవ్వరు చదువఁగలరు?

గీ. కామశాస్త్రముల్ పఠియించి గౌతమునికెక్కఁ
గోరుపేరుంపు నడిరేయి కోడివలెను
గూయవలయును; తనువెల్ల వేయికనులు
దాల్పవలయును గాదె? ముదమ్ము చెలఁగ!

ఇంద్రు—(కోపాతిరేకముతో) మూర్ఖా! తగినశిక్షని నీకు బుద్ధిగఱప వలయును—నాగాస్త్రము బుత్తెంచెదను. అయ్యది యగణ్యములగు జిహ్వలను జాఁచుకొని పైఁబడి నీశరీరమెల్లఁ గఱవఁగలదు.

అర్జు—గరుడాస్త్రము నాయొద్ద నున్నది.

ఇంద్రు—మేఘాస్త్రమును బ్రయోగించెదను. జీవములపై నాస విడనాడి హరినామస్మరణం బొనరింపుము

అర్జు—పవనాస్త్రముచేత దానిం దుత్తునియ లొనరింతును.

ఇంద్రు—అయినం గాచుకొమ్ము. ఇదియే బ్రహ్మాస్త్రము. (చేతఁబట్టుకొని) అర్జునా! వినవా? నామాటవిని శరణనవా?

అర్జు—కుధరవైరీ! నిబింకపుఁబల్కులకే పొంకమడంగి దాసోహమ్మందునుకొంటివా?

ఇంద్రు—ఛీ! దురాత్మా! నీ వేమిచేయఁగలవు? నీ కాయువు మూఁడి నది.

చ. విరతము భక్తిశ్రద్ధలఁ బుణ్యనితమనస్కుఁడై హోమ నేమ సం
భరితముదంబుతో మునులఁ బన్నగులం గొలఁచి దైత్యులన్
కరముఁన గెల్చి మించు నరకంఠీర్బలశాలిని యేచి బ్రహ్మమే!

... ...

[అంత నాకస్మికముగఁ దెరలో] "శాంతింపుఁడు శాంతింపుఁడు
తండ్రికొడుకుల యుద్ధమునకిది ప్రారంభమా!

ఇంద్రు (ఆఁగి యాశ్చర్యముతో) ఆవచ్చువారెవ్వరు చెపుమా! (పరి
కించి) ఆహా! కలహాభోజనుండు - నారదుండు

[అపుడు నారదుఁడు ప్రవేశము.]

నారదుఁడు.—

కరుణ ధనంజయనామాహ్వయునిఁ గాచెదఁ గామ్యము లిచ్చి ప్రీతితో!

ఇంద్రు — మహాత్మా! బ్రహ్మమానసపుత్రా! ఇదియేమి నాశకథను
నాగతి ముగించితిరి?

నార— మహేంద్రా! శాంతింపుము. మీలో మీరిట్లు కయ్యమునకుఁ
గడంగుట ధర్మమా? ఈయర్జునుం డెవ్వఁ డని బ్రహ్మాస్త్రప్ర
యోగమున కాయత్తపడితివి? ఈతఁడు నీకుమారుఁడు కాఁడా?

ఇంద్రు— మహర్షిపుంగవా! అనవసరముగా నాహవముం గోరువానికి
బుద్ధి చెప్పరేల?

అర్జు— నారదమునీంద్రా! నావలన నున్న తప్పేమియో మీరే
యోజింపుఁడు. లోకములో సుతులకు మాతృదేవతకంటె వేఱు
దైవము లేదుగదా! తల్లికోరికను దనయులు నెఱవేర్పవల
యును గదా! మాతల్లి కుంతీదేవి యైరావతవ్రత మొనరింపఁ
గోరఁగా మేము ప్రాధేయపూర్వకముగా బూజార్థ మొకపరి

తమదిగ్గజముం బంపుఁడని యీసురాధిపుని మాయన్నదమ్ముల మేష్పరము ప్రార్థించితిమి. ఈతఁడు మా ప్రార్థనమును నిరాకరించినాఁడు. పగతినయిన మాశ్రీకాంతుఁ డీదేవేశ్వరుల నానావిధ మాట చేత వేఁడికోలును నిరాకరించి యీవేల్పుఱేనితో యుద్ధము సేయఁ దలపడితిని.

నార—వత్సా! సాహస కృత్యమున నమరాధిపుని ననుగ్రహము నకేకాని, నిగ్రహమున కీవు పాత్రుఁడవు కావు. (దేవేంద్రు నుద్దేశించి) శచీకాంతా!

గీ. కొమరుఁ డాలము గోరెను; కొమరుఁ జూపి
కోర్కి నీ జేర్పుమీ వేగ కుధరవైరి!

(అర్జును నుద్దేశించి)

జనకుఁడగు నింద్రునిపై నీవు సాహసంబుఁ
బలుప ధర్మమె? ప్రతిమాను పార్థ! నీవి.

ఇంద్రు—దేవా! మీయాజ్ఞ యనుల్లంఘనీయము గదా! (అర్జును నుద్దేశించి) నాయనా! ధనంజయా! నీవుకోరిన వెల్లఁ దప్పక నే నొసఁగుచున్నాను. సమరసన్నాహ ముడుగుము.

అర్జు—(అంజలి మోడ్చి) స్వామీ! అమరాధిపా! మీయనుగ్రహంబు నాఁడి ధన్యుండ నయితిని నా యాశలు నెఱవేఱినవి. మీపుణ్య విశేషంబుఁ మాజనని వ్రత మొనర్పఁగలదు.

చ. జనక! యవజ్ఞ చేసితిని సాహసబుద్ధి నురంబు సేయఁగా
మొనసితి; ప్రల్లదంబుల నపూర్వగతిన్ వచియించినాఁడ; న
న్ననుపమమైన ప్రీతిమెయి నాదృతిఁ జూపుచు నేలు మయ్య! నీ
తనయుఁడ నెందుఁగాదె? ననుఁ ధైర్యసమాన! శచీమనోహరా!

(అని పాదములపైఁ బడును.)

ఇంద్రు—(లేవఁదీయుచు) కుమారా! లెమ్ము. ముందు కానున్నకురుక్షేత్రమహాసంగ్రామములో ననివార్యశౌర్యధౌరేయుం డగు రాధేయుని నీవు జయింపవలసియున్నది. అకుంఠితభుజబలపరాక్రమోపేతులగు భీష్మద్రోణకృపాశ్వత్థామల నెదిరించి పోరవలసియున్నది. కనుక నీశక్తిం బరీక్షింపఁగోరి యీగతిని సంయుగమునకు సంసిద్ధుఁడ నయితిని. అంతియేకాని వేఱు కాదు. నీవన్యథా భావింపవలదు. నీకుఁగల కోర్కెలం జెప్పు మీడేర్తును

అర్జు—తండ్రీ! దేవతాసార్వభౌమా! అనుపమానంబగు త్వదీయకరుణావిశేషంబు మాయెడ నివ్వటిల్లినఁ జాలదా? వేఱుకోరికలేమున్నవి?

ఇంద్రు—ధార్తరాష్ట్రులతోడియుద్ధమున నీవు కర్ణుని జయించునట్లు మాయం బన్నెదను.

అర్జు—(జనాంతికముగ) ఆర్యా! ఆమాట నీకలహభోజనుఁ డాలకించిన నింకేమున్నది?

ఇంద్రు—అగునగును. ఈతఁడు తనజన్మమధ్యమునఁ బొసఁగించినసంధి యిదియొక్కటియే!

అర్జు—జనకా! మాజననిగా నొనరింపనున్న వైరావతవ్రతమునకు మీరు—కామధేనువును, గల్పవృక్షమును, రంభాద్యప్సరసలను, దిగ్గజంబును, ఉచ్చైశ్రవంబును వెంటనిడుకొని తప్పక రావలయును వచ్చి మీబిడ్డలమగు మమ్మానందింపఁజేసి, నిర్విఘ్నంబుగ వ్రతమును సమాప్తిఁ జేయింపవలయును. సుముహూర్తనిర్ణయమైనపిమ్మటఁ దమదర్శనార్థమై నేను మగిడి యరుదెంచెదను.

ఇంద్రు — సంతోషము.

అర్జు—ఇఁక నాకు సెలవొసంగుఁడు. యుద్ధపర్యవసాన మేమగునో యని యట మాయన్న ధర్మనందనుఁడు వేగిరపడుచుండును.

ఇంద్రు—వత్సా! నీ వేగుము. నీకు శుభములు చేకూఱుఁగాక!

అర్జు—చిత్తము. (నిష్క్రమించును)

నార—అమరాధిపా! ఈతఁడు సామాన్యమానవుఁడు కాఁడుసుమా! భూభార ముడుపుట కవతరించిననరుఁడు!

ఇంద్రు—స్వామీ! ఆకుంతీదేవి యిప్పు డైరావతముతో వ్రతము సేయవలయునని కోరుటకుఁ గలకారణ మేమి?

నార—ఏమియులేదు ఈమధ్య గాంధారీదేవి యైరావతవ్రత మొనరించినదికదా! అప్పు డామె మృత్తికతో నైరావతప్రతిమను నిర్మించి పూజించినది. ఆమహోత్సవముం జూచుటకుఁ గుంతీసహితపాండవుల కాహ్వానము లంపుమని యాగాంధారి తనసుతుఁడగు దుర్యోధనునకుఁ జెప్పఁగా నాతఁ "డట్లే" యని పీరలం గొంపవమానినాఁడు. కుంతి, తమ్ముఁ బిలువకపోవుటకు గాంధారికిఁ గలగర్వమే కారణమని యెంచి నిన్నిమోహఁ దమకు జరిగినపరాభవమునుగూర్చి నిలపించినది. అంత నితఁ డామెశోకమును వారించుచు- "పెదతల్లిగారు మృత్తికతో నైరావతమును జేసి పూజించిరి కాని, మీకు నేను యథార్థముగ నైరావతమునే తెచ్చియిచ్చి మీచేత వ్రతముం జేయింతు" నని ఘోరమగు శపథముం బూనినాఁడు.

ఇంద్రు—అదియా సంగతి! రండు- పోవుదము.

నార—మంచిది. (ఇరువురు నిష్క్రమింతురు.)

తెర వ్రాలును.

చతుర్థాంకము—సంపూర్ణము.

ఓమ్.

శ్రీ రామా!

అర్జునప్రతిజ్ఞ

అను

ఐరావతవ్రతము.

పంచమాంకము.

మొదటిరంగము — వారణావతము.

[ప్రవేశము:— ధర్మజ, భీమ నకుల, సహదేవులు.]

ధర్మ— సోదరులారా! ఎంతచెప్పినను వినక, మనయర్జునుం డాయమ
రేంద్రునితో యుద్ధముసేయ నేగినాఁడుకదా!

ఉ. ఆతఁ డనేకయుద్ధముల నాఁటియుఁ దేటియు నున్నవాఁడు; వి
ఖ్యాతబలాఢ్యుఁడై సతము నాతతశక్తిని దానవోన్నతిన్
వీతము సేసినాఁ డనిఁ బ్రవీణతఁ జూపి చెలంగె; తమ్ముఁడా!
నీతిని దప్పనొల్లని పునీతమనస్కుఁడు; మాయ రోయుఁగా!

ఆశచీంద్రుం డేయేమాయలంబన్ని ప్రాయమునఁ బిన్నయగు
విజయుని నలయించెనో? ఇంతకు యుద్ధపర్యవసాన మేమయి
నదో! నాహృదయము ధనంజయుని జూచుటకు మిక్కిలి వేగి
రించుచున్నది.

భీము—అగ్రజా! మీ కింతభయ మెందులకు? సందేహ మెందులకు? మనవిజయుని సామాన్యునిగా భావించుచున్నారా? వానిపరాక్రమము నిర్జరులకుసైతము ప్రశంసనీయము—వానిధైర్య మనంతము- వానిసాహస మనుపమానము.

ఆ. వె. వేయికనులవాని ♦ విక్రమంబును జూపి
యుద్ధభూమి నోంచి ♦ యుద్ధశక్తి
జయము గాంచి యతఁడు ♦ చనుదెంచుఁ జయ్యన
శంక లేల నయ్య? ♦ స్వాంతమందు!

వానికిఁ గలశక్తి మాలో నెవ్వరికిఁగాని లేదనుట నిక్కువము. ఇంద్రుం డక్కరుండే యన నేల? ముప్పదిమూఁడుకోట్లదేవతలు పైఁబడినను జయింపఁగల దిట్ట యర్జునుఁడు! అంతేకాక వానియెడ మాత్సర్యముగాని యెల్లవేళలయందు గర్వాన్వితుఁడగు నాసుయోధనునితో లేని పోనికొండెములు చెప్పుచుండును!

నకు—అగ్రజా! ధర్మనందనా! ఆయింద్రుఁడు మహోద్దండబలుఁడే యగుఁగాక! అనివార్యశౌర్యధుర్యుండే యగుఁగాక! కాని వానిమాటలు మనవిజయునిముందర సాగవు. చేతిలో నాయుధమున్నంతవఱకుఁ, గంఠములోఁ బ్రాణములున్నంతవఱకు, మీయవ్యాజానురాగము తిన్నగాఁ బ్రసరించుచున్నంతవఱకు మీయన్నదమ్ములను దేఱిపాఱఁజూచుట కేరికి సామర్థ్యమున్నది? అదియుఁగాక, అర్జునిపరాక్రమక్రమంబు మీ రెఱుంగరా? మొన్న కురువీరులును మేమును గలిసి చూపించినయస్త్రవిద్యాకౌశల్యమునఁ బ్రథమగణ్యుఁ డర్జునుఁడేకదా! వానిముందర దేవేంద్రు నంతపెద్దగా భావింతురేల? భార్గవశిష్యులగు రాక్షసులఢాక కాఁగలేక యెన్నిమాఱులో శచీవల్లభుఁడు రాజ్యమును

పూజ్యంబులగు నమృతభాండారములను విడిచి యాత్మరతుఁగా
గమె యడవులకుఁ బొఱలేను ?

ధర్మ—సహదేవా ! నీ వేమందువు ? మీదిన్నన్న సహస్రాక్షుని నెది
రించియుండునా :

సహ—అగ్రజా ! అన్నగారు నిలింపవల్లభునితో యుద్ధమునకు సిద్ధపడి
యుండవచ్చును. కాని యాయువుకుఁ గోరయియుండునని
నేను భావింపను— ఏలయందురా ? తండ్రికొడుకులకలహము
జూచి త్రింశత్కోటిదేవతలును దక్కఁగల మునిజనులును
మిన్నకుందురా ? ఆసమయమునఁ గేపుణ్యాత్ముఁడయినఁ జను
దెంచి మీకిది తగదని పలికి యిరువురను వారించియుండఁడా
డదా ? లేక మనవిజయుని శౌర్యాటోపంబునకు వేల్పుపేఁడు
వెనుకంజ వేసియుండఁగూడదా ?

ధర్మ—నే నామాటను విశ్వసింపను.

సహ—అగ్రజా ! ఇదిగో, దక్షిణభుజ మదరుచున్నది. చిన్నన్నగారు
సఫలీకృతమనోరథులై మందస్మితవదనారవిందులై యనతికాల
ములోనే రాఁగలరనుట నిక్కువము. శ్రీమన్నారాయణస్వరూ
పుండును, యదువంశదీపకుండును, సనకసనందనాదిమునిజనవం
దితుండును నగు నందనందనుండు మనయెడఁ బ్రసన్నుఁడై
యుండ మనకుఁ గొఱంతగాని, యపజయముగాని సంభవిం
చునా ?

నకు—(ముందుఁజూచి సంతోషముతో) అగ్రజా ! అగ్రజా ! అదిగో !
విజయుండు విజయలక్ష్మీసమేతుఁడై యిటే వచ్చుచుండెను.
ఆతనినగుమోమే కార్యసాఫల్యముం జెప్పకచెప్పుచున్నది.

ధర్మ—(పరికించి) అగునగును !

గీ. మోముదమ్మిని జక్కఁగా మొలకలెత్తి
నెలయుచుండినహాసంబు విజయుసిద్ధిఁ
జాటుచున్నది; క్రీడి యాకసర్వదేవ.
తాధిపుని గెల్చియుండును; ఆజిలోన!

[అపు డర్జునుఁడు ప్రవేశము]

అర్జు—అగ్రజా! ధర్మనందనా! నమస్కారము.

ధర్మ—ఆయుష్మాన్ భవ!

భీము—తమ్ముఁడా! కార్యసాఫల్యంబు వడసితివా? యుద్ధపర్యవసాన మేమయినది?

అర్జు—అన్నలారా! నేను యుద్ధసన్నద్ధుండనై వచ్చితినని మహేంద్రుం డును, అస్త్రశస్త్రములంబూని యమరావతీపురబాహ్యప్రదే శంబునకు వచ్చినాఁడు.

భీము—యుద్ధము చేయుట కేనాఁబోలు!

అర్జు—వచ్చి నోటికివచ్చినమచ్చున మొదట నుచ్చరించినాఁడు.

భీము—బుద్ధి గఱువలేకపోయితివా?

ధర్మ—సోదరా! భీమసేన! మున్ను దక్కడజరిగినవృత్తాంతమెల్లఁ జెప్ప నిమ్ము.

అర్జు—ఆమాటలకు నేను తగినరీతిని సమాధాన మిచ్చితిని. "మీతండ్రి శాపోపహతుఁడాయె" ననఁగా, "నీకంటె మాతండ్రి ఘనుఁడే. నీవలెఁ జెలికిచేటలం జేయలేదు- వడిరేయి కోడియై కాయ లేదు- పరసతిం గామించి యొడలెల్లఁ గన్నులం దెచ్చుకొనలేదు. నీవుచేసిన ఘనకార్యములకు సిగ్గునందక పుణ్యాత్ముఁడు- దివం గతుఁడు నగు మాతండ్రినామ మేల యుచ్చరింతు" వంటిని.

భీము (సంతోషముతో) సెహబాస్! తమ్ముఁడా! తగినట్లు మందలిం

చితివి ఈ పోటులకంటెc దీవ్రములగు నీమాటల కాతcడు
తనవేయికన్నులనుండియు నీరుం గార్చవలసినదే!

ధర్మ—(నవ్వుచు) అర్జునా! తరువాత నేమి యయినది?

అర్జు—ఆమాటల కాతcడు గినిసి నాయొక్క నాగాస్త్రమున్నదన్నాcడు

భీము — నీయొద్ద గారుడాస్త్ర మున్నదికదా!

అర్జు—ఆమాటలనే చెప్పితిని ఇదేవిధము వాగ్వాద మాతనికంత కధి
కమయినది. అప్పు డాతcడు కోపావేశమున బ్రహ్మాస్త్రమును
దీసి ప్రయోగింప యత్నించినాcడు

ధర్మ — అబ్బా! గ్రంథము చాలవఱకు సాగినది

అర్జు—అప్పుడు నేను నారాయణాస్త్రమును సంధింపcబూనితిని అం
తలో బ్రహ్మమానసపుత్త్రుండగు నారదుcడు వచ్చి "తండ్రికొడుకు
లిట్లు కలహింపరా" దని మమ్ముభయులను వారించినాcడు. వారిం
చుటమాత్రమే కాదు—"ఈ యర్జునుండు కోరిన వెల్ల నిచ్చి
వానితో స్నేహ మొనరింపు" మని నుడివి నాయన నొడంబఱి
చినాcడు.

ధర్మ — (సంతోషముతో) ఆహా! తమ్ముcడా! నీశౌర్యధైర్యసాహస
ములు ప్రశంసాపాత్రములు గదా! కని పెంచి పెద్దవారిం జేసి
నందులకుc దల్లిగారిఋణమును నీవొక్కరుండవే నెఱవేర్చితివి.
(కొంచెమాcగి) అయిన నైరావతము మన కెప్పుడువచ్చును?

అర్జు— అన్నయ్యా! ఒక్కనైరావతముమాత్రమే కాదు నాcడు నే
నొనరించినప్రతిన కనుగుణంబుగా—

సీ. భూసురకోటికి భూరిదక్షిణ లిచ్చి
తృప్తిcబెట్టుటకయి దేవసురభి
సలలితనృత్యంబు సలిపి మోదముc గూర్ప
రంభాప్సరోంగనాప్రముఖగణము

ఉత్సవానంతర మ్మూఁడేఁగుటకుఁ గాదె
జవమునఁ దనకుచ్చైశ్రవంబు
నక్ర దివాంగనల్ చల్లి తోష మొసఁగఁ
పారిజాతాహ్వయ పాదపంబు
క్రతువునాఁటికి వచ్చును శతముఖుండు
ప్రీతిని దెచ్చి మకు సంప్రీతిఁ గూర్చి,
మాతృదేవత కోరిన భద్రకరియుఁ
గనుంగొనంగ సేయు నాతండు మాకు.

భీము — సెబాసా తమ్ముఁడా! ఎన్నో చాపత్రిని గతించుట కేరికి నేఁడు?

ధర్మ — తమ్ములారా! ఇక నాలస్య మేలను? ధౌమ్యులవారిని బిలిపించి వ్రతమునకు శుభముహూర్తమును నిశ్చయింపరాదా?

[అప్పుడు ధౌమ్యుఁడు ప్రవేశము]

ధౌము — రాజా! యుధిష్ఠిరా! మాటలలోనికే — పిలువఁబంపు చక్క ఁగ పెక్కుపనులనే వచ్చితిని

ధర్మ — (సంతోషముతో) ఆచార్యా! నమస్కారము

భీము, అర్జు, నకుల, సహ } మా గురుపాదులకు ప్రణామములు.

ధౌమ్య — బిడ్డలారా! శుభములు మీకు కొదవఁగాక!

ధర్మ — ఆర్యా! కొండొక కార్యార్థమై మీ కడకు నరుగవలయు ననుకొంటిమి. ఇంతలో మీరే వచ్చితిరి. కొంతకాలము క్రిందట మాపెద్దతల్లి గాంధారీదేవి "యైరావతవ్రత" మను పేరఁ బరఁగు నొక వ్రతరాజము నొనరించిరి కదా!

ధౌమ్యు—అగునఁట! మహావైభవముతోఁ జేసిరనియు నద్దానిని వివ
రించిచెప్పుటకుఁ బరమేష్ఠికయిన శక్యము కాదనియుఁ గొందఱు
బ్రాహ్మణులు చెప్పఁగా నాలకించితిని.

భీము—ఆర్యా! మీ రావ్రతమునకుఁ బోవలేదా?

ధౌమ్యు—నాయనా! భీమసేనా! మిమ్ములను బాసి పోవునప్పుడు—
మీరు వెళ్ళినప్పుడు—మీతోడిసాంగత్యము నే నొక్కరుఁడనే య
నటకుఁ బోవుదునా? (కొంచెమాఁగి) ధర్మజా! చెప్పుము.

ధర్మ—మాతల్లి కుంతీదేవియు నవ్వ్రతమునే సాకల్యముగఁ జేసి ఆఁడు
లకు మహామహులకు మహైశ్వర్యరీతిఁ గానుకలొసఁగి
మెచ్చుకోలఁ జేసినారఁట.

ధౌమ్యు—ఆహా! సంతోషము- సంతోషము పార్థునిప్రతిభ యనన్య
లభ్యము గదా!

ధర్మ—పతివ్రతారాజమునకు సుముహూర్తనిర్ణయ మొనరించి తల్లిగా
రిచే యథావిధిని దానిఁ జేయించి మమ్ములను ధన్యులఁ జేయఁ
గలందులకు మిమ్ముఁ బ్రార్థించుచున్నాను.

ధౌమ్యు—(ఆలోచన మభినయించి పిమ్మట) రాజా! అజాతశత్రవా!
చైత్రశుద్ధత్రయోదశీభృగువాసర మాశుభకార్యమునకుఁ గొంత
యుఁ దగియున్నది.

ధర్మ—తమ్ములారా! మనగురువుగారు వచించినవేళాగుణము నాఁ
టికి మనము సర్వసన్నాహములు సమకూర్పవలయును

ధౌమ్యు—ధర్మజా! నాకు సెలవిమ్ము. మరలవచ్చి కలిసికొందును

ధర్మ—చిత్తము. ఈవ్రతమును నిర్వహింపఁజేయుభారము మీదని
విన్నవించుచున్నాను.

ధౌమ్యు—నీవు నా కామాటను వేఱుగఁ జెప్పవలయునా? సెలవొసఁ
గుము (నిష్క్రమించును.)

ధర్మ—సోదరులారా! వ్రతమహాత్మ్యమునకు వ్యవధి తక్కువ కనుక మన మిప్పటినుండియే జాగరూకతతో నేమఱక, యెల్లకార్యములను నెరవేర్పవలెను మనలో భీముడు సాత్యకిని, అర్జునుడు దేవకీవసుదేవులను, బలరామకృష్ణాదులను కవలలు తక్కిగల సమస్తరాజలోకమును పిలువవలయున్నది. నేనరిగి ధృతరాష్ట్ర భీష్మ ద్రోణాదికురువృద్ధుల నాహ్వానింతును. మార్గమధ్యమున నేయున్న సోమదత్తశల్యులనుగూడ వృకోదరుడే పిలువదగును

భీము—గాంధారీదేవినో!

ధర్మ—ఆమెను దప్పక తీసికొనిరావలయును మాతల్లిగారి వ్రతమానుష్ఠానమున కామెయే ఆధారభూతగదా! ఆమెను మన తల్లిగారే స్వయముగఁ బిలువవలసియున్నది

భీము—మన మింద్రుని కొండాబడఁజేసి ఐరావతముం దెచ్చి తల్లిగారిచేత వ్రతము సేయించుచున్నామన నామె యన్యథా భావింపకుండునా? తన్నుఁ బరాభవించుటకును, దనకొడుకులు లోకైకవీరులను గర్వముచేతను దల్లిగారీవ్రతమునకుఁ బూనుకొనెనని భావింపకుండునా? గాంధారీసుతులగు దుర్యోధనాదులు మనయక్షనకుఁ గలిగిన యీవిజయమునకు మత్సరించి నిప్పులు తమకన్నులలోఁ బోసికొనకుందురా?

ధర్మ—భీమసేనా! ఆమె యెట్లుభావించిననేమి? దుర్యోధనుం డెట్లెంచిననేమి? మనము చేయవలసినదానిని మనము నెరవేర్పవలయును గదా! లేకున్న లోకము వారింబోలె మనలనుగూడ గర్హించునుగదా!

సహ—అగ్రజా! ఈవ్రతమునకు రక్తోత్పలంబులు ప్రధానములని తల్లి

గారు వచ్చిరికదా ! వారి నెక్కడఁ దెత్తురు ?

అర్జు—సహదేవకుమారుఁడు చక్కఁగా జ్ఞప్తికిఁ దెచ్చినాఁడు. రక్తోత్పలంబులు లంకారాజ్యములో నున్నవని నే నాలకించితిని.

ధర్మ—ఇప్పు డా రాజ్యమును ధర్మపరాయణుండగు శ్రీరామసేవానిరతుండును భక్తాగ్రగణ్యుండును మహాత్ముండు నగు విభీషణుండుగదా పాలించుచున్నాఁడు ?

భీము—అగును.

ధర్మ—వానికిఁ గబురంపిన నతఁడవి లభింపఁగలఁడు కాని యెవరతని లంఘింపఁగలరు ?

అర్జు—అన్నా ! మీ కాపచారము వలదు. లేఖను వ్రాసి తిన్నఁగా లంకాపట్టణంబునఁ రాజసభాస్తంభమునఁ బడునట్లుగా గుఱిఁ జూచి కొట్టెదను.

ధర్మ—(సంతోషముతో) మంచిది. ఆలేఖను జూచి యాపుణ్యాత్ముండే మనకోరికను నెఱవేర్పఁగలఁడు. ఇఁక రండు. పోవుదము.

(అందఱు నిష్క్రమింతురు)

తెర వ్రాలును.

రెండవరంగము—ధృతరాష్ట్రునికొలువు

[తెర యెత్తఁగా ధృతరాష్ట్రుఁడు దుర్యోధనుఁడు- భీష్ముఁడు విదురుఁడు- ఉచితాసనంబుల నుపవిష్టులై యుందురు.]

ధృత—గాంగేయా ! ఈమధ్య మనపాండవులకుశలవార్తయే వినవచ్చుటలేదు. వారును దల్లియు సేమమేకదా !

భీష్మ—మహారాజా! తెలియకుండు టేమి? ఎప్పటికప్పుడే వారిక్షేమ సమాచారముల నాలకించుచుంటిమి.

విదు—అగ్రజా! పాండవుల క్షేమమును మనుష్యమాత్రులమగు మన మరయకున్నంతమాత్రమున వారి కేమిలోటు? భగవంతుడే వారిని రక్షింపఁగలఁడు కదా!

సీ. ధాత్రిలోఁ గప్పుకుఁ దీ బ్రతిలో నాహార
మును గూర్చి సర్వదా నోము నెవఁడు!
సస్యానుకూలమౌ సద్వృష్టి దయచేసి
ధనధాన్యముల బ్రజకు దనుపు నెవఁడు?
విపినాంతరములఁ దెలయువృక్షములకు
జలవృద్ధిఁ గల్పించి సాఁకు నెవఁడు?
సూర్యచంద్రులచేతఁ జుక్కలచేతను
జగముల వెలుఁగిచ్చి సాఁకు నెవఁడు?

గీ. తల్లిగర్భమునుండి భూస్థలిని జనుపు
పడుటకే ముందు పాలను బరమప్రీతి
నొసఁగి పాలించు నెవ్వఁ డాకయుత్తమోత్త
ముండు శ్రీహరియే వారికియుండె నుండు!

దుర్యో—(తనలో) ఈతఁ డెప్పుడును వారన్నఁ బడిచచ్చును. వీనికిఁ గల పాండవపక్షపాత మింకెవ్వనికి నుండదని తలంచెదను.

ధృత—విదురా! నే నెప్పుడు ప్రసంగవశంబునఁ బాండుపుత్త్రులపేరెత్తినను, నన్ను దూషింపకమానవు- వారిని భూషింపకమానవు- కులుకులం బోలినపలుకులచే నన్ను నొప్పించినమాత్రమున నేనేమిచేయఁగలను? సంతానము లేనివారు- బిడ్డలు లేరు లేరని నెత్తి మొత్తుకొని దుఃఖింతురు. ఉన్నవారి కున్న కష్టము లెవ్వరెఱుంగుదురు? లేకున్నచో నొకటేచింత గాని,

ఉన్నప్పు డున్నచింతలకు లెక్కయే లేదు కదా ! పెంచి పెద్దవారిం జేయుట కొకచింత ! విద్యాబుద్ధులు గఱపుట కొకచింత ! వారు సక్రమపథం బవలంబింతురో లేదో యను నొకచింత ! అవలంబింపక వంశగౌరవంబును బుగ్గిసేయుదురో యనునంతచింత కదా !

దుర్యో (కోపముతో) తండ్రీ ! మావలన మీకేలచింత పొంకాలకు ?

ఆ. వె. కన్నసుతుల మమ్ముఁ గడలింగోపలఁ ద్రోసి
పాండురాజసుతులఁ బట్టయుతులఁ
గాఁగఁ జేసి వారిఁ గడపి సుఖాప్తుఁడవు;
మమ్ముఁ బ్రోవ మీకుఁ గాసియగునె ?

అన్నముఁబున్నము నెఱుఁగనిమాపై నాగ్రహింతు రేల ?

విదు—(తనలో) ఈతనికి గర్వభంగ మొనరించిఁగాని నామనసు శాంతించదు. (ప్రకా) ఏమేమి ? దుర్యోధనా ! అన్నపున్నముల నెఱుఁగ ననుచున్నావా ? ఈమృషాలాపము లెప్పుడు నేర్చితివి ? పాపము ! నోటిలో ద్రోవసిక్కఁ గఱవలేవేమో ! తండ్రియగు నంధభూపతితో—"మమ్ముఁ గడలింగోపలఁ ద్రోసి వారికిఁ బట్టాభిషేకము సేయు" మనుచున్నావా ? అగునగును. వారికి నీవు పట్టాభిషేకము సేయనుద్దేశించియే కాఁబోలును వృథాద్వేషమును, నిష్కారణవిరోధమును వహించితివి ! చాలుఁజాలు నూరకొనుము. సర్వసాక్షియగు సర్వేశ్వరునికయిన భయమందనక్కఱలేదా ? లోకులకు జడియకున్న జడియకుందువుగాక !

దుర్యో—(కోపముతో) వృద్ధుఁడా ! ఏండ్లు పైఁబడియుఁ బ్రయోజనమేయున్నది ? యుక్తాయుక్తముల నరయక, బాలురమగు మమ్ములఁ దూలనాడుటయేకాని, నిష్పాక్షికబుద్ధితో వర్తింపవు కదా !

భీష్మ—విదురా! నీవు మిన్నకుండుము. యువరాజా! శాంతింపుము. మీలోమీకీవాగ్వాదము తగదు. లోకములో నొకరిభాగ్యమున కొకరు కర్తలు గారు. ఒకరిపుణ్యమున కింకొకరు హేతుభూతులు గారు. ఎవరికర్మానుసారముగ వారు కష్టసుఖములు, సంతోషదుఃఖములు, దారిద్ర్యభాగ్యములు నందవలసినదే! భాగ్యవంతుని జెఱుపువారు లేరు. భ్రష్టాకారుని బాగుపఱుచువారు లేరు. ఈమధ్యజరిగినవింతను వినుఁడు. చాలకాలముక్రిందట గాంధారిదేవి యైరావతవ్రతమును గావించెను గదా!

ధృత—అవును.

భీష్మ—ఆవ్రతమునకుఁ గుంతీదేవిని బంచపాండవులను సగౌరవంబుగ నాహ్వానింపనిపోవుటచేత నామె దీనరాత్రి యామధ్య నొకదినమునఁ గన్నీరు మున్నీరుగాఁ గార్చుచుఁ దనకు గాంధారిదేవివలన గొప్పపరాభవము జరిగినదని యామె సెలవిచ్చినదఁట!

ధృత—హా! ఆహ్వానింపనిపోవుటయే నిజముగ నొప్పుతప్పిదమే కదా!

విదు—(జనాంతికముగ) తమ కిప్పుడు తోఁచినదికాఁబోలును!

ధృత—అమరనదీనందనా! తరువాతివిషయ మానతిండు.

భీష్మ—అప్పుడు నామె దైన్యముం బాపుచు "నీవు విచారింపకుము; నేను యథార్థముగ మహేంద్రునైరావతమునే తెచ్చి నీవ్రతమో లఁబెట్టి నీచేత నావ్రతముం జేయించెదను. అట్లుగాదేని నేను పాండురాజునకుఁ బుత్త్రుండనే కాను. ప్రజ్వలితాగ్నిజ్వాలలలోఁ బడి మ్రగ్గిపోవుదు" నని శపథ మొనరించెనఁట!

ధృత—(అదరిపడి) ఆఁ! ఆ! చాలవఱకు జరిగినదే!

దుర్యో—ప్రతిజ్ఞల కేమిలెమ్ము! చేయుట తేలికయే; నెఱవేర్చుకొనుట కష్టము గాని—

విదు—జరిగినవిషయ మంతయు నాలకింపరాదా? త్రిలోకైకవీరుం
డగు నాపార్థుఁడు ప్రతిజ్ఞాభంగమును సహించువాఁడు కాఁడని
యెఱుఁగుము.

ధృత—గాంగేయా! పిమ్మట నేమిజరిగినది?

భీష్మ—ధర్మరాజు తనతమ్ముఁ డొనరించినసుయున్మానను సంశయిం
చియు నేగతిఁయైన దానిని నెఱవేర్పవలయునని సుధర్ముని
మహేంద్రునియొందకు రాయబారిగాఁ బంపిరఁట!

ధృత—(ఆశ్చర్యముతో) ఏమీ సాహసము! దేవతాసార్వభౌముండగు
మహేంద్రునియొదకే రాయబారమా? ఏగతి నాతఁ డాలోక
మునుం గెలువఁబోయినాఁడు?

భీష్మ—శ్రీకృష్ణుఁ డొసఁగినవిమానమునెక్కి- తరువాతసంగతి వినుఁ
డు. శచీధవుండు పాండవసందేశమును దృణీకరించి పట్టపుటే
నుఁగు నీయనొల్లక, యుద్ధమునకు సిద్ధపడెనఁట!

కాన్హే—(తనలో) అయిన నానిలింపవల్లభుని వజ్రాయుధ మీపాటి
యర్జునుని ఊర్ధ్వలోకమునకుఁ బంపియేయుండవచ్చును.

ధృత—అపుడు క్రీడి యేమిచేసినాఁడు?

భీష్మ—మహత్తరశౌర్యధైర్యములతో నమరావతీపురంబునకుఁ బోయి
యట మహేంద్రునితోఁ బోయుద్ధమునకుఁ దలకొనినాఁడు.

ధృత—(ఆశ్చర్యముతో) ఆహా! ఏమి వీనిధైర్యసాహసములు! పెక్కురి
క్కలకంటె నొక్కరిక్కలతేఁజే వాంఛసీయుఁ డనునట్లు పనికి
మాలిన దౌర్భాగ్యు లెందఱున్న నేమి? అట్టియప్రతిమానశౌర్య
సాకలింతుఁ డగువాఁ డొక్కఁడుండున్నఁ జాలదె?

భీష్మ—ఇంద్రార్జును లిరువురుఁ బరస్పరద్వేషమ్ములం బ్రకటించుశస్త్రా
స్త్రప్రయోగంబునకుఁ దలపడిరఁట! అంతలో బ్రహ్మమానసపు
త్త్రుండగు నారదుఁ డయ్యెడ కరుగుదెంచి, వారిని సమరవిము

ఖులం గావించి పరస్పరస్నేహభావంబున వర్తిలునట్లు సేసెను గీర్వాణవల్లభుం డైరావతంబును, గల్పవృక్షకామధేనువులను, అప్సరసలను బ్రతిమునకుం బంపనున్నాఁడు. అర్జునుం డచిరకాలములోనే తల్లిచేత నావ్రతమును జేయింపనున్నాఁడు.

ధృత—ఆహాహా! కుంతీదేవిజన్మ తరించినదికదా! వంశప్రదీపకుండగు నట్టివాఁ డొక్కఁడు చాలఁడా?

సాత్య—నారదుఁడే సమయమునకు వచ్చి వారింపకున్న నేమైయుండును!

[అంత సేవకుఁడు ప్రవేశము.]

సేవ—జయము జయము సార్వభౌములకు! వారణావతమునుండి యుధిష్ఠిరమహారాజుగారు వచ్చియున్నారు. తమరాకం దెల్పి ప్రభువులకు విన్నవింపుమనిరి.

ధృత—సేవకా! సత్వరంబున లోనఁ బ్రవేశపెట్టుము.

సేవ—చిత్తము. (నిష్క్రమించును.)

[అంత యుధిష్ఠిరుఁడు ప్రవేశము]

ధర్మ—(ధృతరాష్ట్రవిదురభీష్ములకు నమస్కరించును.)

ధృత—నాయనా! ధర్మనందనా! జననియు మీయన్నదమ్ములును సుఖంబున నున్నారా?

ధర్మ—దేవా! అనవరతము మత్యంతానురాగముం జూపుచుఁ గంటికిఱెప్పవోలె మమ్ము రక్షించుచుండఁగా, మాకుఁ గొఱంత గోరంతయైన నుండునే?

ధృత—ఇప్పుడే ప్రసంగవశమున గాంగేయుఁడు తా నాలకించినరీతిని మనయర్జునుండు మహేంద్రు నెదిరించి తుద నైరావతమును సంపాదించుటలోఁ బ్రకటించినశౌర్యసాహసములను జెప్పుచుం

డఁగా, మేమందఱ మాలకించుచున్నాము—ఆహా! ధర్మనం
దనా! అవక్రపరాక్రమోపేతుండగు ధనంజయునివలన నీవు
ధన్యుండ వయితివి కదా!

భీష్మ— ఒక్క ధర్మనందనుఁడే యననేల? మానవకోటియెల్లఁ దరిం
చినది.

ధర్మ—ఆచార్యా! పితామహా!

ఆ. వె. పాండురాజసుతులపైఁ గలప్రేమచే
నిట్లు పొగడుచుంటి రింతెకాని.
పరశురాము నాజిఁ బంగమొందించిన
ఘనుఁడె యిఁక గ్రీడి ఘనుఁడె? చెపుమ!

భీష్మ—నాయనా! అజాతశత్రునా! ధర్మ మెచ్చటనుండునో, జయ
లక్ష్మి తాండవ మాడుచుండును. కలుషరహితమన
స్కులు- పవిత్రచరిత్రులు- ధర్మపథానుసారులు నగు మీరు
నేఁడుగాకున్న రేపయిన నిరాఘాటముగ సర్వము పాలింపకుం
దురా? మీకీర్తిచంద్రికలు దిగంతముల వ్యాపింపకుండునా?

ధృత—(తనలో) అన్నా! కురువృద్ధులకు వారిపై నెంతప్రేమ!

ధర్మ—విద్యావయోవృద్ధులగు నో మహాత్ములారా! మీయందలిద
యావిశేషంబుచేతను- సర్వేశ్వరునికృపచేతను రాఁబోవు చైత్ర
శుక్లత్రయోదశీభృగువాసరమునాఁడు మాయనుగారిచే నైరావ
త్యవ్రతము సేయఁ దలపెట్టితిని. ఆశుభకార్యమునకు మీరె
ల్లరు సకుటుంబబంధుమిత్రసపరివారంబుగా విచ్చేసి మమ్మాన
దింపఁ జేయ భక్తిపురస్సరంబుగ మిమ్ముల ప్రార్థించుచున్నాఁ
డను. పిన్నలమగు మాకేమియుఁ దెలియదు. సమస్తధర్మముల
నెఱింగి, లోకానుభవశాలురయిన పుణ్యాత్ములరగు మీరే యీ
కార్యమును జేయించి మాటఁ దక్కింపవలయును.

ధృత—నాయనా! కుమారా! ఈవఱకే మిమ్ముల నిక్కడ నుండనీ
యలేదని శోకనిందం గుంగుచుంటిమి కదా! మీజననిగూడ
నీ మహావ్రతమున కేల రాకయుండును? తల్లిదండ్రులకోర్కుల
నెఱవేర్పుటగాదా తనయుల కర్తవ్యము! మీరు రసాలకుం బూని
నందులకు దేవతలకుం గూడ మీచరిత్ర కీర్తనీయమే కదా!

ధర్మ—తండ్రీ! మాయందఱి ప్రేమాతిశయమువే నల్గురు దంతియే—
మే మెక్కడ నుండనేమి? మీకు కుమారులము పుత్రులమే కదా!
త్యాగధనులైన మా తల్లియు మా కేమింతయు లేదు
(సాత్యకిని జూచి) సోదరా! మీరు సాత్యకులమ్ముల
వచ్చి సామాజికులవలెఁ గోరుకొని మహానుభావ
నాయుండుమీ!

సాత్య—అన్నా! ధర్మజా! ఆమె మహాప్రతిజ్ఞాసంపన్నుఁ డగు నకులుఁడు
మా హేతుగానరాని నెపమింపి మైరావతమును దెచ్చి తల్లిగారి
చేత వ్రతమును జేయించుచుండఁగా, మేము కనులపండువుగాఁ
జూచుటకు రాకుందుమా?

ధర్మ—సోదరా! నిక్కంబు నెక్కుడుగా మేము చేయఁగలమా?
పూజ్యురాలగు పెదతల్లిగారిచేత సత్యాంతవైభవంబుఁ జేయించి
శివపుణ్యఫలమును సంపాదించితివి కదా! (ధృతరాష్ట్రాదుల నుద్దే
శించి) అయ్యలారా! ఇఁక నా కనుజ్ఞ యిండు. ద్రోణాదిభూదే
వులను దక్కంగల బంధువర్గమును నాహ్వానింపవలసియున్నది.

ధృత—నాయనా! నీ వేగుము- మేముందఱము తప్పక రాఁగలము—
నీ కాసందేహ మక్కఱలేదు.

ధర్మ—చిత్తము. (అని నిష్క్రమించును.)

ధృత—ఆర్యా! గాంగేయా! ఇఁకఁ గొలువుం జాలింతము.

భీష్మ—మంచిది. (అందఱు నిష్క్రమింతురు)

తెర వ్రాలును.

మూడవరంగము—గాంధారీమందిరము.

[ప్రవేశము:—కుంతీదేవి.]

కుంతి—(తనలో) ఆహా! కష్టములు కాఁపురముండ నేరవుగదా! చీఁకటివెనుక వెన్నెలవలె నియమలకనంతరము సుఖములు ప్రాపించునుగదా! సంపదంధులగు సుఖమగ్నులై కాలవాహినిలో నిత్తెచ్చు మార్పులను గ్రహింపఁజాలరు. ఈనాఁటిసుఖమే సుస్థిరమనియు, నీనాఁటిసంతోషమే నిత్యమనియుఁ దలంతురు. తలంచి మిన్నకుండరా! లేనివారిని గర్హింతురు. తమభాగ్యోన్నతిలోఁ గులఁదూఁగఁజాలనినిర్భాగ్యుల నిసడింతురు. కాని యేవేళ కేమగునో యెవరికెఱుక! నేఁటిభృత్యుఁడు రేపు రాజు కావచ్చును. ఈనాఁటిరాజు రేపు భృత్యుఁడు కావచ్చును గర్వ మెవ్వరికేని ద్యాజ్యము ఓడలు బండ్లగును—బండ్లోడలగునుగదా! ఈగాంధారీదేవి నాఁడు గజలక్ష్మీవ్రత మాచరించుచు నన్నును నాసుతులను, ఆహ్వానింప మానినది! మే మడవులకే యుండిపోయితిమా! కుమారుండగు నర్జునుని ప్రతిభావిశేషంబున నేను గూడ నావ్రతమును జేయనుంటినిగదా! భగవదనుగ్రహంబున మహేంద్రుని యైరావతంబును, గల్పవృక్షంబును, గామధేనువును—నృత్యంబొనరించుట కప్సరసలను బంపినాఁడు. లంకాధిపతియగు విభీషణుండు, అర్జునుండు శరమూలంబునఁ బంపినలేఖ నరసి తత్క్షణమే రక్తోత్పలంబులం బంపినాఁడు. ఇఁక నా కేమిలోటు! మనుజు లొకనినిం జెఱుపలేరు. వేఱొకనిం బాగుచేయలేరు. సర్వమునకు దేవుఁడే సమర్థుఁడు. ఆమహామహుండు తిన్నఁ

గాఁజూచినచోఁ బ్రాణికోటికిఁ గొఱంత గోరంతయు నుండదు. ఇంతదనుక ననూయాభావంబుతో నాసుతులను గాంధారీదేవి యొక్క జ్యేష్ఠసుతుండగు దుర్యోధనుండు చంపుటకుఁ బెక్కు మారణక్రియలం బన్నినాఁడు. అవన్నియు భగవదనుగ్రహం బుచేఁ బన్నంబుం జెందవేదా? వారియసూయతోఁ బాలు మే మనుదిన మభివృద్ధిం జెందుటలేదా? (ముందుఁజూచి) అదిగో, గాంధారీదేవి యిటే వచ్చుచున్నది. నాయాహ్వానము నంగీకరిం చెనో, లేక తన్నవమానముసేయుటకు సగర్వంబుగఁ దన్నుఁ బిలువవచ్చెనని భావించునో!

[అంత గాంధారి ప్రవేశము]

గాంధా—చెల్లెలా! కుంతీ! నీకును నీకుమారులకును కుశలమేకదా!

కుంతి—అక్కా! మీయందఱుఁ గరుణాంతరంగులై మమ్ముల నెల్లవే ళలఁ బాలించుచుండఁగా మాకుఁ గొఱంత యుండునా? మేమందఱము నిదయానలను సుఖముగనే యున్నాము.

గాంధా—చెల్లెలా! ఇంతకుఁబూర్వము వ్యాసులవారిచేత నుపదేశింపఁ బడి నేను, ఐరావతవ్రతము సేయఁ దలపెట్టితినిగదా! అవ్రతముం జూచుటకు నిన్నుఁ బాండవసహితముగా రావలసినదని నీకొ ఱకగు దుర్యోధునిచేతఁ గబురంపితినిగదా! నీవు రాకపోవు టకుఁ గారణ మేమి? కుమారులనయినఁ బంపకపోయితివే? మనలోమన కింతవిభేదమా?

కుంతి—అక్కా! ఏమనుచున్నావు? నీవు దుర్యోధనునిచేతఁ గబురం పితివా? కబురంపినను నేను రాకపోయితినా? అయ్యయ్యో! ఇంతస్వల్పవిషయమునకే యసత్యమాడనేల? పిలిచినను రాక పోవుటకు మా కతిశయమా! ఆదుర్యోధనునకు నీవు చెప్పిన మాత్రము, అతఁడు మమ్ములం బిలుచునా! పాండవుల నేగతిన

యినఁ బరిభవింపవలయుననియు, వారి సంతసమొందింపవలయున
నియు దుర్మార్గు లాతనిచెవి నిల్లుగట్టుకొని పోరుచుండఁగా
నాతఁడు వ్రతమునకు మమ్ముల నాహ్వానించునా! పోనిమ్ము.
ఇప్పు డాయనవసరప్రసంగ మేల? అక్కా! నేను గజలక్ష్మి
వ్రతము సేయ సమకట్టితిని. అద్దానికి మహేంద్రుండు కల్పవృక్ష
మును, కామధేనువును, అప్సరసలను బుత్తెంచినాఁడు. విభీష
ణుఁడు రత్నోత్పలంబులం బంపినాఁడు. నీవు నాకంటె సర్వవిధ
ములచేతఁ బెద్దవుగదా! నాకు బూజ్యురాలవు. కనుక నాప్రా
ర్థన మాలకించి యన్యథా భావింపక వచ్చి, రాఁబోవు చైత్రశు
ద్ధత్రయోదశీభృగువాసరము. నాచేత నావ్రతముఁ జేయింపవ
లయును.

గాంధా—(తనలో) కుంతి నన్నుఁ బరాభవించుటకుఁగదా యీవ్రత
మూని తలపెట్టినది! నాకుమారులను శక్తివిహీనులని తెలియఁ
జేసినది! (ప్రకా) అమ్మాయీ! నీకుమారులు పరాక్రమశా
లురు— వారు దేవతలను జయించి దిగ్గజంబును దేఁగలిగిరి. నీవు
మహావైభవముతో వ్రతమును జేయఁగలవు! ఇఁక నే నోప
లకు?

కుంతి—అక్కా! మీ రట్లనుట భావ్యముగాదు. మీ రన్యథా భావిం
పక తప్పక రాఁగలందులకుఁ బ్రార్థించుచున్నాను. ఇఁక నేఁ
బోయెదను. (నిష్క్రమించును.)

గాంధా—ఆహా! ఈమెగర్వము మేరమీరినదికదా!

(నిష్క్రమించును.)

తెర వ్రాలును.

నాల్గవరంగము—వ్రతశాల.

[తెర యెత్తఁగాఁ గుంతీదేవి యైరావతప్రతిమను బూజించు చుండును. పార్శ్వములాగుఁ బంచపాండవులు, మహేం ద్రుఁడు, శ్రీకృష్ణుఁడు, ధృతరాష్ట్రుఁడు, భీష్ముఁడు మున్నగువారు ప్రవేశము.]

కుంతి—(పూజను ముగించి లేచి నిలువఁబడి చేతులు జోడించి ధ్యానం బభినయించి) తల్లీ! గజలక్ష్మీ! పాపహారిణీ! పుణ్యప్రదాయినీ!

ఆ. ఏ మహాలోకములను నే బుట్టించి గిట్టించి
ప్రాణికోటికి నే మరణమొందఁ
జేయుమూర్తి గని నే చెలఁగుచుండెదు తల్లి!
నీకు మ్రొక్కెదను నే నిశ్చలముగ!

గీ. తనువు నిల్వదు, సుఖము నిత్యంబు గాదు,
మాయలకుఁ బుట్టినిల్లైన మనుజు బ్రతుకు
భవ్యభవదీయపాదపద్మములఁ దలఁచి
గాసిముక్తి నందఁగ లేక నే ఘనత గాంచి!

తల్లీ! ఆశ్రితజనకల్పవల్లీ! నిశ్చలభక్తితో నిన్నుఁ బ్రార్థించుచుంటిని. నా పాపంబులను బోఁగొట్టుము. నా దోషంబులను మన్నింపుము (అని ధ్యాన మభినయించును.)

(అపు డప్సరసలు నాట్యము సేయుదురు.)

కుంతి—(పూజను ముగించి గాంధారితో) అక్కా! నీకృపవలన నావ్రతము నిర్విఘ్నముగ సమాప్తి నందినదికదా!

గాంధా—అమ్మా! నాకృప యేమున్నది? అర్జునుని ప్రతిభావిశేషమే గదా!

అర్జు—(చేతులు జోడించి తల్లిపాదములపై వ్రాలి)

గీ. అమ్మ ! భవదీయకరుణాతిశయము చేత
నాఁడు చేసినప్రతిన నీనాఁడు నేను
కొఱంతలేకుండ నెఱవేర్చఁగాంటిఁ గాదె ?
ప్రజలు శ్లాఘింప బంధుగుల్ ప్రమదమంద !

ఇంద్రు—వత్సా ! నీశౌర్యసాహసములును నీకుఁగల మాతృభక్తియుఁ బ్రశంసనీయములుగదా !

అర్జు—దేవా ! మీరు మాకొనరించిన మహోపకారమునకు మేము మిమ్మేమని శ్లాఘింపఁగలము ?

ధర్మ—(ధృతరాష్ట్రు నుద్దేశించి) జనకా ! మీరును పెద్దమ్మగారును బెదతల్లిగారును, అరుదెంచి పిన్నలమగు మాచేతఁ దల్లిగారిప్రతమును జేయించిన మీప్రేమాతిశయ మనుపమానముగదా !

ధృత—వత్సా ! ధర్మనందనా ! నేఁడు మీవలన మనక్షత్త్రియవంశమతియుఁ బునీతమయినది.

భీష్మ—సవ్యసాచీ ! నీసాహసము దేవతలకుఁగూడఁ గీర్తనీయమే. దుష్టశిక్షణశిష్టరక్షణదీక్షాదక్షుండును- సర్వజ్ఞుండును- సర్వవ్యాపియు- సర్వలోకేశుండును- శ్రీమన్నారాయణావతారస్వరూపుండును నగు శ్రీకృష్ణభగవానుఁడు నీకు సాయమైయుండఁగా నీవొనరింపఁజాలనికార్యము లేమున్నవి ?

శ్రీకృ—గాంగేయా ! పాండవులపురోభివృద్ధికి వారిశౌశీల్యమును ద్వదీయాశీర్వచనప్రభావంబును హేతువులమాట సమంజసముగదా !

అర్జు—స్వామీ ! యదునందనా ! నీకటాక్షమున నాకుఁ బ్రతిజ్ఞాపాలనమయినది.

కృష్ణ—అయిన నిం కేమికావలయును ?

అర్జు—దేవా! పెద్దలయాశీర్వచనముతప్ప నింకేమికావలయును? అయిన నిట్లగుఁగాక!

గీ. ధరణిఁ బ్రజలెల్ల సర్వదా ధర్మబుద్ధిఁ
గలిగి వర్తిల్లి సుఖములఁ గ్రాలుఁగాక!
తల్లి నే దైవముగ నెంచి యుల్లమలర
నామెకోర్కుల నిడేర్చి యలరుఁగాక!

అందఱు—తథాస్తు! తథాస్తు!! తథాస్తు!!!

తెర వ్రాలును.

పంచమాంకముతో సర్వము
సమాప్తము.



అనుబంధము—సాంగ్స్



పాండురాజు:—(మంత్రియగు సుధర్మునితో వేటకువచ్చినప్పుడు.)

1. సచివా ! పాపమాయెఁగా ! సచివా ! పాపమాయెఁగా

ఆ ఆ ఆ ఆ॥ సచివా ॥

ఇలఁగలసర్వశాస్త్రములు సలలితగతి - 'న -
హింసాపరమోధర్మః' అనివా
కొనుమందు చెలఁగియు - సచివా ! పాపమాయెఁగా !
ఘోరంబుగ నారాచములను
వదలి వన్యమృగంబులఁ జంపితి నీ
పాపము నచుఁగట్టికుడుపకుండునే ? నే నీభువి
సుఖముఁ బొందనోపుదునా ?। సచివా !॥

2. సుధర్ముఁడు:—(పాండురాజుతో)

ఖేదమేల రాజా ! యోగతి మది ఖేదమేల రాజా !। ఖేద।
పరులకష్టములఁ దనక
ష్టములని భావించుటయేకదా ! పరమధర్మము
పశువుల నిశువుల పైఁబడి
చంపుచునుండెను దుష్టజంతువులు - వానిం
దెగటార్చుట పాపమా ? అందులకై యెదఁ
దాపమా ? లోకోపకృతి
సల్పెడి ధీరులు - వీరులు - సూరులు - పాండురాజులని
ఖ్యాతిని గాంచిన మీరే యిటుఁ గుంద
నేల ? పురజనులెల్లరుఁ దమయిడుములు

మీఁదయెఁ గడచుటచేఁ గడు
ముదమున నివసింతురుగా ! అటవీమృగ
ములకయి భయమొందరుగా !
హాయిచెలఁగ నెల్లవేళలందు మిమ్ము
సంస్తుతింత్రుగా !॥ ఖేదమేల ? రాజా !।

3. పాండురాజు మంత్రితో —

భీకరమగు నాప్రతాపంబునకు భీతిపొందవే ? మృగముల్ ?। భీ।
వాఁడిమగు - ను - ద్దండ - బలమైన శరములఁ
[illegible]
ఖడ్గముచేఁ - బులులను - మత్తమదే
భములను - గండకసంతానములను - సింగంపుఁ
గొదముల నుక్కడిఁచితిఁ జక్కడిచితి। భీకర।
ప్రజలకు నిఁక జాతుభీతిఁ
బాసెనుగా ! ఏభీతియు రవ్వంతయుఁ
బొందకుండ మోదములను హాయితోడ నుండ్రుగా। భీకర॥

4. మునిదంపతులు —

హా ! హా ! హా ! విధీ ! ఎంతచేసితివి విధీ !॥ హా॥
ఏణీరూపంబుల నేకాంతంబున
నడవులఁ బరుల కపకృతి సలుపక - క్రీడలు
విహరించెడిమము గర్వాంధుఁడు -
కల్మషచిత్తుఁడు - కష్ట మందఁజేసె -
ప్రాణములకె నష్టమువాటిలె
నేగతి నెవ్వరింక రక్షింతురు మము ?

దీనులమైతిమి - హా హా హా! విధీ!! హా!
దుర్భరశరసంధానంబునఁ బ్రాణములను దీసెఁ
బా[illegible]రా - బాధముంచు - హా -
పాత్ముఁడు - కనులఁగాన కీగతి
[illegible]ంధత, మముఁ జంపెఁగా!
బలవన్మరణము కొంగొంటు కెట్టి - హా -
తెలియు నేరితిమా! [illegible] నివ్వేఁ
జాపితిమా [illegible]! హా! [illegible]! [illegible]! [illegible]!

5 పాం[illegible] — ([illegible]) తె[illegible]
[illegible]! ఇఁక బ్రతుకును నే [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]?
[illegible] [illegible] [illegible] [illegible] -
[illegible] నే భార్య[illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible]? ఎవ[illegible]
రక్షింతును? మునికో[illegible] దా
రుణశాపంబున నన్ను దగ్గునిసేను -! అకటా!!
జిలిబిలిచిఱునవ్వులతో
తళుకు బెళుకు చూపులతో
నొయ్యారపునడకలతోఁ -
గరిగావచ్చుకాంతల నే నేగతి విడనాడుదు॥ అకటా!!

6. మోసమాయెగా మంత్రీ! మోసమాయెగా!॥ మో॥
పొదచాటున వినవైనసందడి నే

త్యాగమని భావించితి
నంతేకాని - పరిశీలింపనైతి నకటా!! మోస॥
[illegible]రికి నపకృతి సల్పుచు - తెలియాక ముని
దంపతులకు మరణంబుకు
తెచ్చిపెట్టి ముప్పుం దెచ్చుకొంటింగా!! మోస!

7. సుధర్మ్యుఁడు-

ఆర్యా! శాంతి [illegible]! ఆర్యా!
ప్రార [illegible] [illegible] ప్రా
హించెదు [illegible] దారుణముగు శాపము
[illegible] [illegible] సహాకారి?
ఎంతవిలపించిన ఫలము [illegible] సూతయు
[illegible] ఆర్యా!

8 కుంతి:—(పాండురాజమృతకళేబరమును జూచి)

నాథా! [illegible] [illegible]? నాథా
నీచరణాంబుల సేవించెడిభాగ్యము
దూరమైన నే నాయని
బ్రతుకఁగలనె? మనోహరా! నాథా!
అత్యాదరమున సంతానంబని పలవరించితివి -
కలవరించితివి - అకట
మాత్సర్యమికృపచే సయ్యది ప్రాపించిన నీగతి
ఇటులగుటకు నైతివే? నిను
జూడఁజాలనే? నా కే తెలియకపోయె పుడమిని
నేగతి బ్రతుకుదు? సహాగమనం

గొనరించిన వో - సుతులను సాఁకెడు
పుణ్యాత్ము లెవ్వరో?। నాథా।

9. మాద్రి:—

నాథా! బ్రతుకఁజాల పృథ్విపై నాథా।
త్వ - దీయ పదాంబుజసేవను
బాసిన మంద భాగ్యురాల నేను
బ్రతుకఁజాల పృథ్విపై -
చంద్రవంశ్యుఁడ వైనావు అన్యులకు
పరాక్రమోపేతుఁడవు ధీరుఁడవు - మ) నో -
హాయుఁడవు - నీ వమరలోకమున కేఁ
గ మే మెగసి భూస్థలి చూడఁగలము నాథా॥
పలుకవేల కోపమా? జాలి లేక మా -
పాపమా? సదయాంతః
కరణుఁడవు - సద్ధర్మనిరతుఁడవు - నీ -
వే యీగతి మము బాసి పోవ
న్యాయమా? నాథా! బ్రతుకఁజాల పృథ్విపై నాథా।

10. మార్కండేయుఁడు:—

ప్రాణత్యాగము సల్పఁబోకుఁడీ! మీరు ప్రాణ
పాండురాజు దిగంతయశోంబు రా
జించిమించె - ధర్మానురూపముగ
నాకము చేరఁగఁబోయినాఁడు - । ప్రాణ।
ప్రాణనాథు బాసియుంటఁ గాంతకుఁ గష్టము,
కాని యేల జాలిఁదూల పసిబిడ్డల మీ

పాపల నడవుల నిడుమలఁ
బడ విడనాడుదురె - కాంతలార। పాపి॥

11 ధృతరాష్ట్రుఁడు — (వ్యాసుని సందర్శించినపుడు)

అహా నా ధన్యమాయె గా నాదుజన్మ - ధన్యమాయెఁగా।
మునికుల తిలకులు నన్నా
దశపురాణంబుల సార
[illegible] మునులు మిమ్ముల దర్శించుటచే
[illegible] నా
[illegible]
పుణ్యము [illegible] గా [illegible]।

12 గాంధారి వ్యాసునితో —

ద్వైపాయనా! స్వామీ ద్వైపాయనా! ద్వైపా
[illegible] మీ రత్యంత హితముదంబున।
బుద్ధులు తెలిపి మమ్మార్గంబులను బ
[illegible] సేసినారు కాంతలు కామ్య
[illegible] బడయుటకయి చేయఁదగిన
వ్రతమును తెలుపరె! అనుగ్రహింపరె! పు
నీతగతి నేఁ [illegible] శుభములు
[illegible] — మహాత్ములగు మీ
[illegible] విను [illegible] భువిఁ గలవే! । ద్వైపాయనా!

13. వ్యాసుఁడు గాంధారితో —

వ్రతముఁ దెలిపెదను వినుమా! ఇంతీ! ॥ వ్రతము।
సర్వశుభంబులు సంప్రాప్తించెను ము

హాత్రంబగు వ్రతముఁ జెల్పెదను వినుమా!
అతులితగతి నింకు [illegible] హాహ్యాళి విడలు నై
రావతమును గొని తెచ్చి భక్తి నర్చించుచు
తగు - రత్నోత్పలముల యథావిధి
భూసురసంతర్పణముల దానధర్మములు సేయఁదగును। ప్ర।

14. కుంతిదేవి—

ప॰ ఎన్నఁడైన నా కీకరిభవ [illegible] పాయునే ప
నాయనఁగాన, [illegible]
[illegible]
[illegible]
[illegible] వ [illegible] నా
[illegible]
[illegible]

15. [illegible] కుంతితో—

అమ్మా! చింతను గా [illegible] అమ్మా! [illegible]
[illegible] తముగా దిసుమంతనైన వాతఁ [illegible] గనేరుమా
మ్మ [illegible] తిమను [illegible]
పెదతల్లి గారు పూజించిన నే నపు [illegible] నూనంబగు
శార్దూల్యఁదశ [illegible]
ర్జించెద - హారునినైన వారించెద - దిగులు విడుపు
దిగ్గజమును దెచ్చెద నీముంగల
బెట్టెదను - వ్రతమును [illegible] వైభవ
మున - నీచేత నే జేయింతును। అమ్మా!।

[illegible]

[illegible] రణరంజితమగు ఆంధ్రవీరుల [illegible] చరిత్రము [illegible]

త్రము! కథానక మంతయు [illegible] [illegible] —[illegible]

కథ నెఱుంగని యాంధ్రులేరు! బొబ్బిలి వెలమవీరుల సింహ[illegible]

లీనాటకమున ప్రత్యక్షమగుచుండును, ప్రతిధ్వనించును. రంగారాయని [illegible]

సంపద, వెంగళరాయ ప్రతాపము, విజయరామ హైదరుల కౌటిల్య[illegible]

ము, మల్లమాంబ సాధ్వీమణి పౌరుషము, బుస్సీదొర అమాయకత్వ[illegible]

గపారాయని భయానక విజృంభణము గల్గి యష్టాంకసహితము[illegible]

కష్టాంతసహితము గాకుండ చినరంగారాయ పట్టాభిషేకముతో [illegible]

వాక్యముల పాడిన నాటకరాజము. వెల రు 1—0—0

శ్రీకృష్ణ తులాభారము.

గ్రంథకర్త:—శ్రీ కే. ముత్తరాజు సుబ్బారావుగారు.

ఆంధ్రరంగములం దంతట గీర్తిగాంచుచున్న మహానాటక[illegible] రుక్మిణీసత్యభామల శ్రీకృష్ణభక్తి, భక్తిప్రేమల నాధారముచేసి[illegible] వనుట యింత ప్రకటమైనది. సత్యాదేవి నారదోపదేశమున [illegible] కే భర్తను దానమిచ్చుట నారదుడు కృష్ణుని విధివిధి ద్రిప్పి వేలము పాడుట. సత్యభామ తానే కృష్ణుని గొనదలచి తన యాభరణాది [illegible] స్త్రవస్తుసామగ్రితో సరితూగలేకపోవుట. తుదకు భక్తితో [illegible] తులసీదళముతో కృష్ణుని తూచుట. సత్యభామాగర్వభంగ[illegible] తులసీమాహాత్మ్యము. ఆతురలహరులుచేయు పద్యములు [illegible] నాటకరాజము. వెల రు. 1—0—0

[illegible]

[illegible]

14. [illegible]—

[illegible]

15 [illegible]—

[illegible]

బొబ్బిలియుద్ధనాటకము.

గ్రంథకర్త:—శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

కవి-కవిరాజ, కవిసార్వభౌమ, బిరుదాంకితుడు, వీరాద్భుత భయానక రససంకలితమగు ఆంధ్రవీరుల విషాదాంత చరిత్రమే యితివృత్తము! కథానక మెంతప్రశస్తమో కవిత్వమంత జటిలము:—బొబ్బిలి కథ నెరుంగని యాంధ్రుడు లేడు! బొబ్బిలి వెలమవీరుల సింహనాదము ఈనాటకమున ప్రత్యక్షరమందును, ప్రతిధ్వనించును. రంగారాయని శీల సంపద, వేంగళరావు ప్రతాపము, విజయరామ హైదరుల కౌటల్యము, మల్లమాంబ సాధ్వీయుత పౌరుషము, బుస్సీదొర అమాయకత్వము పాపారాయని భయానక విజృంభణము కల్గి యష్టాంకసహితమయ్యు కష్టాంతసహితము గాకుండ చిన రంగారాయ పట్టాభిషేకముతో భరతవాక్యముల బాడిన నాటకరాజము. వెల రు 1—0—0

శ్రీకృష్ణతులాభారము.

గ్రంథకర్త:—కీ। శే। ముత్తరాజు సుబ్బారావుగారు.

ఆంధ్రరంగములం దంతట కీర్తిగాంచుచున్న మహానాటకము. రుక్మిణీసత్యభామల శ్రీకృష్ణభక్తి, భక్తిప్రేమల నాధారముచేసుకొనిని వనుట యిందు ప్రకటమయినది. సత్యాదేవి నారదోపదేశమున ఆతనికే భర్తను దానమిచ్చుట నారదుడు కృష్ణుని వీధివీధిని త్రిప్పి వేలము పాడుట. సత్యభామ తానే కృష్ణుని గొనదలచి తన యాభరణాది సమస్తవస్తుసామగ్రితో సరితూగలేకపోవుట. తుదకు భక్తితో రుక్మిణి యొక తులసీదళముతో కృష్ణుని తూచుట. సత్యభామాగర్వభంగము-తులసీమహాత్మ్యము- ఆతురలకులుచేయు పద్యములు అసమాన నాటకరాజము. వెల రు 1—0—0

శ్రీసత్యనారాయణ బుక్ డిపో, పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు, రాజమండ్రి.

భక్తతుకారామ

[భక్తిరసప్రధానమగు నాటకరాజము.]

గ్రంథకర్త:—మద్దూరి శ్రీరామమూర్తి కవిగారు.

ఇందు తుకారాముని భక్తి అత్యద్భుతము. పాండురంగని యందు మనస్సులగ్నమై, నిశ్చలానందపరవశుడై, తనకెన్ని కష్టములు వచ్చినను భక్తిప్రభావమున సరకుచేయక, తరించిన భక్తశిఖామణి చరిత్రము. మూనాజీపండితులు అసూయగ్రస్తులై పలుకష్టముల పాలుచేసినను మిత్రవాత్సల్యమున వారికి భక్తిప్రబోధ మొనర్చి జ్ఞానవంతులజేసిన భక్తాగ్రేసరుని కథ. పద్యము లతిసరళములు. వెల రు 1—0—0

దానవీరకర్ణ

—మద్దూరి శ్రీరామమూర్తి కవిగారు.

పేరునకు దగినట్లు ఈనాటకమునందు కర్ణుని దాతృత్వము, శౌర్యము, ధైర్యము, గాంభీర్యము మున్నగునవి చక్కగ చిత్రింపబడినవి. చదువ మొదలిడినచో చివరంటక జనువక విడువరనుట అతిశయోక్తి కాదు. మృదుపదభూయిష్ఠమై చక్కని పద్యరాజములతో ప్రదర్శనాసౌభాగ్యమై యలరారుచున్నది. వెల రు 1—0—0

శ్రీసత్యనారాయణ బుక్ డిపో, పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు, రాజమండ్రి.